# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, మార్చి 22, 2002

11శా. స. **VII** స. వాల్యూం -- **IV** నంబరు -- 5

శకసంవత్సరము - 1923, చైత్రం - 1

## FRIDAY, THE 22nd MARC H, 2002

**11 L.A. VII S. VOL-- IV No. - 5**

1 - CHAITRA , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఏడవ సమావేశము : ఇరవై మూడవ రోజు )

**శుక్రవారము, మార్చి 22, 2002**

**సభ ఉ. గం. 8.30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సభా సమక్షంలో ఉంచిన పత్రము
   1999–2000 సం .నకుగాను ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ యొక్క 25వ వార్షిక నివేదిక ప్రతి
7. ప్రభుత్వ లెక్కల కమిటీ నివేదికల సమర్పణ గురించి

8. 2002-2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XLII (42) – అడవులు
అభ్యర్థన నెం . XLIII (43) – సహకారం
అభ్యర్థన నెం . LIV (54) – పౌరసరఫరాల నిర్వహణ
అభ్యర్థన నెం . XXXVIII (38) – వ్యవసాయం
అభ్యర్థన నెం . XL (40) – పశు సంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి
అభ్యర్థన నెం . XLI (41) – మత్స్యాగారములు
అభ్యర్థన నెం . XXXIX (39) – ఉద్యానవనాలు
( ప్రతిపాదించబడినవి)

9. సభా కార్యక్రమము

10. అనధికార తీర్మానాలు

1. పాఠశాలలో ప్రవేశాలు, నియామకాలు మున్నగు వాటికి ఆవశ్యకమైన పత్రాలన్నింటిలోను అభ్యర్థి పేరుతోపాటు తల్లి పేరును, తండ్రి పేరును పేర్కొనటం తప్పనిసరిచేస్తూ శాసనము తెచ్చుట గురించి
2. గ్రామీణ హస్తకళలు, చేతివృత్తులవారి జీవనాధారానికి ప్యాకేజీని సూచించుటకు నిపుణుల కమిటీని నియమించుట గురించి

12. వరల్డ్ వాటర్ డే సందర్భంగా ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్
రాష్ట్రంలో జల పరిరక్షణకు నీరు-మీరుతో సహా ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి

------

## సభా కార్యక్రమము

SRI K.R. SURESH REDDY (Balakonda): Madam, we have given an adjournment motion.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, రూ.100 కోట్ల కుంభకోణం జరిగింది.

MADAM SPEAKER: Adjournment motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding mis-appropriation of Rs.100.00 crores by the officials of A.P.Technology Services and Transport Department with the connivance of private parties in the purchase of computers, stationery and other materials under the fast scheme introduced by the Transport Department. has been dis-allowed.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర): మొన్న ముఖ్యమంత్రిగారు అతనికి క్లీన్ చిట్ ఇచ్చారు.

MADAM SPEAKER: Please come in another form, I will definitely allow.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): ఏ ఫామ్‌లో రావాలో మీరే చెప్పండి. ఇప్పటికే రూల్ 74 మరియు 304ల క్రింద చాలా పెండింగ్‌లో ఉన్నాయి.

మేడమ్ స్పీకర్: ఏ ఫామ్‌లో రావాలో మీరే నిర్ణయించుకుని రండి. రూల్ 74లో రేపు రండి.

Dr. M.V. MYSOORA REDDY(Kamalapuram) : I will give a small suggestion. ఈ దినం 'ఇ.సేవ' క్రింద 304 ఉన్నది. దీనిపై మా పార్టీవారిని కూడా డిస్కషన్‌లో ఎలౌ చేయండి.

MADAM SPEAKER: OK. I will take up clubbing both the issues.

Now Question No.3923, Minister for Energy.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

# విద్యాసంస్థలకు విద్యుత్ ఛార్జీలు

ప్రశ్న సంఖ్య.217 (3923)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల ) – గౌరవనీయులైన ఇంధనశాఖామంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) విద్యాసంస్థలకు ఏ కేటగిరీ శ్లాబ్ క్రింద ఛార్జీ వసూలుచేయడమవుతుంది?
ఆ) ఎ.పి. ట్రాన్స్‌కో విద్యాసంస్థలకు అబ్‌నార్మల్ రేట్లను ఛార్జిచేస్తున్నందున విద్యుత్ బిల్లులను చెల్లించడంలో ఆ విద్యాసంస్థలు సమస్యలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?
ఇ) రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన విద్యుత్ ఛార్జీల విషయంలో ఒకే విధానాన్ని అనుసరించడమవుతుందా?
ఈ) అయితే ఆ వివరాలు ఏమిటి? యూనిట్ రేటు ఎంత?

**ఇంధనశాఖామంత్రి (శ్రీ కె సుబ్బారాయుడు):**

అ) వ్యక్తులు, ప్రభుత్వేతర సంస్థలు లేదా ప్రయివేటు ట్రస్టులు నిర్వహించే విద్యాసంస్థలను ఎల్.టి. కేటగిరీ 2 క్రింద వర్గీకరించడమయినది. వినియోగదారులు ఈక్రింద పేర్కొన్న విద్యుత్ ఛార్జీలను చెల్లించాలి.

-------------------------------------------------------------------------------------
-------------

| | |
|---|---|
| మొదటి 100 యూనిట్లకు / నెలకు | 3.40 పైసలు / యూనిటు |
| తరువాత 100 యూనిట్లకు / నెలకు | 6.65 పైసలు / యునిటు |
| మిగిలిన యూనిట్లకు / నెలకు | 7.45 పైసలు / యూనిటు |

-------------------------------------------------------------------------------------
-------------

ప్రభుత్వ విద్యాసంస్థలు, లాభార్జన లేని ప్రతిపదికపై ఛారిటబుల్ సంస్థలు నిర్వహించే విద్యాసంస్థలకు ఎల్.టి. కేటగిరి 7 – జనరల్ పర్పస్ క్రింద యూనిట్‌కు రూ.4.30 పంతున ఛార్జి చేయడమవుతున్నది.

ఆమరియుఇ లేదండీ. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ టారిఫ్ ఉత్తర్వులననుసరించి విద్యుత్ ఛార్జీలనువిధించడమవుతున్నది.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI CHALLA RAMAKRISHNA REDDY: This is first question. I am requesting you to give me two minutes extra time.

గౌరవమంత్రిగారు లిఖితపూర్వక సమాధానం చాలా ట్విస్టింగ్‌గా ఇచ్చారు, ఆయన ఇష్టం అనుకోండి. మంత్రిగారూ, మీ దృష్టిలో విద్యాసంస్థలు రెండు రకాలు. అవి ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ విద్యాసంస్థలు. ప్రైవేటు విద్యాసంస్థలను కేటగిరి 2 క్రింద చేర్చి యూనిట్ ఛార్జ్ రూ.7.45 పైసలు వసూలు చేస్తున్న విషయం వాస్తవమా, కాదా? ప్రభుత్వ విద్యాసంస్థలను కేటగిరి 7 క్రింద చేర్చి యూనిట్ ఛార్జ్ రూ.4.30 పైసలు వసూలుచేస్తున్న విషయం వాస్తవమా, కాదా? ఈ విషయాలు ఒకసారి క్లారిఫై చేయమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ప్రపంచంలోనే అత్యంత ఆదాయం ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం కరెంట్ యూనిట్ ఛార్జ్ రూ.4.30 పైసలు, స్వామివారికి పూలు కొనటానికి కూడా ఆదాయంరాని రామాపురం రామాలయం కరెంట్ యూనిట్ ఛార్జ్ కూడా రూ.4.30 పైసలే. దేవాలయాలకు లేని ఆ డిస్క్రిమినేషన్ ఈ విద్యాసంస్థలకు ఎందుకు?

MADAM SPEAKER: Do you want answer from Minister for Endowments?

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్): నో, నో మేడమ్.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: 2000 సంవత్సరానికి ముందు గవర్నమెంట్, ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు ఒకే స్లాబ్ రేటు ఉండేది. ఇది అవునా, కాదా? ఇప్పుడు గవర్నమెంట్‌కు, ప్రైవేటుకు డిస్క్రిమినేషన్ చూపిస్తూ వేర్వేరుగా ఛార్జీలు ఎందుకు వసూలు చేస్తున్నారు? గౌరవ మంత్రిగారూ, మీరు రెగ్యులేటరి కమిషన్‌కు సమర్పించిన ఎ.ఆర్.ఆర్. స్టేట్‌మెంట్‌లో cost of the power supply at the consumer end Rs.3.30 paise per unit అని చెప్పారు. ఇది వాస్తవమా, కాదా? ఇది మీ రికార్డ్‌లలోనే ఉంది, చూడండి. Whereas you are charging Rs.7.45 paise per unit from private educational institutions. It is more than double. What you have stated in A.R.R.? What is its logic? 1998-99 సంవత్సరంలో టోటల్ లాసెస్ 38% ఉంటే దానిని 2002 సంవత్సరానికి వచ్చేసరికి 32%కు తగ్గించగలిగామని చెప్పారు. మీరే ఒప్పుకుంటున్నారు. ఆ విషయం నిజమే అయి ఉండవచ్చు. ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 22%, పిలిఫరేజ్ 10%, మొత్తం కలిపి 32%. ఈ మూడు సంవత్సరాల్లో అంటే 1999 నుండి 2002 వరకు 6% లాసెస్ మీరు తగ్గించగలిగారు. మంత్రిగారూ, మీరు ఒక్క పర్సంటేజ్ లాస్ తగ్గించగలిగితేనే మీకు దరిదాపు రూ.80 కోట్లు ఆదా అవుతుంది. ఇది వాస్తవమని మీరు అంగీకరిస్తారా? మీరు డిస్క్రిమినేషన్ చూపకుండా ప్రైవేటు విద్యాసంస్థలను కూడా గవర్నమెంట్ విద్యాసంస్థలతోపాటు కేటగిరి 7 క్రింద మార్చి యూనిట్‌కు రూ.4.30 పైసలు వసూలు చేస్తే రాష్ట్ర

ంలో ఎన్ని వేల ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయో అన్ని వేల విద్యాసంస్థల మొత్తానికి కూడా కలిపి మీకు రూ.30 నుండి రూ.40 కోట్లు మాత్రమే ఖర్చవుతుంది. Even maximum may not exceed Rs.40 crores. I am sure. అంటే లాసెస్‌లో కూడబెట్టిన హాఫ్ పర్సంటేజ్ తో కూడా ఇది సమానం కాదు. రాష్ట్రంలో దీనిని మీరు చేయగలిగితే రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రైవేటు విద్యాసంస్థల మేనేజ్‌మెంట్‌వారు హర్షం తెలియచేస్తాయి. దీనికి మీ సమాధానం ఏమిటి?

ఉ.8.40

శ్రీ కె. సుబ్బారాయుడు: రిప్లైలో కూడా చాలా క్లియర్‌గా ఇవ్వటం జరిగింది. ప్రభుత్వ విద్యాసంస్థలనుండి మరియు ప్రైవేటు విద్యాసంస్థలనుండి వసూలు చేస్తున్న కరెంట్ ఛార్జీల విషయంలో గౌరవసభ్యులు ప్రశ్న అడిగారు. ప్రైవేటు విద్యాసంస్థలనుండి కేటగిరి 2 క్రింద మనం కలెక్ట్ చేస్తున్నాము, ప్రభుత్వ విద్యాసంస్థలను మనం కేటగిరి 7 క్రింద చూస్తున్నాము. ఇందులో చాలా క్లియర్‌గా చెప్పాను. ప్రభుత్వ సంస్థలు జనరల్‌గా కేటగిరి 7 క్రింద రూ.4.30 పైసలు పెడుతున్న విషయం గౌరవసభ్యులు తెలుసుకోవాలి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: ఆ విషయం నేనే చెప్పాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: మీకు ఇంకా మోర్ క్లారిటి ఇవ్వటం కోసం చెబుతున్నాను, మోర్ క్లారిటి వస్తే మంచిదని చెబుతున్నాను. ఈనాడు టోటల్‌గా 12,795 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. అందులో ప్రైమరీ స్కూల్స్ 3,287, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ 3,616, హైస్కూల్స్ 3,389, జూనియర్ కాలేజెస్ 1,456, కాలేజెస్ 835, ప్రొఫెషనల్ కాలేజెస్ 212 ఉన్నాయి. మీరు ఇక్కడ ఒక్క విషయం ఆలోచించాలి. ముఖ్యంగా ప్రైమరీ స్కూల్స్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ జనరల్‌గా డే టైమ్ 5, 6 గంటలు మాత్రమే పనిచేస్తాయి. 5, 6 లైట్స్ మరియు 1, 2 ఫ్యాన్స్‌తో అవి పనిచేసినప్పుడు నెలకు 100 యూనిట్ల పరిమితోనే ఉంటాయి. అటువంటి పరిస్థితుల్లో వారు రూ.4.30 పైసలు కాదు, రూ.3.40 పైసలు మాత్రమే యూనిట్‌కు పే చేయాల్సి ఉంటుంది. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలను ఒకే కేటగిరీలో ఉంచకుండా ఎందుకు మార్చారని అడుగుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులు వసూలుచేస్తున్న విషయం, ప్రభుత్వ విద్యాసంస్థలు ఫీజులు వసూలుచేయని విషయం మీకు తెలిసిందే. అందువలననే కేటగిరీలో మార్పుచేశాము తప్ప వేరొకటి కాదు. లాసెస్‌గురించి వారు అడిగారు. క్వశ్చన్ ఆ విషయానికి సంబంధించినది కాకపోయినప్పటికీ సమాధానం చెప్పదలచాను. 6% లాసెస్ తగ్గించామని డిమాండ్స్‌లో చాలా క్లియర్‌గా చెప్పాము. దానిమూలంగా లాస్ట్ ఇయర్ టారిఫ్ పెంచకుండా రూ.40 కోట్లు ఉన్నదానిని తగ్గించి రూ.1060 కోట్లు అదనంగా వసూలు చేసిన విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు): అధ్యక్షా, ఈనాడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పేరుతో స్కూల్స్‌లో, కాలేజెస్‌లో కంప్యూటర్స్, నాలెడ్జ్ సొసైటీలు మనం చూస్తున్నాము. వాటికి ఖచ్చితంగా కరెంట్ కావాలి. కరెంట్ లేకుండా ఎటువంటి పరిస్థితుల్లో జరగదు. ఒక్కొక్క ఇన్‌స్టిట్యూషన్‌కు ఖచ్చితంగా లక్ష రూపాయలవరకు ఖర్చవుతుంది. కనుక కనీసం ఎయిడెడ్ స్కూల్స్, కాలేజెస్‌ను దీంట్లోనుండి తీసివేయకపోతే వారు ఎక్కడనుండి మెయింటైన్ చేస్తారు? ప్రైవేటు స్కూల్స్, కాలేజెస్ అంటున్నారు. అవి కనీసం ఫీజులు కట్టటానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వటానికి కూడా ఇబ్బందులుపడుతున్నాయి. ఈనాడు డొనేషన్స్ లేవు. ఏవో రెండు, మూడు కాలేజెస్ ఆవిధంగా ఉంటున్నాయిగాని అన్నింటిలో ఆ పద్ధతి లేదు. కేటగిరి 7లోకి దీనిని తీసుకువచ్చే ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నారా, లేదా తెలపాలని కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్): మేడమ్ స్పీకర్, మంత్రిగారు ప్రైమరీ అండ్ అప్పర్ ప్రైమరీ స్కూల్స్ దాదాపు 340 వరకు రాష్ట్రంలో నడుస్తున్నాయని చెబుతున్నారు. వారియొక్క కన్‌జంప్షన్ 100 యూనిట్ల లోపల ఉంటుంది కాబట్టి రూ.3.40 మాత్రమే వారినుండి కలెక్ట్ చేస్తున్నామని చెబుతున్నారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ కన్‌జంప్షన్ యూనిట్స్, వంద

యూనిట్లకంటే ఎక్కువ కాల్చినప్పటికీ అదే రేటు అమలుచేయాలి. మనం ఈనాడు సంపూర్ణ అక్షరాస్యత కోసం ప్రయత్నిస్తున్నాము. ప్రాథమిక విద్య ప్రోత్సహించకపోతే ఇబ్బందులు ఎదురౌతాయి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): తీవ్రమైన విద్యుత్ ఛార్జీలవల్ల అందరికీ విద్యనందించాలనే ఆశయం దెబ్బతింటున్న విషయం వాస్తవమా, కాదా? ప్రభుత్వ విద్యాసంస్థలకు జనరల్ కేటగిరీ క్రింద కేవలం రూ.4.30 పైసలు వసూలుచేస్తున్నారు. అత్యధిక ప్రజానీకానికి విద్యనందిస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలనుండి కమర్షియల్ కేటగిరీక్రింద రూ.7.00 పైసలు పైన యూనిట్‌కు వసూలుచేస్తున్నారు. ఇది వాస్తవమా, కాదా? 1992లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమర్షియల్ కేటగిరీ క్రింద ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలను జనరల్ కేటగిరీ క్రింద చేర్చి సరసమైన ధర కరెంట్ ఛార్జీలు వసూలుచేశారు. ఎ.పి. ట్రాన్స్‌కోకు విద్యుత్ కొనుగోలు ధర యూనిట్‌కు సుమారు రూ.2 మాత్రమే పడుతుండగా ప్రైవేటు విద్యాసంస్థలనుండి యూనిట్‌కు రూ.7 పైన వసూలుచేస్తున్నారు. దాదాపు రూ.1700 కోట్లు ప్రభుత్వం ప్రతియేడు సబ్సిడి భర్తిస్తుందని చెబుతున్నది. కీలకమైన ఈ విద్యా రంగానికి రూ.2 లేక రూ.3 కోట్లు సబ్సిడీని ప్రభుత్వం భరించాలి. కనుక ప్రభుత్వం ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని ప్రైవేటు, ప్రభుత్వ రంగాలు రెండింటినీ జనరల్ కేటగిరీ క్రింద ఉంచాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): మంత్రిగారు రెండు విషయాలు ఆలోచించమని చెబుతున్నాను. రూరల్ ఏరియాస్‌లోని విద్యాలయాలకు సంబంధించి, కళాశాలకు సంబంధించి ఆలోచించాలి. అక్కడ ఆదాయం తక్కువగా ఉంటుంది కాబట్టి విద్యాలయాల స్థాపన కూడా తక్కువగానే ఉంటుంది. రూరల్ ఏరియాస్‌లో అసలు ఆదాయం లేనివాటిని కేటగరైజ్ చేసి తగ్గించాలి. ప్రభుత్వం పెట్టదు, వారిని పెట్టనీయదు. ''అమ్మ పెట్టదు, అడుక్కు తిన్నీయదు'' అన్నట్లుగా ఉంది. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో కూడా అడ్డగోలు రేట్లు వసూలుచేస్తున్నారు. మంత్రిగారు దేవాలయాలకు రోజూ పోతుంటారు. కనుక తగ్గించి వారిని కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా చెప్పాను. ఎయిడెడ్ స్కూల్స్‌గురించి ఆలోచించమని గౌరవసభ్యులు వివేకానందరెడ్డిగారు చెప్పారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గురించి ఆలోచించమని గౌరవసభ్యులు డాక్టర్ లక్ష్మణ్‌గారు చెప్పారు. ఉన్నటువంటి రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయని గౌరవసభ్యురాలు రాజ్యలక్ష్మిగారు చెప్పారు. నరసింహయ్యగారు రూరల్ ఏరియాస్‌కు, అర్బన్ ఏరియాస్‌కు డిఫరెన్స్ చేస్తే బాగుంటుందని చెప్పటం జరిగింది. ఈరోజు మనందరకు బాగా తెలుసు, ట్రాన్స్‌కో పర్ యూనిట్‌కు విద్యాసంస్థనుండి సుమారు రూ.3 వసూలు చేస్తు న్నప్పటికీ అగ్రికల్చర్‌కు 30 పైసలకే ఇస్తున్న విషయం మీ అందరికీ తెలుసు. రెస్కోకు 14 పైసలు, 15 పైసలకు ఇస్తున్నాము. ఫస్ట్ స్లాబ్ రూ.1.30 కు ఇస్తున్నాము. మనం సబ్సిడి ఎక్కువ ఇస్తున్నా ఏదో మేనేజ్ చేస్తున్నాము. గౌరవసభ్యులు చేసిన సూచనలను ఏమాత్రం అమలుపరచటానికి పాజిబులిటీ ఉన్నప్పటికీ తప్పనిసరిగా సహకరించటానికి ప్రభుత్వపరంగా ఆలోచనచేస్తామని తెలియచేస్తున్నాను.

ఉ. 8.50

## వడ్లమన్నాడు డ్రెయిన్ పూడిక తీయుట

ప్ర. నెం. 218 ( 4570)

సర్వశ్రీ కాగిత వెంకటరావు(మల్లేశ్వరం), సి. కృష్ణా యాదవ్(హిమాయత్‌నగర్) – గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగు నీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) వడ్లమన్నాడు డ్రైన్ పొంగి, కృష్ణా జిల్లా, మల్లేశ్వరం నియోజక వర్గంలోని గుడ్లవల్లేరు, పెడన మండలాలలో రబీ, ఖరీఫ్ రెండు కాలాలలో సుమారు 30,000 ఎకరాల వ్యవసాయ భూమి ముంపుకు గురవుతున్నందున ఆ డ్రైన్‌లో వంద్రు తీసే ప్రతిపాదన ఏదయినా ఉందా?
ఆ) లేనట్లయితే ఎప్పటిలోగా ప్రతిపాదనలు రూపొందిస్తారు?
ఇ) ఈ విషయాన్ని సత్వరమే చేపట్టడానికి చర్యలు తీసుకుంటారా? అయితే ఎప్పుడు తీసుకుంటారు?

**భారీ, మధ్య తరహా సాగు నీటి శాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి)**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కాగిత వెంకట రావుః మేడమ్, వడ్లమన్నాడు డ్రైన్ మేజర్ డ్రైన్. నా నియోజక వర్గంలో ఉన్న మేజర్ డ్రైన్స్‌లో ఇది రెండవది. మొదటిది లజ్జబండ డ్రెయిన్. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్, డిస్ట్రిబ్యూటరీ కమిటీస్ వచ్చిన తరువాత పూర్తి స్థాయిలో పనులు చేపట్టడం జరగలేదు. 30 వేల ఎకరాలకు పైగా క్యాచ్‌మెంట్ ఉంది. డ్రైనేజీ, ఇరిగేషన్ వాటర్‌ను రిలీజ్ చేసే పరిస్థితి ఉంది. అందులో సుమారు 30 కి.మీలకు పైగా డిస్టెన్స్ ఉంటుంది. పూర్తిగా నా నియోజక వర్గంలోనే ఉన్న డ్రెయిన్. ప్రతి సంవత్సరము మొదటి, రెండవ క్రాప్స్‌కు సంబంధించి సుమారుగా 1000 నుండి 1500 ఎకరాల వరకూ నష్టపోతున్నాయి. గతంలో చాలాసార్లు రిప్రజెంట్ చేశాను. కానీ పూర్తి స్థాయిలో పని చెయ్యక నష్టం జరుగుతోంది. మంత్రిగారు లేదు, కాదు అంటూ చెబుతున్నారు. దీని గురించి ఆలోచించాలి. స్వయంగా మంత్రిగారు వచ్చి చూసి, ఆ డ్రెయిన్ రిపైర్స్ చెయ్యడానికి నిధులను సమకూరుస్తారా? రైతులు ఇప్పటికే క్రాప్ నష్టపోయి, ఇన్స్యూరెన్స్ కోసం క్లెయిమ్ చేస్తే, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. బర్నింగ్ ఇష్యూ. గతంలో లజ్జబండకు రు. 1 కోటి 15 లక్షలు శాంక్షన్ చేసి పని చేశారు. పూర్తి స్థాయిలో 1 లక్ష ఎకరాల భూమి ముంపుకు గురి కాకుండా ఉంది. అదే విధంగా ఈ వడ్లమన్నాడు డ్రైన్‌కు కూడా పనులు చేపట్టి, పూర్తి స్థాయిలో రైతులను ఆదుకోడానికి మంత్రిగారు నిర్ణయం తీసుకోవాలి. అవసరమయితే వారు స్వయంగా వచ్చి చూడాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః కృష్ణా జిల్లాలో వడ్లమన్నాడు డ్రైన్ మేజర్ డ్రైన్. అందుకే 1999 లో ఏ.పి.ఇ.ఆర్.పి రు. 33 లక్షల 57 వేలు ఖర్చు చేశారు. 2000-91లో 1లక్షా 50 వేల రూపాయలు ఖర్చు చేశాము. 2001-2002లో రు. 2 లక్షల 7 వేలు ఖర్చు చేశాము.

ఇప్పటికి కూడా ఇంప్రూవ్ చెయ్యవలసిన అవసరం ఉందని వారు అంటున్నారు. నేను తప్పకుండా ఎగ్జామిన్ చేయిస్తాను. ఇంప్రూవ్‌మెంట్ వర్క్స్ టేకప్ చేస్తాను.

## ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిధుల దుర్వినియోగం

ప్రశ్న నెం. 219 ( 3851)

డా. కె. లక్ష్మణ్ – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలయచేస్తారా?

అ) ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అభివృద్ధి పనుల కోసం ఉద్దేశించిన నిధులుదుర్వినియోగం అవుతున్న విషయం, విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగం టెండరు కార్యవిధానాన్ని అతిక్రమిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?
ఆ) ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డివిజినల్ అకౌంట్స్ అధికారి పదవి ఖాళీగా ఉన్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, సదరు పదవిని భర్తీ చెయ్యడానికి ఎంత కాలం పడుతుంది?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు)**

అ) అభివృద్ధి పనులకు ఉద్దేశించిన నిధులు ఏవీ దుర్వినియోగం కాలేదు. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ విభాగం టెండరు కార్యవిధానాన్ని అతిక్రమించలేదు.
ఆ మరియు ఇ) ఇంజనీరింగ్ విభాగంలో మంజూరయిన డివిజనల్ అకౌంట్స్ అధికారి పదవి ఏదీ లేదు. అయినప్పటికీ, ఇంజనీరింగ్ విభాగంలోని అకౌంట్లను చూసే ఉద్దేశ్యంతో పి.డబ్ల్యు.డి పరీక్షలలో ఉత్తీర్ణులైనట్టి అర్హులయిన సూపరింటెండెంట్లు లభ్యంగా లేనందున సూపరింటెండెంట్ పదవికి గాను డెప్యుటేషన్ ప్రాతిపదికపై ప్రభుత్వం నుండి డివిజనల్ అకౌంట్స్ అధికారి సేవలను వినియోగించుకోవడం జరిగింది. పి.డబ్ల్యు.డి పరీక్షలో ఉత్తీర్ణులైన అర్హత పొందిన సూపరింటెండెంట్ 10.01.2002 వ తేదీన సూపరింటెండెంట్ పదవిని భర్తీ చేయడమయింది.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, టెండర్స్ ఎక్కడా కూడా ఉల్లంఘించడం లేదని మంత్రిగారు చెప్పారు. వాస్తవంగా రు. 50 వేలకు పైన విలువ గల పనులన్నీ కూడా టెండర్స్ ద్వారా పిలిచి చేపట్టవలసిన అవసరం ఉంది. దాదాపు రు. 73 లక్షలతో తిరుపతి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనులు కొనసాగుతున్నాయి. టెండర్స్ పిలవకుండా పనులు చేపట్టడం వాస్తవం అవునా, కాదా? ప్రపంచ బ్యాంక్ నుంచి ట్రెయినింగ్ కోసం రు. 61 కోట్లు విశ్వవిద్యాలయానికి అందచేస్తే, ఆ డబ్బుతో కూడా విశ్వవిద్యాలయంలో ఇతర పనులు చేయించడం వాస్తవం అవునా, కాదా? ఎక్కడా కూడా టెండర్స్ లేకుండా పనులను విభజించి, పనులు చేపడుతున్న విషయం వాస్తవం అవునా, కాదా? అక్కడ క్యాంటిన్ ఉంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చెయ్యాలి. ఫ్రెష్ టెండర్స్ పిలవాలి. గడవు గత మార్చితో ముగిసింది. అయినా అదే కాంట్రాక్టరుకు ఇచ్చిన విషయం వాస్తవం అవునా, కాదా? వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బోర్డ్ ఆఫ్ మేనేజిమెంట్ లేకుండానే రెండు సంవత్సరాల నుంచీ కొనసాగుతున్న విషయం వాస్తవం కాదా? ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం వి.సి మీద ప్రస్తుతం కొనసాగుతున్న విషయం వాస్తవం అవునా, కాదా?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు: భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ వారు మన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించి కాంపస్‌లో ఉన్న కాలేజీలకు, వాటి మెయిన్‌టెనెన్స్‌కు, రిపైర్స్‌కు, డెవలప్‌మెంట్‌కు ఫండ్స్ శాంక్షన్ చేశారు. అందులోదాదాపు రు. 82

లక్షలు తిరుపతి కాంపస్‌కు ఇచ్చారు. ఐ.సి.ఎ.ఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం తయారు చేసి పంపి, పర్మిషన్ వచ్చిన తరువాతనే పిలిచాము. రాజేంద్రనగర్, తిరుపతిలలో క్యాంపస్‌లో చిట్ టెండర్ నోటీసులు ప్రకటించాము. ఒక్కొక్క దానికి ముగ్గురు మాత్రమే టెండర్స్ ఇచ్చారు. పూర్ రెస్పాన్స్ వల్ల కాదని, క్యాన్సిల్ చేసి తిరిగి 'ఈనాడు' 'వార్త' దిన పత్రికలలో టెండర్స్ పిలిచాము. 6 నుంచీ 11 వరకూ టెండర్స్ వచ్చాయి. 10 శాతం నుండి 20 శాతం వరకూ తక్కువకు కోట్ చేశారు. నియమ నిబంధనల ప్రకారం అప్రూవ్ చేసి వర్క్ ఎంట్రస్ట్ చేశాము. ఈ నెలాఖరు లోపల పనులు జరగాలని ఒరిజినల్‌గా సూచించారు. ఆల్‌రెడీ పనులు జరుగుతూ ముందుకు పోతున్నాయి. ఎ.హెచ్.ఆర్.డి విషయం చెప్పారు. దాని వివరాలు సెపరేట్‌గా క్వశ్చన్ వేస్తే, వివరంగా ఇస్తాను. లేదా పాస్ ఆన్ చేస్తాను. యూనివర్సిటీలో ఏ పని జరిగినా ఒక కార్యవిధానాన్ని పాటించడం జరుగుతుంది. స్పెసిఫిక్‌గా కంప్లయింట్ చేస్తే, పరిశీలించి, తప్పు ఎవరి వల్ల జరిగినా చర్య తీసుకుంటాము. క్యాంటిన్ విషయం చెప్పారు. నాకు తెలియదు. ఇప్పుడు చెప్పారు కనుక టర్మ్ అయిపోయి ఉంటే ట్రాన్స్‌పరెంట్‌గా వ్యవహరించి చేస్తాము. ఎవరు ముందుకు వస్తే, వారికే ఇస్తాము. లక్ష్మణ్ గారే కాదు ఇతర గౌరవ సభ్యులకు తెలిసినవి ఉంటే నాకు తెలియచేస్తే తగిన చర్యలు తీసుకుంటాను. బోర్డ్ ఆఫ్ మేనేజిమెంట్ ఇప్పుడు ఉంది. కొద్ది రోజుల క్రితమే రీకాన్సిట్యూట్ అయింది.

ఉ. 9.00

శ్రీ డి. నాగేందర్‌: ఫండ్స్ దుర్వినియోగం అయ్యాయా అంటే మంత్రిగారు తమ సమాధానంలో కాలేదని చెప్పారు. ఇప్పుడు 69 మంది అగ్రికల్చర్ స్టూడెంట్స్ అశ్వారావుపేట నుంచి వచ్చి, ఇక్కడ సుమారు 8 రోజుల నుంచీ హంగర్ స్ట్రైక్‌లో ఉన్నారు. 10 మంది ఆమరణ నిరాహార దీక్షలో ఉన్నారు. ఎందుకు వారు నిరాహార దీక్ష చేస్తున్నారు? అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? నిన్న రాత్రి 12 గంటలకు వారిని హాస్పటల్‌లో చేర్చారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? స్ట్రయిక్ చేస్తున్న వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు: గౌరవ సభ్యులు నాగేందర్‌గారు చెప్పారు. అది ప్రధాన ప్రశ్నతో సంబంధం లేదు. సెపరేట్‌గా అడిగితే చెబుతాను. కారణాలు ఏమిటి అనేది ఖచ్చితంగా చెబుతాను. గౌరవ సభ్యులకు చెప్పేది, ఎక్కడయినా పొరపాట్లు ఉంటే, మా దృష్టికి తెస్తే, తగిన చర్యలు తీసుకుంటూనే ఉన్నాము. ఇద్దరు ఇ.ఇలను, ఇద్దరు డి.ఇని, ముగ్గురు ఎ.ఇ.వొలకు స్వల్పంగా నాణ్యత లోపించిన కారణంగా షోకాజ్ నోటీసు ఇచ్చాము. ఎంక్వయిరీకి పర్మిషన్ తీసుకున్నాము. ఎంక్వయిరీ జరుగుతోంది. తప్పకుండా క్వాలిటీ పేరామీటర్స్‌కు భంగం కాకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ డి. నాగేందర్‌: విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. దీనికి సంబంధించే అని మా దృష్టికి వచ్చింది. ఫండ్స్ మిస్‌అప్రాప్రియేట్ అయ్యాయి అని మా దృష్టికి వచ్చింది. అది కాకపోతే 69 మంది ఎందుకు నిరాహార దీక్ష చేస్తున్నారు?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు: అంతకు ముందు అక్కడున్న ప్రిన్సిపాల్ మీద విద్యార్థులు చెయ్యి చేసుకోవడం జరిగింది. తీవ్రంగా స్టాఫ్ మెంబర్‌కు గాయాలు తగిలాయి. దాని మీద డిసిప్లినరీ యాక్షన్ ఇనీషియేట్ చేశారు. దాని మీద ఆందోళన చేస్తున్నట్లున్నారు. వారు నన్ను కలువలేదు. ఈ రకంగా అన్యాయం జరుగుతోందని చెప్పలేదు. మమ్మల్ని కలవవచ్చు కదా? అన్యాయం జరిగితే న్యాయం చేసే పని తప్పకుండా చేస్తాము.

## పోలీసు శిక్షణా కళాశాలలలో ''జంతువుల రక్షణ'' పై పాఠ్యప్రణాళికను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం. 220 (4080)

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు(నందిగామ) – గౌరవనీయులైన హోం శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ అకాడమీ, ఇతర పోలీసు శిక్షణ కళాశాలలలోని పాఠ్యాంశాలలో '' ఆవులు, ఇతర జంతువుల పరిరక్షణ'' పై ఒక కోర్సును ప్రవేశపెట్టడమవుతుందనే విషయం వాస్తవమేనా?
ఆ) పశువులపై చూపించే క్రూరత్వానికి సంబంధించిన చట్టాలను అవగాహన చేసుకోవడంలో ఈ కోర్సు పోలీసు సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందనే విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే దానిని ఎప్పుడు ప్రవేశపెడతారు?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్)**

అ) లేదండీ. అయినప్పటికీ పోలీసు అకాడమీ, ఇతర పోలీసు శిక్షణ కళాశాలలలోని సంబంధిత చట్టాలను బోధించడం ద్వారా ఈ విషయం గురించి తెలియచెప్పడమవుతున్నది.
ఆ) సంబంధిత చట్టాలను అవగాహన చేసుకోవడం పోలీసు సిబ్బందికి సంబంధిత చట్టాలను గురించి తెలియచెప్పడం చాలా ఉపయోగకరంగా ఉండగలదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, జంతువులను అమానుషంగా వాహనాలలో కుక్కి కబేళాలకు తరలించడం మన దేశం మీద, అంతర్జాతీయంగానూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జాతీయ పశు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిన నిబంధనలు, జంతు రక్షణకు సంంధించిన, మాన్యుయెల్స్ ప్రతి పోలీస్ స్టేషన్‌లో, రైల్వేస్‌లో వాహనాలని, జంతువులను తరలించడానికి మార్గదర్శక సూత్రాలను ఏవయినా చేస్తున్నారా? అదే విధంగా ఎ.పి. పోలీసు అకాడమీని ఏ ఉద్దేశంతో ప్రారంభించారు? ప్రతి సంవత్సరం ఎంత ఖర్చు చేస్తున్నారు? కానిస్టేబుల్ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్ ఆ పై స్థాయి వరకూ అధికారులకు ఏ విధంగా శిక్షణనిస్తున్నారు? పై స్థాయిలో అధికారులకు ప్రమోషన్ వస్తే శిక్షణ కంపల్సరీ చేస్తున్నారు. బిహేవియర్ యాటిట్యూడ్, ప్రజలతో సంబంధాల మెరుగు విషయంలో శిక్షణ ఉపయోగంగా ఉందా? వైట్ కాలర్డ్ అఫెన్సెస్ ఎక్కువగా ఉన్నాయి. మోడ్రన్ టెక్నిక్స్‌తో పోలీసులకు శిక్షణ ఇచ్చే ఆలోచన ఉందా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః గౌరవ సభ్యులు చెప్పారు. జంతువుల విషయంలో ప్రయారిటీ కాస్త ఆందోళన కలిగించే విషయమే. దాని కోసం పోలీస్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో కూడా వాటికి సంబంధించి యాక్ట్స్ ఏవి ఉన్నాయి, రెస్పాన్సిబిలిటీ ఏమిటి అనే వాటి మీద ట్రెయినింగ్ క్లాసులలో ఒక సబ్జెక్ట్‌గా తీసుకుని చెప్పమని, చెప్పడం జరిగింది. ఇప్పుడు ఇస్తున్న ట్రెయినింగ్‌లో Birds and Animals Sacrifice Act, Prevention of Priorities to Animal Act and A.P. Prohibiition of Cows for Slattering Animal Protection Act, ఇవన్నీ కూడా వారికి నేర్పడం జరుగుతుంది. ఆ విధంగా అవగాహన కలగడమే కాకుండా వారి బాధ్యత వారికి తెలుస్తుంది. చాలా మందికి చాలా విషయాలు తెలియవు. వారికి తెలుసుకోవాలని చెప్పడం జరిగింది. పోలీసు అకాడమీకి సంబంధించి, 1986లో ఎస్టాబ్లిష్ చేశారు. పోలీస్ పెర్సనల్‌కి ట్రెయినింగ్ కోసం ఈ అకాడమీ పెట్టాము.. ఇది దేశంలోనే బెస్ట్ అకాడమీ. ఇది మంచిది. రెగ్యులర్‌గా ఫస్ట్ అప్పాయింట్‌మెంట్ చెయ్యబడిన అధికారులకు సి.ఐ నుంచి పై స్థాయి అధికారుల వరకూ ట్రెయినింగ్ ఇస్తాము. ఇన్‌సర్వీస్ ట్రెయినింగ్ కూడా ఇస్తున్నాము. గత సంవత్సరం 2000–01లో 4,462 మందికి ఇచ్చాము. ఇవి కాకుండా ఆరు పోలీసు ట్రెయినింగ్ కళాశాలలు రాష్ట్రంలో ఉన్నాయి. విజయనగరం, అనంతపూర్, వరంగల్, తిరుపతి, హైదరాబాదు, ఒంగోలులలోఉన్నాయి. అన్ని జిల్లాలలో ట్రెయనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ పెట్టాలని ఉంది. ఆల్‌రెడీ 15 జిల్లాలలో పెట్టాము. మిగతా చోట్ల కూడా

పెడతాము. 85 వేల మంది పోలీసులున్నారు. వారందరికీ ట్రెయినింగ్ ఇవ్వాలని ఉంది. సంవత్సరంలో ఏడు రోజుల పాటు కనీసం ఇన్‌సర్వీస్ వారికి ట్రెయినింగ్ ఇవ్వాలని ఉంది. ఉన్న సదుపాయాలతో 50 శాతం మందికి ఇచ్చాము. ఈ సంవత్సరం 75 శాతం మందికి ఇవ్వాలని ఉంది. ఉమామహేశ్వర రావుగారు చెప్పారు. వైట్ కాలర్డ్ క్రైమ్స్ ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రజలతో ఏ విధంగా నడుచుకోవాలనేది, వీటన్నిటి మీదా సెపరేట్‌గా ట్రెయినింగ్ క్లాసెస్‌లో ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

## ఆయుధాల లైసెన్సుల రికార్డుల గల్లంతు

ప్రశ్న నెం. 221 (3800-పి)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి(తాడిపత్రి), డా. ఎం.వి. మైసూరా రెడ్డి – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) లైసెన్స్ దార్ల వివరాలు ఉన్నటువంటి ఆయుధాల లైసెన్సుల రికార్డులు రాష్ట్ర సచివాలయం నుండి కనిపించకపోయిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే, కనిపించకపోయిన ఫైళ్ల సంఖ్య ఎంత?
ఇ) ఆ ఫైళ్లను కనుగొనడానికి చేసిన కృషి ఏమిటి?
ఈ)ఇందుకు బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్)**

అ) అవునండీ
ఆ)1971-87 సంవత్సరాలకు లైసెన్సు కలిగిన వారి వివరాలు ఉన్నటువంటి ఒక మాస్టర్ రిజిస్టర్ 1993 జులైకి పూర్వం సంబంధిత విభాగం నుండి మిస్‌ప్లేస్ చేశారు.
ఇ) మాస్టర్ రిజిస్టర్‌ను కనుగొనడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలను తీసుకున్నది. కానీ దానిని కనుగొనడం జరగలేదు. 1971-87 సంవత్సరాలలో హోం శాఖ లైసెన్సు జారీ చేసిన వారి ఆయుధాలను సరిచూసుకోవలసిందిగా లైసెన్సుదారులను కోరుతూ స్థానిక వార్తాపత్రికలలో ఒక ప్రకటన జారీ చేయడం జరిగింది. హైదరాబాదు నగరం వెలుపల నివసిస్తున్న వారు సందర్భాన్ని బట్టి తమ లైసెన్సులను హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడలలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లేదా పోలీసు కమిషనర్ వద్ద తనిఖీ చేసుకోవలసిందిగా ఆ సమాచారాన్ని ప్రభుత్వానికి తెలియచేయవలసిందిగా కోరడమయినది. ఇంత వరకు 201 మంది ఆయుధాలు కలిగి వున్న లైసెన్సుదారుల వివరాలు అందాయి. ఈ వివరాలను తాత్కాలిక మాస్టర్ రిజిస్టర్‌లో నమోదు చెయ్యడం జరిగింది.
ఈ) సదరు మాస్టర్ రిజిస్టర్ కనిపించకుండా పోవడానికి బాధ్యులయిన అధికారులపై ఎ.పి.సి.ఎస్, సి.సి.ఎ నిబంధనల క్రింద ఇప్పటికే క్రమశిక్షణా చర్యను ప్రారంభించడమయింది.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః అసలు ప్రశ్న వేసిన సభ్యుడు లేరు. నేను మంత్రిగా ఉండగా నా దృష్టికి వచ్చింది. 1971-87 మధ్య జరిగిన సమాచారం. 1990-93కి మధ్య అంటున్నారు. ఎప్పుడయినా కావచ్చు. డిస్ట్రాయ్ చేశారని సమాచారం వచ్చింది. మంత్రిగారు యాక్షన్ అంటున్నారు కనుక ప్రశ్న వేసేందుకేం లేదు. ఏదయినా ఉంటే వారినే చెప్పమనండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః సమాచారం చాలా ఉంది. 1993లో ఫైల్ మిస్ అయింది. ఇప్పుడు ప్రశ్న వేసిన మెంబర్ మిస్సింగ్.

యాక్షన్ తీసుకుంటున్నాము.

ఉ.9.10

## ఆర్ అండ్ బి రోడ్ల ప్రక్కన చెట్లను పెంచుటకు నిధుల కేటాయింపు

ప్రశ్న నెం . 222(4175)

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం)– గౌ. రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో , ప్రపంచ బ్యాంకు నిధులతోనూ, రాష్ట్ర నిధులతోనూ వేస్తున్నట్టి రోడ్లు, భవనాల శాఖ వేసిన రోడ్లకిరు పక్కల చెట్లను పెంచడం కోసం కేటాయిస్తున్న నిధుల శాతం ఎంత?
ఆ)సదరు నిధులను కేటాయించి, ఖర్చు చేయడానికి రోడ్లు, భవనాల శాఖ తగిన చర్యలను తీసుకొంటున్నదా?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ):–**

అ) ప్రపంచ బ్యాంకు నిధులను సమకూర్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైవే ప్రాజెక్టులోని రోడ్లను వెడల్పు చేసి, పటిష్టపరచే అంశం క్రింద చేపట్టిన పనులలో రోడ్లకిరుపక్కల మొక్కలను నాటడం కోసం కాంట్రాక్టు మొత్తంలో సుమారు 1 శాతాన్ని వినియోగించవలసి ఉంది. రాష్ట్ర నిధులతో ఆర్ అండ్ బి రోడ్లకిరుపక్కల చెట్లను పెంచే పనిని చేపట్టలేదు.
ఆ) అవునండీ.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ : – అధ్యక్షా, రాష్ట్రంలో ట్రాఫిక్‌ను రెగ్యులేట్ చేయడం కోసం ప్రపంచ బ్యాంక్ నిధులతోనూ, స్టేట్ ఫండ్స్‌తోనూ రోడ్ల వెడల్పు చేయడం జరుగుతున్నది. కొన్ని చోట్ల ఫోర్ లేన్స్ రోడ్లు కూడ వేస్తున్నాం . దాని వల్ల చాల చోట్ల రోడ్లను కొట్టేస్తున్నాం . వరల్డ్ బ్యాంక్ నిధులతో చేపట్టిన రోడ్ల విషయంలో కాంట్రాక్టు మొత్తంలో ఒక శాతాన్ని వినియోగించవలసి ఉంటుందని మంత్రిగారు చెప్పారు కాని, స్టేట్ ఫండ్స్‌తో చేపట్టే రోడ్ల విషయంలో ఆ ప్రొవిజన్ ఉన్నట్లుగా మంత్రిగారు తమ సమాధానంలో చెప్పలేదు. కాబట్టి నేను మీ ద్వారా మంత్రిగారిని కోరేది, స్టేట్ ఫండ్స్‌తో రోడ్లు వెడల్పు చేసేటప్పుడు కూడ టెండర్ షెడ్యూల్స్‌లో ఈ ప్రొవిజన్ పెట్టి మొక్కలను కాపాడటట్లు , సంరక్షించేటట్లు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే మనం క్లీన్ అండ్ గ్రీన్ అనే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపడుతున్న సందర్భంలో ఈ ప్రొవిజన్ పెట్టడం అవసరం . అదే సందర్భంలో, మొక్కల్ని నాటే పనిని మీ డిపార్టు మెంట్ టేకప్ చేస్తున్నదా, లేక ఫారెస్టు డిపార్టుమెంట్ వారికి ఎన్‌ట్రస్ట్ చేస్తున్నారా? లేకపోతే మీ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఫారెస్టు డిపార్టు మెంట్ వారు టేకప్ చేస్తున్నారా? ఆ విషయం తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. బాపనమ్మ (బాపనమ్మ):– అధ్యక్షా, నా నియోజకవర్గంలోని కోటనందూరు మండలం, మునగపూడి గ్రామంలోని రోడ్లు చాల పాడైపోయాయి. రోడ్ల వేసేందుకు గాను 1998 లో టెండర్లు పిలిచినప్పటికీ, వాటిని ఇంతవరకు వేయలేదు. ఎప్పటిలోగా రోడ్లను వేస్తారో తెలియచెయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. సన్యాసి అప్పల నాయుడు (గజపతినగరం):– అధ్యక్షా, ఆర్ అండ్ బి కి ట్రాన్స్‌ఫర్ చేసిన పంచాయితీ రోడ్లు మరమ్మతులు లేక చాల పాడైపోయాయి. వాటికి వెంటనే మరమ్మత్తులు చేయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, అప్పలసూర్యనారాయణగారు మాట్లాడుతూ, స్టేట్ ఫండ్స్‌తో చేపట్టే రోడ్లకిరుపక్కల మొక్కల పెంపకానికి గాను కొంత మొత్తం కేటాయించే విధంగా ప్రొవిజన్ పెట్టమన్నారు. స్టేట్ ఫండ్స్‌ను ఖర్చు పెట్టే దాంట్లో ఎక్కడ కూడ మనం రోడ్లను వైడనింగ్ చేయడం లేదు, కేవలం స్ట్రెంథన్ చేస్తున్నాం . కాబట్టి అక్కడ చెట్లు నరికివేయడం జరగడం లేదు. అయితే వరల్డ్ బ్యాంక్ నిధులతో చేపట్టే పనుల్లో రోడ్ల వైడనింగ్ ఉంది కాబట్టి ఆ ప్రొవిజన్ పెట్టడం జరిగింది. అక్కడ మొక్కలను పెంచే కార్యక్రమం ప్రభుత్వ పరంగా జరుగుతున్నది. అదే విధంగా బాపనమ్మగారు, అప్పలనాయుడుగారు వాళ్ల స్వంత రోడ్ల గురించి అడిగారు, తప్పకుండా పరిశీలిస్తాం .

## ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకందారుల సంఘానికి ఋణాలు

ప్రశ్న నెం. 223(4138)

శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య- గౌ. పశుసంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) జాతీయ సహకార అభివృద్ధి సంస్థ క్రింద గొర్రెలు, మేకల అభివృద్ధి కార్యక్రమాలను చేర్చేందుకు పశు సంవర్థన శాఖ పర్యవేక్షణలో సహకార రుణాలను కోరుతూ ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (రి .జి. నెం . 3104) నుండి ఏదైన విజ్ఞాపన అందిందా?
ఆ) రాష్ట్రంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నుండి వృత్తి పన్నును రద్దు చేయవలసిందిగా ఏదైన విజ్ఞాపన కూడ అందిందా?
ఇ)అయితే, రాష్ట్రంలోని గొర్రెలు, మేకల పెంపకందారులకు సహాయపడడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ నిమ్మల కిష్టప్ప ):-**

అ) అవునండీ
ఆ) అవునండీ
ఇ) గొర్రెలు, మేకల అభివృద్ధి కార్యక్రమానికి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి రుణాలు సమకూర్చవలసిందిగా హైదరాబాదులోని జాతీయ సహకార అభివృద్ధి సంస్థ రీజనల్ డైరక్టరుకు లేఖ వ్రాయడం జరిగింది. పశుగణం/ పశు సంవర్ధనకు వర్తింపచేయడానికి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ చట్టానికి ప్రతిపాదిన సవరణపై ఒక బిల్లును పార్లమెంట్‌చే ఆమోదించవలసి ఉన్నందున కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని అంగీకరించవలసి వున్నదని హైదరాబాద్‌లోని జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ఛీఫ్ డైరక్టర్ 8-2-2002 తేదీ గల తమ లేఖ నెం . 1-63/95, ఆర్‌డిహెచ్/2003 లో తెలియచేశారు. ఇందుకు సంబంధించి ఒక బిల్లును త్వరలో ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆశించడమయింది. పార్లమెంటు దీనిని ఆమోదించిన తరువాత జాతీయ సహకార అభివృద్ధి సంస్థ అన్ని రాష్ట్రాలకు కొత్త పథకాన్ని సర్క్యులేట్ చేస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో అవునండీ, అవునండీ అని చెప్పారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. గొర్రెలు, మేకల అభివృద్ధి కార్యక్రమానికి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి రుణాలు సమకూర్చవలసిందిగా హైదరాబాద్‌లోని జాతీయ సహకార అభివృద్ధి సంస్థ రీజనల్ డెరక్టర్‌కు లేఖ వ్రాయడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. అంటే సార్, ఈ లేఖలు వ్రాయడానికి మాత్రమే , ఈ రాత కోతల కోసమేనే ఈ ప్రభుత్వం ఉంది? రాష్ట్రంలో గొర్రెలు, మేకలు వంటి జీవాల

మీద ఈనాడు రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయి. కాని ప్రభుత్వం మాత్రం లేఖలు వ్రాస్తూనే ఉంటుంది. 1998 లో గొర్రెలు, మేకల పెంపకందార్లు దాదాపు 5 వేల సంఘాలుగా ఏర్పడి రిజిస్టర్ చేసుకున్నాయి. వాళ్లు షేర్ క్యాపిటల్‌గా దాదాపు 5 కోట్ల రూ.లు వివిధ బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకున్నారు. ఆ సంఘాల వారందరికీ దాదాపు 83 కోట్ల రూ.లు ఇస్తున్నామని ప్రభుత్వం చెప్పింది. అందులో 80 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి, మిగతా మూడు కోట్ల రూపాయాలు సంఘ సభ్యులకు ఇవ్వవలసి ఉంది. వారికి ఇంతవరకు ఇవ్వలేదు. ఇంత దయనీయ పరిస్థితి ఉంటే, మంత్రిగారు స్పష్టత లేని సమాధానం చెప్పడం, ప్రభుత్వం ఇంత బాధ్యతారాహిత్యంగా ఉంటే ఎట్లా? నేను తమరి ద్వారా కోరేదేమిటంటే, 1994వ సం. లో మీరు ఫెడరేషన్ ఏర్పాటు చేసేందుకు గాను హైదరాబాద్‌లోని పాటియాలా బ్యాంక్‌లో డబ్బు డిపాజిట్ చేశారు. ఆ ఫెడరేషన్‌ను ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. దాని గురించి ఏమి చర్యలు తీసుకున్నారు? 83 కోట్ల రూపాయాల్లో ఇప్పటి వరకు మీరు ఎంత ఇచ్చారు? డి.ఆర్.డి.ఏ. ద్వారా రుణాలు ఇప్పించేందుకు మీరు ప్రయత్నం చేశారా? విజన్ 2020 లో రాష్ట్రంలో మాంస ఉత్పత్తిని 53.58 నుండి 57.90 లక్షల టన్నులకు పెంచాలని అనుకుంటున్నారు. అది నిజమేనా? ఈ విషయాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నిమ్మల కిష్టప్ప :- అధ్యక్షా, షీప్ బ్రీడర్స్ కార్పోరేషన్ ద్వారా 3876 సంఘాల్ని రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. వీళ్ల షేర్ క్యాపిటల్ మొత్తాన్ని బ్యాంక్‌లో జాయింట్ అకౌంట్‌లో వాళ్ల పేర్ల మీదనే కోఆపరేటివ్ బ్యాంక్‌లో డిపాజిట్ చేయడం జరిగింది. ఆ డబ్బు ఎక్కడ కూడ మిస్-యుటిలైజేషన్ జరగలేదు. ఇతరులకు అన్యాక్రాంతం చేసింది లేదు. 1993-94 లో ఆప్కాబ్ ద్వారా కొన్ని సంఘాల సభ్యులకు రుణాలు సమకూర్చడం జరిగింది. ఈ ప్రాజెక్టును ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. అయితే ఇచ్చిన రుణాల వసూళ్లు సక్రమంగా జరగడం లేదని ఆప్కాబ్ ద్వారా తెలిసింది అనే విషయాన్ని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా ఫెడరేషన్ ఏర్పాటు విషయానికి వస్తే, రెండు సంవత్సరాల క్రితం సొసైటీ వాళ్లందరూ కలిసి ఎలక్షన్స్ పెట్టుకొని ఫెడరేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వాళ్ల యాక్టివిటీస్‌ను వాళ్లు చేసుకోవడం జరుగుతున్నదని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా 86 కోట్ల రూ.లతో ఒక ప్రాజెక్టును ఆ రోజున అనౌన్స్ చేసిన మాట వాస్తవమే. గత సంవత్సరం దానిని ఇంప్లిమెంట్ చేయాలని ప్రయత్నం చేశాం . అయితే గత సంవత్సరం దాదాపు 800 మండలాల్లో కరవు రావడం వల్ల ఇబ్బంది పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఈ సంవత్సరం ఆ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తాం .

శ్రీ జి. జయపాల్ యాదవ్(కల్వకుర్తి) :- గొర్రెలు , మేకల పెంపకందార్లకు సంబంధించి, యాక్ట్‌లో 'లైవ్‌స్టాక్ ' అనే పదాన్ని చేర్చవలసి ఉంది. దానికి గాను చట్టానికి సవరణ తీసుకొని రావలసి ఉంది. ఆ చట్ట సవరణకు పార్లమెంట్ ఆమోదం పొందవలసి ఉంది. ఆ విధంగా చేసినట్లయితేనే కేంద్ర ప్రభుత్వ నిధులు రావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఎన్.సి.డి.సి. యాక్ట్‌లో లైవ్‌స్టాక్ అనే పదాన్ని చేర్చడానికి ఎంతవరకు ప్రయత్నం జరిగింది? అదే విధంగా జి.ఓ. నంబరు 559 ప్రకారం రాష్ట్రంలోని బంజరు భూముల్ని గొర్రెలు, మేకల పెంపకందార్లకు ఒక్కొక్కరికి 5 ఎకరాల చొప్పున ఇవ్వాలని ఉంది. ఇంతవరకు దాని ప్రకారం ఎన్ని మండలాల్లో ఎన్ని ఎకరాలు ఇవ్వడం జరిగింది తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా జి.ఓ. నంబరు 72, తేది 7-7-99 ప్రకారం ప్రభుత్వం గొర్రెలు,మేకల పెంపకందార్ల సంక్షేమం కోసం 86 కోట్ల రూపాయలను విడుదల చేసింది. 1999-00, 2000-01, 2001-02 సంవత్సరాలకుగాను వరుసగా, 10,15,15 కోట్ల రూపాయాల చొప్పున విడుదల చేయాలి. కాని కేవలం 2 కోట్ల రూపాయాలు మాత్రమే విడుదల చేయడం జరిగింది. దీనిపైన కూడ మంత్రిగారు వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఫెడరెషన్‌కు సంబంధించి 1996 సం .లో డైరక్టర్లను ఎన్నుకోవడం జరిగింది. ఛైర్మన్‌ను మాత్రం ఎన్నుకోలేదు. బై లా నంబరు 20(సి) ప్రకారం, ఛైర్మన్‌ను రాష్ట్ర ప్రభుత్వమే నియమించవలసి ఉంది. కాబట్టి ఛైర్మన్‌ను కూడ నియమిస్తారా? రాష్ట్రంలో రజక, నాయి బ్రాహ్మణ, మత్స్యకారుల, గీత కార్మికులకు ఫెడరేషన్లు ఉన్న మాదిరిగానే గొర్రెలు, మేకల పెంపకందార్లకు కూడ ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి, ఆల్‌రెడీ ఫైనల్ రిజిస్టర్ అయిన నాలుగు వేల సంఘాలకు, ఇంకా రిజిస్టర్ కావలసిన ఆరు వేల సంఘాలకు ఆర్థిక సహాయం చేసి, ఒక కోటి 30 లక్షల జనాభా కల్గిన ఈ గొర్రెల మేకల పెంపకందార్లకు ఆర్థిక సహాయం చేసి, తద్వారా వారు బాగుపడే

అవకాశాన్ని కల్పించవలసిందిగా కోరుతున్నాను. త్వరలోనే ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు వీరి సంక్షేమం కొరకు విడుదల చేసిన జి.ఓ.లన్నింటిని ఇంప్లిమెంట్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టవలసిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.9.20

శ్రీ ఎస్.రాజయ్య :- అధ్యక్షా, తీసుకున్న రుణాల్ని సంఘాలు చెల్లించలేదని మంత్రిగారంటున్నారు. గ్రామీణ, కొండ ప్రాంతాల్లో గొర్రెలు, మేకలు వంటి జీవాల మీద ఆధారపడినటువంటి ఈ బి.సి. లకు ఋణాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. డి.ఆర్.డి.ఏ . ద్వారా యూనిట్స్‌ను సెలక్టు చేసి, పశు సంపదను పెంచే దానికి ఎంతవరకు ప్రయత్నం జరిగింది? గడిచిన రెండు సంవత్సరాల్లో ఆ మేరకు ఎన్ని జిల్లాల్లో ఎంత మందికి మీరు రుణాలు ఇచ్చారు? భవిష్యత్ లో వారిని ఆదుకోవడానికి , గొర్రెలు, మేకల పెంపకందార్లను ప్రోత్సహించేందుకు ఋణాలు మంజూరు చేస్తారా లేదా?

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) :- అధ్యక్షా, రాష్ట్రంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘాలు చాల దయనీయ పరిస్థితిలో ఉన్నాయి. 1992వ సం .లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆదరాబాదరగా సంఘాల్ని ఏర్పాటు చేయడం జరిగింది. చాల మంది సంఘాల్లో సభ్యులుగా చేరి, వారి యొక్క షేర్ క్యాపిటల్‌ను కోఆపరేటివ్ బ్యాంక్‌లో డిపాజిట్ చేసుకున్నారు. ఈనాడు వారికి ఆ డిపాజిట్ మీద వడ్డీ కూడ ఇచ్చే పరిస్థితి లేదు. వారు చాల ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మీ ద్వారా కోరేది, ఆ రోజున వాళ్లు (కాంగ్రెస్ పార్టీనుద్దేశించి) తప్పు చేశారు కాబట్టి ఈ రోజున దానిని సరిచేసుకొని తప్పనిసరిగా ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం, వారికి ఏదైన ఋణ సదుపాయం కల్పిస్తుందనే ఆశతో వాళ్లు ఆ డబ్బుని తీసుకోకుండా బ్యాంకుల్లోనే ఉంచారు. కాబట్టి ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి, సంఘాలన్నింటికి ఆర్థిక సహాయం చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను.

SMT.R.SOBHA (Madanapally): Madam Speaker, I would like to know as to whether the Government is taking any concrete steps to discourage the rearing of goats in our State. Because few months back, the Government is in the way of discouraging the rearing of goats. Lot of agitation is being pestered with. I would like to know as to whether the Government is initiating steps in that direction.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మేడమ్, రాష్ట్రంలో ఈ శాఖకు నేను మంత్రిగా ఉన్నప్పుడు వేలాది సంఘాల్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆవేళ వాళ్లందరూ రెస్పెక్టివ్ బ్యాంకుల్లో అమౌంట్‌ను డిపాజిట్ చేయడం జరిగింది. వాళ్ల అభివృద్ధి కోసం అనేకమైన ఆర్డర్స్‌ను ఆ రోజున విజయాభాస్కర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జారీ చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు, అవే ఏమి ఇంప్లిమెంట్ కాలేదు. 1999లో ఎలక్షన్స్ ముందు ఈ ప్రభుత్వం గొర్రెలు, మేకల పెంపకందార్లకు ఆర్థిక సహాయం అందించడానికి గాని 82 కోట్ల రూ.లు మంజూరు చేస్తూ జి.ఓ.ను ఇష్యూ చేయడం జరిగింది. అయితే వాస్తవానికి రెండు కోట్ల రూ.లు మాత్రమే రిలీజ్ చేశారు. అది మినహాయిస్తే, మూడు, నాలుగు సంవత్సరాలైనా కూడ , దానిని పూర్తిగా మరచిపోయారు. బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడ కేటాయించలేదు. అదే విధంగా ఫెడరేషన్‌ను కానిస్టిట్యూట్ చేసేందుకు ఇంతవరకు ముందుకు రాలేదు. మీరు ఎలక్షన్‌లో ఓట్లు దండుకొనేందుకు గాను 82 కోట్ల రూ.లు కేటాయిస్తూ జి.ఓ.ను పాస్ చేశారు. ఆ డబ్బుని మీరు ఎప్పటిలోగా రిలీజ్ చేస్తారు? రెండవది, ఫెడరేషన్‌ను కానిస్టిట్యూట్ చేసి, ఛైర్మన్‌ను నియమిస్తారా లేదా? మూడవది, ఎన్‌సిడిసి ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల్ని రాబట్టేందుకు మీరు తీసుకొంటున్న చర్యలేమిటి? నాలుగవది, గతంలో విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా, నేను ఈ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గొర్రెలు, మేకల పెంపకందార్ల అభివృద్ధి కోసం దాదాపు 8,10 నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వాటన్నింటిని ఇంప్లిమెంట్ చేయడంలో మీరు వైఫల్యం చెందారు. దానికి గల కారణాలేమిటి?

శ్రీమతి పి. రాజ్యలక్ష్మి (సిర్పూర్‌కాగజ్‌నగర్) :- అధ్యక్షా, గొర్రెలు, మేకల పెంపకందార్లు సంఘాల్ని ఏర్పాటు చేసుకొని చాల కాలం అయింది. డి.ఆర్.డి.ఏ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. డిఆర్‌డిఏ వాళ్లు రుణాలు ఇచ్చేందుకు ఒప్పుకొన్నా, ఆప్కాబ్ ముందుకు రావడం లేదని చెపుతున్నారు. అది ఎంతవరకు వాస్తవం?

శ్రీ నిమ్మల కిష్టప్ప :- గౌ.సభ్యులు జైపాల్‌యాదవ్‌గారు మాట్లాడుతూ, గొర్రెలు, మేకల పెంపకదార్లకు బంజరు భూములు ఇప్పించాలని కోరారు. ఎక్కడెక్కడ బంజరు భూములున్నాయో, వాటిని గుర్తించి, వాటిని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘాలకు కేటాయించేందుకు చొరవ చూపవలసిందిగా ఇప్పటికే రెవెన్యూ డిపార్టుమెంట్ వారికి మేము వ్రాయడం జరిగింది. అదే విధంగా రాజయ్యగారు మాట్లాడుతూ, సంఘాలకు ఋణాలు ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది అన్నారు. అది వాస్తవం కాదు. ఎందుకంటే ప్రతి సంవత్సరం కూడ మనం ఆప్కాబ్ ద్వారా, కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా కోట్లాది రూపాయాల్ని మనం షీప్ బ్రీడర్స్‌కి ఇవ్వడం జరుగుతున్నది. 1997-98 లో నాబార్డు నుండి ఆప్కాబ్ ద్వారా 54.03 కోట్ల రూ.లు, 1998-99 లో 57.76 కోట్ల రూ.లు, 2000వ సం .లో 43.40 కోట్ల రూ.లు, 2001వ సం .లో 42 కోట్ల రూ.లు ఇవ్వడం జరిగింది. అయితే ఎన్‌సిడిసి ద్వారా ఋణాలు పొందాలంటే చట్ట సవరణ జరగవలసి ఉంది. దానికి గాను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి, నిర్ణయం తీసుకోవలసిందిగా జైపాల్‌యాదవ్ గారు సూచించారు. తప్పకుండా మేము దాని కోసం ప్రయత్నం చేస్తాం . కేంద్రప్రభుత్వం దానిని ఆలోచిస్తున్నది. వారు తప్పకుండా చట్టసవరణ తీసుకొని వస్తారనే ఆశ ఉన్నది. అది తప్పకుండా జరుగుతుంది. శోభగారు మాట్లాడుతూ, అడవుల సంరక్షించేందుకుగాను గోట్ బ్రీడింగ్ డిస్‌కరేజ్ చేయమని చెప్పారు. దీని గురించి ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకొని వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం . అదే విధంగా రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, 86 కోట్ల రూ.ల ప్రాజెక్టు గురించి అడిగారు. ఓట్లు దండుకొనేందుకే మేము సంఘాల్ని ఏర్పాటు చేశామన్నారు. మేము వాళ్ల మాదిరిగా, కులాల పేర్లతో సంఘాలు పెట్టి, కులాల పేర్లతో మీటింగ్స్ పెట్టిన పాపాన మేము పోలేదు.

ఉ. 9-30

ఇదివరకే నర్సింహయ్యగారికి చెప్పాను. ఈ సంవత్సరం నుంచీ వచ్చే మూడు సంవత్సరాలలో ఈ స్కీమ్స్ ఇంప్లిమెంట్ చేస్తాము. ఫెడరేషన్ కోసం అచ్చన్నాయుడుగారు, ఇంకా ఇతర సభ్యులు అడగడం జరిగింది. ఫెడరేషన్ అనేది వాళ్లంతట వాళ్లు చేసుకునేది. రెండు సంవత్సరాల నుంచీ ఎన్నికలు జరుపుకోవడం జరుగుతూ వున్నది. ఫెడరేషన్ అంటే ప్రభుత్వ చొరవతో వచ్చే ప్రయోజనం ఏమీ వుండదు. ఆ ఫెడరేషన్ అనేది వాళ్లకు వాళ్లుగా చేసుకుంటేనే ప్రయోజనాలు పొందే అవకాశం వుంటుందనే విషయం గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా రాజ్యలక్ష్మిగారు ఆప్‌కాబ్ ద్వారా రుణాలు పొందే విషయం చెప్పారు. ఆప్‌కాబ్ ద్వారా ఇది వరకు ఈ స్కీము వున్నది. కో ఆపరేట్వి బ్యాంక్స్ రుణాలు ఇస్తున్నది. ఎక్కడా ఏమీ ఇబ్బంది లేదు. తప్పకుండా ఆప్‌కాబ్ ద్వారా రుణాలు పొందే అవకాశం వున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, గొర్రెలకు ఇచ్చిన అప్పుల రికవరీస్ రావడం లేదని అన్నారు. దీని విషయంలో నేను చాలా తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే గొర్రెలకు ఇచ్చిన రికవరీస్‌లో 100కి 90 శాతం రికవరీ కాకపోతే తమరు ఏ శిక్ష వేసినా దానికి నేను సిద్ధంగా వున్నాను. మరి మంత్రిగారు కూడా దానికి సిద్ధంగా వున్నారా? రూ. 80,000 కోట్లు పెద్దలు ఎగ్గొట్టారు, కనీసం వారి పేర్లు పార్లమెంట్‌లో చదవడానికి కూడా ప్రభుత్వం సిగ్గుపడ్డది.

శ్రీ నిమ్మల కిష్టప్ప:- అధ్యక్షా, 1993-94వ సంవత్సరంలో నల్గొండ జిల్లాలో రూ. 60.71 కోట్లు ఇస్తే ఈ రోజు వరకు రూ. 40 కోట్లు బ్యాలెన్స్ వున్న విషయం నా దగ్గర స్పష్టంగా వున్నది. కావాలంటే పంపిస్తాను. చూసుకోమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య:-గొర్రెలకు ఇచ్చినవి తప్పకుండా  రికవరీ అవుతున్నాయని  బ్యాంకర్స్ నాతో స్వయంగా చెప్పారు. మంత్రిగారు ఇలా తప్పు ఫీడింగ్ ఇస్తే ఎలా?  సిన్సియర్ యాక్షన్ లేదు.  గొర్రెలకు సంబంధించినంతవరకు ఇబ్బందులు వస్తున్న విషయం పట్టించుకోవడం లేదు.

శ్రీ నిమ్మల కిష్టప్ప:-  నేను పేపర్ పంపిస్తానని చెప్పినప్పటికి కూడా తప్పు ఫీడింగ్ అని చెప్పడం కరెక్ట్ కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య:-  అధ్యక్షా,  మేము ఏమి పాపం చేశామో పశు సంవర్ధక శాఖకు సంబంధించి ఆర్థిక మంత్రిగారు 5 పైసలు కూడా  బడ్జెట్‌లో పెట్టలేదు.  గొర్రెలకు మందులు లేవు.  మరల మా వాళ్లు రికవరీ ఇవ్వలేదని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఇది నేను సహించలేను.  ప్రభుత్వం తప్పు త్రోవ పట్టిస్తున్నది.  పేదలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది.  నిరక్షరాస్యులైన  మా వాళ్ల విషయంలో  ప్రభుత్వం చిత్తశుద్ధితో వుండాలి.  ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వనందుకు నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎన్.  రఘువీరారెడ్డి:-  మేము ఇంత అడిగినా కూడా మంత్రిగారు దాట వేసే సమాధానం చెబుతున్నారు.  ఇలాంటి వృత్తిని నమ్ముకున్న వాళ్లను అవమాన పరిచే విధంగా కులాల మీద అతను మాట్లాడడం చాలా బాధ కలిగిస్తున్నది.  మంత్రిగారు కూడా చేనేత వృత్తికి సంబంధించిన వాళ్లు.  ఆ రోజు మేము వృత్తిపరంగా  చెప్పామనేది వారు అర్థం చేసుకోవాలి.  హోమ్ మంత్రిగారు చెప్పే చెప్పుడు మాటలు వినవద్దు.   చెడిపోతారు.  మీరు జూనియర్లు.  చాలా ఎదగాలి.  ఏది ఏమైనా గొర్రెలు, మేకల పెంపకందారుల పట్ల ఈ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి మా పార్టీ తరపున నిరశన తెలియజేస్తున్నాను.

## వ్యవసాయ శాఖలోని ఖాళీల భర్తీ

ప్రశ్న నెం. 224 (4031)

సర్వశ్రీ డా.  జి.  చిన్నారెడ్డి(వనపర్తి), కె.  వెంకటరెడ్డి(నల్గొండ), యూనిస్ సుల్తాన్(ఖమ్మం) – గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఆంధ్ర ప్రదేశ్‌లోని వ్యవసాయ శాఖలో కేటగిరి వారిగా, వ్యవసాయ విస్తరణాధికారులు,  వ్యవసాయ అధికార్లు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, వ్యవసాయశాఖ డిప్యూటి డైరెక్టర్ల పదవులలో వున్న ఖాళీలు ఎన్ని?
ఆ) పైన పేర్కొన్న ఖాళీ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?
ఇ) పైన  పేర్కొన్న ఖాళీలను భర్తీ చయనందువలన వ్యవసాయ శాఖలో పనికి ఇబ్బంది కలుగుతున్నట్లు ప్రభుత్వం భావిస్తున్నదా?

**శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు:-**

అ) వివిధ క్యాడర్లల్లో ఈ క్రింది ఖాళీలు వున్నాయి.

| | | |
|---|---|---|
| వ్యవసాయ విస్తరణ అధికార్లు | ... | 822 |
| వ్యవసాయ అధికార్లు | ... | 901 |
| వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టర్లు | ... | 25 |
| వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్లు | ... | 27 |
| వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టర్లు | ... | 12 |

ఆ) వ్యవసాయశాఖ విస్తరణ అధికార్ల ఖాళీలను భర్తీ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఇతర ఖాళీలను ప్రస్తుతం ప్యానల్ సంవత్సరంలో 1-9-2001 నుండి 31-8-2002 భర్తీ చేయడమవుతుంది.
ఇ) తిరిగి నియామకం చేయడిం, అడిషనల్ ఛార్జీలను ఏర్పాటు చేసినందువలన పరిపాలకపరమైన ఇబ్బందులను అధిగమించడమవుతున్నది.

డా. జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయక రాష్ట్రం. ప్రతి సంవత్సరం మనం పండించిన ఆహారధాన్యాల దిగుబడి తగ్గుతూ వస్తున్నది. ప్రధానమైన ఈ శాఖకు సంబంధించి టెక్నాలజీని చేరవేసే విస్తరణ అధికారులు ఈ రాష్ట్రంలో లేకపోవడం చాలా శోచనీయమైన విషయం. గౌరవ మంత్రివర్యులు సమాధానం తెలుపుతూ ఈ రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ అధికారులకు సంబంధించి మొత్తం పోస్టులు 4150 అయితే అందులో 822 మాత్రమే ఖాళీగా వున్నట్టు చెప్పారు. నా దగ్గర వున్న సమాచారం మేరకు 1500 ఖాళీగా వున్న మాట వాస్తవం కాదా? వ్యవసాయ అధికారులు మొత్తం 2063 అయితే అందులో 901 మాత్రమే ఖాళీగా వున్నట్లు చెప్పారు. నా దగ్గర వున్న సమాచారం ప్రకారం 913 ఖాళీగా వున్నాయి. అదే విధంగా అసిస్టెంట్ డైరెక్టర్లకు సంబంధించి 501 పోస్టులైతే 25 ఖాళీగా వున్నట్లు వారు చెప్పడం జరిగింది. కానీ 32 ఖాళీలు వున్నా మాట నిజమా? డెప్యూటీ డైరెక్టర్లకు సంబంధించి శాంక్షన్ పోస్టులు 77 అయితే 27 ఖాళీగా వున్నట్లు చెప్పిన మాట వాస్తవం. జాయింట్ డైరెక్టర్లకు సంబంధించి 30 పోస్టులు వుంటే 12 ఖాళీగా వున్నాయని చెప్పారు. కేవలం అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు తప్ప మిగతా పోస్టులను 1-9-2001 నుంచి 31-8-2002 వరకు భర్తీ చేస్తామని చెప్పడం జరిగింది. నాకు తెలిసినంత వరకు 1994వ సంవత్సరంలో ఈ నియామకాలు జరిగాయి. తరువాత జరగలేదు. 1-9-2001 నుంచి ఈ నాటి వరకు కనీసం ఆ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు కాకపోయినా మిగతా ఎన్ని పోస్టులకు రిక్రూట్‌మెంట్ జరిగింది? ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో సాగు విస్తరణ ఇప్పుడు 109 లక్షల హెక్టార్లు వుంటే వ్యవసాయ అధికారులు 263 మంది వున్నారు. అదే మాదిరిగా కర్నాటకలో 1,07,000 హెక్టార్లు సాగుబడి వుంటే రాష్ట్రంలో 3,101 విస్తరణ అధికారులు వున్నారు. ఈ రాష్ట్రంలో 70 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. ఈ ఖాళీలు ఈ మాదిరిగా కొనసాగితే వ్యవసాయ రంగం కుంటుపడుతుందనే బాధ తప్పితే ఇంకొకటి కాదు. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ల నియామకం జరగడం లేదనే మాట చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్స్ ఏర్పాటు చేసుకున్నాము. డిప్లొమా పూర్తి చేసుకుని బైటకు వస్తున్న వాళ్లను ఈ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుగా నియమిస్తే బాగుంటుందనే సలహా గౌరవ మంత్రిగారికి ఇస్తున్నాను. అగ్రికల్చర్ గ్రాజ్యుయేట్స్ ఎంతమంది ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసుల్లో పేరు నమోదు చేసుకున్నారు? రీ ఎంప్లాయ్‌మెంట్ పేరుతో దాపుగా 24 మంది అగ్రికల్చర్ ఆఫీసర్లను ప్రెసిడెన్షియల్ ఆర్డరు జోనల్ రెగ్యులేషన్స్‌ను వయలేట్ చేసిన మాట వాస్తవమా?
ఉ. 9-40

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు వ్యవసాయం పట్ల ప్రత్యేకమైన ఆసక్తి వున్న వ్యక్తి. వారి యొక్క ఆవేదన నాకు అర్థం అయింది. ప్రభుత్వ పక్షంగా మేము మాగ్జిమమ్ వ్యవసాయ శాఖ సామర్థ్యతను పెంపొందించి ఉత్పాదకత పెంచే దానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటి వరకు జె.డి. పోస్టులకు సంబంధించి ఇంతకు ముందు ప్రమోషన్ చేయాల్సి వున్నది. కాని డి.డి. క్యాడర్‌లో వున్న వారికి సర్వీస్ నిబంధనలకు తగిన విధంగా ఆ క్యాడర్‌లో సర్వీస్ లేకపోవడం వలన గత సంవత్సరం పూర్తి చేయలేకపోయాము. ఈ ప్యానల్ యియర్‌లో ఆ పోస్టులు భర్తీ చేస్తున్నాము. అలాగే డెప్యూటి డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ క్యాడర్‌లో 1-9-2000 తరువాతనే ఖాళీలు ఏర్పడ్డాయి. వాటిని ఈ ప్యానల్ ఇయర్‌లో ఫిలప్ చేయబోతున్నాము. అసిస్టెంట్ డైరెక్టర్ విషయంలో కోర్టు కేసు కూడా వారికి తెలిసిన విషయమే. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వర్సెస్ ఇప్పుడు పని చేస్తున్న ఇన్ సర్వీస్ క్యాండిడేట్ మధ్యన కోర్టు వివాదం వున్నది. దానికి కూడా భవిష్యత్తులో కోర్టు ఏ విధంగా తీర్పు ఇచ్చినప్పటికి కూడా ఆ తీర్పుకు లోబడి వ్యవహరిస్తామని మరల అప్పుడు లిటిగేషన్ పెట్టమని అండర్‌టేకింగ్స్ తీసుకుని కొంత మందిని అసిస్టెంట్ డైరెక్టర్స్‌గా ప్రమోట్ చేయడం జరిగింది. అగ్రికల్చర్ ఆఫీసర్‌కు సంబంధించి ప్రతి సంవత్సరం కొంత మంది రిటైర్‌అయిపోతూ ఖాళీలు వస్తూ వుంటాయి.

1993వ సంవత్సరం నుంచీ మొట్టమొదట్లో 26 మందితో మొదలయింది. ఇప్పుడు దాదాపు901 ఖాళీలు ఏర్పడ్డాయి. వాటికి కూడా వ్యవసాయ శాఖలో పని విధానంలో ఇబ్బంది రాకూడదనే ఉద్దేశ్యంతో 1998వ సంవత్సరంలో 275 మందిని కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకోవడం జరిగింది. అగ్రికల్చర్ ఆఫీసర్స్‌గా 2000 సంవత్సరంలో 410 మందిని తీసుకున్నాము. 2001 సంవత్సరంలో 113 మందిని తీసుకున్నాము. ఇప్పుడు మరల 400 మందిని తీసుకోవాలని దానికి కావలసిన చర్యలు తీసుకుంటున్నాము. తరువాత ఎ.ఇ.ఓ.లకు సంబంధించి చాలామంది టెక్నికల్ క్వాలిఫికేషన్ లేని వారు. అందుమూలంగా భవిష్యత్తులో ఈ టెక్నికల్ క్వాలిఫికేషన్ లేని ఎ.ఇ.ఓ. పోస్టులు తిరిగి భర్తీ చేయవద్దని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కొంత కొరత వున్నప్పటికి వారు చెప్పినట్లుగా దిగుబడులు తగ్గలేదు.1991-92వ సంవత్సరంలో వరి ధాన్యం ఒక హెక్టార్‌కు 2,400 కిలోలు వుంటే ఇప్పుడు 2,936 కిలోలకు మన దిగుబడులు పెరిగాయి. అలాగే జొన్న పంట 624 నుంచి 914 కిలోలకు పెరిగింది. బాజ్రా 707 నుంచి 1042కు పెరిగాయి. మేజ్ 2,001 నుంచి 2,994 కిలోలకు పెరిగాయి. టెండాల్‌గ్రామ్స్ 733 కిలోల నుంచి 1,138 కిలోలకు పెరిగాయి. చిల్లీ 1,164 నుంచి 2,210కిలోలకు పెరిగాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు గాకుండా ఈ విధంగా దిగుబడులు పెరిగాయి.అలాగే ఈ సంవత్సరం కంటే గత సంవత్సరం కొన్ని ప్రాంతాలలో వర్షాభావం కొన్ని ప్రాంతాలలో అధిక వర్షాలు లేనప్పటికి కూడా రికార్డ్ పంట పండించడం జరిగింది. అలాగే ఎన్నో కార్యక్రమాలు వ్యవసాయ విస్తరణలోకానీ, గ్రీన్ మెన్యూర్ సీడ్స్ సప్లయ్ చేయడంలో, ఫారిన్ ఇంప్లిమెంట్స్ సప్లయ్ చేయడంలో , సాయిల్ టెస్టింగ్ చేయడం అలాగే లక్షలాది మంది రైతులకు ట్రైనింగ్ ఏర్పాటు చేయడం కానీ, ఫార్మర్స్ క్లబ్స్ ఊరూర ఏర్పాటు చేయడం కానీ అలాగే మన రాష్ట్ర ప్రభుత్వం రూపొందించినవర్క్ ప్లాన్‌ను కేంద్ర ప్రభుత్వం కూడా చాలా బాగుందని ఇతర చోట్ల కూడా దానిని అమలు చేయాలని చెప్పడం జరుగుతున్నది. అలాగే క్రాప్ డైవర్షన్ చేస్తున్నాము. వీలైనంతవరకు మన రాష్ట్రవ్యవసాయాభివృద్ధికి స్వచ్ఛందంగా కృషి చేసుకుంటూ తీసుకువెడుతున్నాము.నేను మనవిచేస్తున్నట్లు ఆ పోస్టులు ఆ విధంగా భర్తీ చేస్తున్నాము.

మేడమ్ స్పీకర్:- ప్రశ్న నెం. 225 (4548) సభ్యుడి అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను.

## అదిలాబాద్ జిల్లాలో డాక్టర్ల పదవులను భర్తీ చేయుట

ప్రశ్న నెం.226 (4478)

శ్రీ రమేష్ రాథోడ్(ఖానాపూర్) - గౌరవనీయులైన ఆర్టోగ్య, వైద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఆదిలాబాదు జిల్లాలోని వైద్య, ఆరోగ్య కేంద్రం ద్వారా పూర్తిగా డాక్టర్ల పోస్టులను భర్తీ చేసేందుకు హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా?
ఆ) జిల్లాలో డాక్టర్ల పోస్టులు ఎన్ని ఖాళీగా వున్నాయి?
ఇ) జిల్లాలో ఎంత మంది డాక్టర్లు పని చేస్తున్నారు?
ఈ) ఈ పోస్టులను ఎప్పటిల్లోగా భర్తీ చేయడమవుతుంది?

**ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి ( డా. ఎస్. జనార్థనరెడ్డి)**

అ) ఈ పోస్టులను భర్తీ చేయడానికి కాంట్రాక్టు ప్రాతిపదికపైన డాక్టర్లు/పారామెడికల్ సిబ్బందిని నియమించేందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లు/జిల్లా వైద్య, ఆరోగ్య అధికార్లను అనుమతిస్తూ 26-2-2001 తేదీ గల ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ(జె.2) శాఖ ఆర్.టి.నెం. 217 జి.ఓ.లో ఉత్తర్వులను జారీ చేయడమయింది.

ఆ) అదిలాబాదు జిల్లాలో ప్రస్తుతం 48 సివిల్ అసిస్టెంటు సర్జన్ల పోస్టులు ఖాళీగా వున్నాయి.
ఇ) జిల్లాలో 134 సివిల్ అసిస్టెంటు సర్జన్ల పోస్టులను భర్తీ చేయడమయింది.
ఈ) త్వరలో ఖాళీలను భర్తీ చేయడమవుతుంది.

శ్రీ రమేష్ రాథోడ్:- అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో పిహెచ్‌సిలో గతంలో ఫైవ్ ఇయర్స్ కండిషన్ పైన పూర్తి స్థాయిలో డాక్టర్ల పోస్టులు భర్తీ చేయడం జరిగింది. అయిదు సంవ త్సరాలు పూర్తి అయిన త ర్వాత డాక్టర్లు కౌన్సిలింగు పైన వెళ్లడ ం జరిగింది. ఆదిలాబాదు జిల్లాలో ప్రభుత్వపరంగా పిహెచ్‌సి బిల్డింగు రూ. 15.5లక్షలతో కట్టడం జరిగింది. అక్కడ ఒక అంబులెన్స్ కూడా ప్రొవైడ్ చేయడం జరిగింది. గతంలో పిహెచ్‌సి వున్న ఏరియాలో హాస్పిటల్ వుండేది. రెండు, మూడు వందలు మంది ఓ.పి.కి వచ్చేవారు. ఈరోజు డాక్టర్లు లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవడం జరుగుతోంది. ఈరోజు వున్న హెల్త్ మినిష్టర్ గారే డాక్టర్లను ఎపాయింట్ చేయడం జరిగింది. గతంలో ఖాళీగా వున్న డాక్టర్ల పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేశారు. అదేవిధంగా ఆదిలాబాదు జిల్లా ట్రైబల్ ఏజన్సీ కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం వున్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను అక్కడ డిఎంహెచ్‌ఓ పోస్టు ఖాళీగా వుంది, దాన్ని కూడా త్వరలో భర్తీ చేయాలి. ఆదిలాబాదు జిల్లా విషయం అక్కడ వున్న అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టిం చుకోవడం లేదు కాబట్టి మంత్రిగారు డాక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్థన్ రెడ్డిః గతంలో మొట్టమొదటి సారి ట్రైబల్ హెల్త్ సర్వీసు క్రియేట్ చేసి ఆదిలాబాదు జిల్లాలో 44 పోస్టులు ట్రైబల్ హెల్త్ సర్వీసు క్రింద శాంక్షన్ చేయడం జరిగింది. ఈనాటికి కూడా అక్కడ 35 మంది పని చేస్తున్నారు. ఇంకా 9 వేకన్సీలున్నాయి. అదే విధంగా రూరల్ ఏరియాలస్‌లో 138 పోస్టులు మంజూరైతే 9మంది పని చేస్తున్నారు, మిగతావి ఖాళీగా వున్నాయి. త్వరితగతిన రెండు నెలల లోపల భర్తీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం . డిఎంహెచ్‌ఓ పోస్టులు భర్తీ చేయడానికి వెంటనే చర్యలు చేపడుతున్నాం .

## తూర్పు గోదావరి జిల్లాలోని పి.గన్నవరం, నాగుల్లంకలో పి.హెచ్.సి ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 226-ఎ (4552-ఎం)

సర్వశ్రీ ఎం.ఏ. వేమ(నగరం), టి. వెంకటరమణారెడ్డి(మెట్‌పల్లి), కె. లక్ష్మణ్, ఎన్. ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట), కె. హరిబాబు(విశాఖపట్నం-2), ఎం. దర్మారావు(హన్మకొండ), ప్రేమ్‌సింగ్ రాథోడ్(మహారాజ్‌గంజ్) - గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తూర్పు గోదావరి జిల్లాలోని పి. గన్నవరం, నాగుల్లంక వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?
ఆ) అయితే, దానిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

**వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా.ఎన్. జనార్థనరెడ్డి)**

అ) లేదండీ, తూర్పు గోదావరి జిల్లాలోని పి. గన్నవరంలో ఇప్పటికే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వున్నది. పి. గన్నవరం నుండి 5 కిలో మీటర్ల లోపు వున్న నాగుల్లంక గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ లేదు.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ అయ్యాజీ వేము, మానేపల్లి:- అధ్యక్షా, 1996వ సంవత్సరంలో వచ్చిన పెను తుఫానుకారణంగా పి. గన్నవరం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని అప్పుడున్న డిఎం అండ్ హెచ్ఓ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారస్ చేయడంతో స్థానికంగా అక్కడున్న సర్పంచ్‌గారు 10 సెంట్ల భూమిని, రూ. 50,000 ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి స్ఫూర్తితో రూ. 7,00,000 ఇవ్వడం, ఆల్ఇండియా బ్యాంక్ ఆఫ్ ఎంప్లాయిస్ ఈ తుఫాను పీడిత ప్రాంతాలలో ఇచ్చిన రూ. 3,00,000లతో మొత్తం రూ 10,50,000 తోటి అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఒక డాక్టర్ క్వార్టర్, 10 పడకల హాస్పిటల్ మరియు ఒక ఎఎన్ఎం స్టాఫ్ క్వార్టర్స్ వెరసి ఈ నాగుల్లంకలో నిర్మాణం చేయడం జరిగింది. 4-11-98న లోక్‌సభ సభాపతి జి.ఎం.సి. బాలయోగిగారు దానిని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. కానీ ఈ రోజు వరకు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడం జరగలేదు. ప్రభుత్వం క్రొత్తగా ఆలోచన చేసిన లిబరల్ హాస్పటల్ ద్వారా పి. గన్నవరంలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అప్‌గ్రేడ్ చేస్తే అక్కడున్న పి.హెచ్.సి.ని నాగుల్లంకలో ఇవ్వడం కోసం ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా? ముఖ్యంగా ఈ నాగుల్లంక అనేది లంక గ్రామం. ఆ నదీ తీర ప్రాంతంలో వున్న సుమారు 14 గ్రామలు అటు పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలంలోని గ్రామాలకు, 30 వేల జనాభాకు అందుబాటులో వుండే విధంగా హాస్పిలట్‌వుండాలని ప్రభుత్వానికి ప్రతిపాదన చేయడం జరిగింది. ఈ నాగుల్లంక గ్రామంలో రాత్రి వేళల్లో దళితులు, బలహీన వర్గాలకు సంబంధించిన వాళ్లు దూర ప్రాంతాలకు వెళ్లి వైద్య సౌకర్యాలు పొందలేని పరిస్థితులు వున్నాయి.

ఉ.9.50

ఆ రకంగా ప్రభుత్వం స్పందించి, ఈ ప్రాంతంలో పిహెచ్‌సిని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటారా? తూర్పు గోదావరి జిల్లా బాధితులే కాదు పశ్చిమ గోదావరి జిల్లాలోని లంక గ్రామాలకు చెందిన ప్రజలు కూడా వైద్యసేవలు పొందడానికి అవకాశం ఉంటుంది. గౌరవ లోక్‌సభ స్పీకరు గారు ప్రారంభించిన పిహెచ్‌సి కాబట్టి వెంటనే దీని ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్దనరెడ్డి :- అధ్యక్షా, నాగుల్లంక గ్రామం పి.గన్నవరం నుంచి కేవలం రెండు మూడు కిలోమీటర్ల లోపు ఉంది. అందుకోసం పక్కనే ఉన్న గ్రామంలో ఇంకో పిహెచ్‌సి ఏర్పాటు చేయడం ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ బిల్డింగులో అవసరమైతే అక్కడ ఇదే డాక్టర్నును కొన్ని సందర్భాలలో పంపించి సబ్ సెంటరును శాంక్షను చేయించి అక్కడ ఆసుపత్రి పని చేయడానికి చర్యలు తీసుకుంటాము.

## నిడుమోలు నియోజకవర్గంలోని చల్లపల్లి మండలంలో అగ్నిమాపక కేంద్రం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.226 బి (4547-టి)

డా.జి. మరియ కుమారి(నిడుమోలు):- గౌరవనీయులైన హోం, ఫైర్ సర్వీసుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. కృష్ణా జిల్లా, నిడుమోలు నియోజక వర్గం, చల్లపల్లి మండలంలో ఒక అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఆ కేంద్రం నిర్మాణ పనిని చేపడతారు?

హోం శాఖ మంత్రి (శ్రీ టి.దేవేందర్‌గౌడ్ ) :-

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. జి. మరియ కుమారిః– కృష్ణా జిల్లా నిడుమోలు నియోజకవర్గం చల్లపల్లి 60 వేల జనాభాతో ఉంది. ఇది గ్రామీణ ప్రాంతానికీ, పట్టణ ప్రాంతానికీ మధ్యస్థంగా ఉంది. అక్కడున్న ప్రజలు ఎక్కువ వ్యవసాయంపై ఆధారపడి ఉంటారు. ప్రతి ఇల్లూ గడ్డితో, తాటాకులతో నిర్మించబడి ఉంటాయి. ప్రతి ఇంట్లో ధాన్యం అపరాలు నిలవ ఉంటాయి. పొలాలు కూడా వరి, అపరాల కుప్పలతో నిండి వుంటాయి. ప్రమాదవశాత్తు ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే మొవ్వ నుంచి గాని, మచిలీపట్నం నుంచి గాని 20 – 30 కిలోమీటర్ల దూరం నుంచి అగ్నిమాపక దళం రావలసి వుంటుంది. ఈలోపల జరగకూడని నష్టం జరిగిపోతుంది. మంత్రి గారిని కోరేది, అగ్నిమాపక కేంద్రం ఒకదానిని ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ ః– మేడమ్ స్పీకర్, చల్లపల్లిలో అవసరమైతే అవనిగడ్డ, మొవ్వ ల నుంచి ఫైర్ స్టేషను నుంచి అటెండ్ అవుతారు. ఇవి చల్లపల్లికి 12 లేక 13 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. నార్మల్‌గా నారమ్సు ప్రకారం 20 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటేనే అక్కడ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఇలాంటివి చాలా పెండింగులో ఉన్నాయి ఇంకా. గౌరవ సభ్యులు చాలామంది ఇప్పటికే అడిగేరు. నారమ్సు ప్రకారం వాటిని ఇవ్వడం జరుగుతుంది. వాటిల్లో మినిమం మేన్ పవర్‌ను రిక్రూట్ చేయాల్సిన అవసరం ఉంటుంది. అవి అయినాక ఇటువంటి రిక్వెస్ట్సును పరిశీలించడం జరుగుతుంది.

## జీ రో అ వ ర్

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్) ః– అధ్యక్షా, వరంగల్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం కొరివి మండలం మొగిలిచర్ల గ్రామంలో జగ్యా తండాలో రైతు ఆత్మహత్యకు సంబంధించిన ఇష్యూ . హోం మినిస్టరు గారికి సంబంధించిదనుకుంటాను.

నిన్న గురువారం రోజు ఉదయం 10 గంటల ప్రాంతంలో కొరివి మండల రైతు సేవా సహకార సంఘం ఆంధ్రాబ్యాంకు వారు భూక్యాజగ్గా అనే గిరిజన రైతు ఇంటికి ఋణం కట్టమని ఒక వాహనంలో ఐదారుగురు వెళ్లి అతడిని బలవంతం చేశారు. ఇంట్లో ఉన్న ఆ గిరిజన రైతును ఇంటి బయటకు లాక్కువచ్చిఅవమానం చేసి, దుర్భాషలాడి వత్తిడి చేయడం జరిగింది. వత్తిడి తట్టుకోలేక అతడు నాలుగైదు ఇళ్లకు వెళ్లి అప్పు తేవడానికి ప్రయత్నించాడు. ఎక్కడా డబ్బు పుట్టలేదు. వారం రోజుల సమయం ఇవ్వండి, కడతాను అని చెప్పడం జరిగింది. అయినా అధికారులు వినలేదు. అతనిని వత్తిడి చేశారు. గుంజడం జరిగింది. వాహనం ఎక్కమని అన్నారు. మిర్చి బస్తాలు చూపించి, వారం రోజులు టైమిస్తే, వాటిని అమ్మి ఇస్తానని అన్నాడు. అయినా అధికారులు వినలేదు. కరెంటు మోటర్, సామాను బయట పడేసి వేన్‌లో వేసుకున్నారు. తలుపులు పీకి వేసి తీసుకువెళ్లడం జరిగింది. దీనితో ఆ రైతు అవమానం భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసు స్టేషనులో దరఖాస్తు ఇచ్చారు. పోస్టుమార్టం జరిగింది. మహబూబాబాద్‌లో శాతవాహన ఎక్స్‌ప్రెస్‌ను రాస్తా రోకో చేశారు. అక్కడ చాలా ఉద్రిక్త పరిస్థితి ఉంది. ఈ సంవత్సరం మన రాష్ట్రంలో 900 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. అందులో కొరివి మండలం కూడా ఉంది. ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించేక రైతుల రుణాలను కన్వర్షను చేయాల్సిన అవసరం ఉంది. రుణాలు వసూలు చేయకుండా, వాయిదా వేయాల్సిన పరిస్థితిలో బ్యాంకు వాళ్లు గిరిజన రైతును అవమాన పరచడం వల్ల అతను ఆత్మహత్య చేసుకున్నాడు.

మీకు తెలుసు, వరంగల్ జిల్లా ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు, మొత్తం భారత దేశంలోనే ఎక్కువ ఆత్మహత్యలు చేసుకున్న జిల్లా. అటువంటి సందర్భంలో ఒక పద్ధతి ప్రకారం రుణం వసూలు చేయాల్సింది పోయి, అసలు వసూలు చేయకూడదు నిజానికి. ఒక రైతును అవమాన పరచి, కాళ్లావేళ్లా పడినా, పక్కనున్న రైతులు వచ్చి చెప్పినా, వినకపోయేసరికి, అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. కాబట్టి దీనికి బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలి. వెంటనే చట్టపరంగా వాళ్ల మీద కేసులు పెట్టాలి. దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఆ రైతు కుటుంబానికి రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. ఆ కుటుంబాన్ని ఆదుకోడానికి అతని భార్యకు ప్రభుత్వ సంస్థలో ఒక ఉద్యోగం కల్పించాలని డిమాండు చేస్తున్నాను.

మంత్రి గారు దయచేసి వెంటనే స్పందించి, వరంగల్లు జిల్లా దేశంలోనే అధికంగా ఆత్మహత్యలు చేసుకున్న జిల్లా కనుక, ఆ రకంగా ఇక్కడ అనేక సార్లు చర్చలు జరిగాయి, ఎంతో ఆందోళన చెందిన మాట తెలుసు, కనుక గౌ.మంత్రి గారు వెంటనే స్పందించి ఎక్స్ గ్రేషియా వెంటనే డిక్లేరు చేయాలని కోరుతున్నాను. తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- గౌరవ శాసనసభ్యులు రెడ్యా నాయక్ గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఎవరు దీనికి రెస్పాన్సిబుల్ అన్నదానిని విచారించడం జరుగుతుంది.

( కాంగ్రెసు పక్షానికి చెందిన గౌ.సభ్యులంతా లేచి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, జవాబు చెప్పాలని గట్టిగా డిమాండు చేశారు.)

మేడమ్ స్పీకర్ :- జీరో అవర్లో ఇంతకన్నా ఏం చెబుతారు?

( అంతరాయం)

జీరో అవర్లో ఇంతకన్నా ఎక్కువ ఏం చెబుతారు. Otherwise you come in another form.

శ్రీ పి. లక్ష్మయ్య(జనగాం) :- ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. కోఆపరేటివ్ సొసైటీ రుణాలను వసూలు చేయడం ఆపించండి.

SRI K. R. SURESH REDDY: In spite of so much of debate made in the House earlier, it is going on.

మేడమ్ స్పీకర్ :- జీరో అవర్లో ఏం చెబుతారండీ? జీరో అవర్లో రైజ్ చేసి, ఆన్సర్ కావాలంటే ఎట్లా? ఏం పద్ధతి?

E 10 . 00

శ్రీ చిక్కాల రామచంద్ర రావు : మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు రెడ్యానాయక్‌గారు చెప్పింది నోట్ చేసుకున్నాను . తప్పకుండా దానిమీద యాక్షన్ తీసుకుంటాము .

మేడమ్ స్పీకర్ : జీరో అవర్లో ఇంతకంటే ఆన్సర్ ఎలా వస్తుంది ? I will not allow. ఇదేమి పద్ధతండీ . జీరో అవర్లో మెన్షన్ చేసి సమాధానం కావాలంటే ఎట్లానండీ ? మిగిలిన బిజినెస్‌కు ఎలా పోతాము .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, కోపరేటివ్ మంత్రిగారిని అడుగుతున్నాను . ఆయనగారు ఏమి నోట్ చేసుకున్నారు ? ఏ గ్రామంలో, ఏ మండలంలో ఆత్మహత్య జరిగిందో చెప్పగలుగుతారా ? చెప్పండి . ఏమి నోట్ చేసుకున్నారు చెప్పండి నేను అడుగుతున్నాను . మరీ ఏమి పద్ధతండీ ఇది ? మీరు నోట్ చేసుకోవడం కాదండీ, ఇటువంటి వ్యవహారం పునరావృతం కాకుండా చూడాలి . రాష్ట్రం మొత్తం కరువు డిక్లేర్ చేయబడింది . మళ్లీ మళ్లీ ఎట్లా పోతారు ? కోపరేటివ్ బ్యాంకు , సొసైటీవారు ఇంట్లో వాళ్లపై వత్తిడి తెచ్చి వస్తువులు ఎట్లా బయటవేస్తారు ? ఇండ్లలో నుండి వస్తువులు తెస్తారా ? ఇదేనా పద్ధతి . నోట్ చేసుకుంటే ఏమి నోట్ చేసుకున్నారు . ఎక్కడయితే ఈ విధంగా జరుగుతుందో వారిమీద కఠినమైన చర్య తీసుకోవాలి . కోపరేటివ్ బ్యాంకు అధికారులపైన, సొసైటీకి సంబంధించిన అధికారులపైన ఫ్యూరి కఠినచర్యలు తీసుకోవాలి . మళ్లీ మళ్లీ ఇవి ఏ ఒక్కచోట జరగకుండా ఇక్కడనుండి ఇనస్ట్రక్షన్స్ పంపాలి . ఇక్కడచేస్తున్న చర్చ రాష్ట్రం మొత్తానికి సిగ్నల్ కావాలి . ఆ కార్యక్రమం చేయాలి . ఆ కార్యక్రమం కావాలి . మీ నోటింగ్ కాదు కావలసింది .

మేడమ్ స్పీకర్ : జీరో అవర్లో రైజ్ చేసి ఆన్సర్ కావాలంటే ఎట్లాగండీ ?

శ్రీ డి నాగేందర్ : ఏమి నోట్ చేసుకున్నారో చెప్పండి .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్గారూ, గౌరవ శాసనసభ్యులు ఒక ఇష్యూ రైజ్ చేశారు . వరంగల్ జిల్లా, కొరివి మండలంలో ఒక గిరిజన రైతు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని చెప్పారు . నోట్ చేసుకున్నాను . Meanwhile there was a little bit of confusion. వారు కమర్షియల్ బ్యాంకు కాదు, కోపరేటివ్ బ్యాంకు అని అన్నారు . కోపరేటివ్ బ్యాంకు అని చెప్పిన తరువాత కోపరేటివ్ మినిస్టరుగారు కనుక్కుంటామని చెప్పారు . అంతా నోట్ చేసుకున్నాను . కోపరేటివ్ బ్యాంకుకు సంబంధించిన వ్యవహారం కనుక వారు రెస్పాన్సిబుల్గా విషయం ఎట్లా జరిగిందో తెలుసుకుంటామని మంత్రిగారు చెబుతున్నారు . వారు కమర్షియల్ బ్యాంకు అనే ఇంప్రెషన్లో ఉన్నారు కనుక నేను ఇన్సిడెంట్ పరిస్థితిని పాసాన్ చేస్తాను . దీనికి బాధ్యులెవరు అనేది తెలుసుకుని చర్య తీసుకోవడం జరుగుతుందని తమద్వారా తెలియజేస్తున్నాను .

శ్రీ టి వెంకటరమణా రెడ్డి : అధ్యక్షా, ఇది ఉన్నత విద్యా శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం . వారు సభలో లేరని తెలుసు . నా మెట్ పల్లి నియోజకవర్గంలో డిగ్రీ కాలేజి, మహిళా జూనియర్ కాలేజీ లేదు . నా కానిస్టిట్యుయెన్సీలో దాదాపు సగంమంది మహిళలు ఉన్నారు . ఉన్న కాలేజిని సెకండరీ స్కూల్లో నడుపుతున్నారు . దీనికి సంబంధించి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది . గత జన్మభూమిలో 4 క్లాసురూములు కట్టారు . ప్రభుత్వపరంగా మరొక 4 గదులకు నిధులు ఇచ్చారు . అదనంగా మరొక 10 తంగతి గదులకు ప్రతిపాదన పంపి సంవత్సరం అయినా, ప్రభుత్వం స్పందించలేదు . దీనికి సంబంధించి అదనపు గదులు, కాంపోండ్ వాల్, టాయిలెట్స్ కావాలని కూడా గతంలోనే అడగడం జరిగింది . వెంటనే మెట్పల్లికి డిగ్రీ కాలేజి, గరల్స్ జూనియర్ కాలేజి, అదనపు గదులు మంజూరుచేసి ఆ కాలేజిని షిఫ్ట్ చేయాలని కోరుతున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్గారూ, కన్సరన్ మంత్రిగారు ఆరోగ్యం బాగాలేదని రాలేదు . తప్పకుండా ఈ విషయం పాసాన్ చేస్తాను .

جناب سید سجاد - 20 دن پہلے بھی اس اسمبلی میں اس مسئلہ کو اٹھایا تھا کہ وزیر بلدیہ اور وزیر ٹورزم دونوں کے علم میں لایا تھا کہ ایک عیدگاہ اور اس کے تحت قبرستان ہیں جو قلعہ گولکنڈہ میں واقع ہے یہ میرے اسمبلی حلقہ کے اندر ہے - یہ عیدگاہ اور اس سے متصل قبرستان تقریباً 50 سالہ پرانہ ہے وہاں پر ایک ای اے ایس آفیسر جو فرقہ پرست ذہنیت رکھتا ہے اس عیدگاہ اور قبرستان کو مسمار کرتے ہوئے ایک ہوٹل تعمیر کررہا ہے اس مسئلہ کو میں نے کئی بار حکومت کے علم میں لاتا رہا لیکن حکومت نے کوئی توجہ نہیں دی - ابھی بھی ہوٹل کا کام چل رہا ہے - اس ہوٹل کی سنگ بنیاد کے موقع پر ہماری پارٹی مجلس اتحاد المسلمین سے تعلق رکھنے والے ایم ایل اے اور نہ ہی ایم پی اس تقریب میں شرکت کئے - اس مسئلہ کے تعلق سے حکومت کو بار ہا توجہ دلانے کے بعد بھی حکومت کوئی توجہ نہیں دے رہی ہے - اس مقام پر ریل کی پٹریاں ڈالی جارہی ہیں اور پارک بنانے کا کام بھی چل رہا ہے - میں دونوں منسٹرس سے درخواست کرتا ہوں کہ میرے ساتھ چل کر معائنہ کریں - ٹورزم کے آفیسرس قبرستان کو مسمار کررہے ہیں - میرے پاس اس کے فوٹوز بھی ہیں میں میڈیم اسپیکر صاحبہ آپ کے پاس بھیج رہا ہوں - آپ خود دیکھیے اور آپ دونوں منسٹرس کو ہدایات دیں کہ وہ میرے ساتھ چلکر اس مقام کا معائنہ کریں - قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی نے جو ہوٹل بنائے ہیں وہاں پر ناچ گانا اور عیاشی ہورہی ہے اس کی وجہ سے لا اینڈ آرڈر کا مسئلہ پیدا ہو سکتا ہے - حالات خراب ہو جائینگے - اس پر فوری غور کریں - منسٹر صاحب کو 20 دن سے توجہ دلا رہا ہوں لیکن ان کے کان پر جوں تک نہیں رینگ رہی ہے - اس تعلق سے وقف بورڈ کے چیرمین کو بھی کہا ہوں وہ اپنے آفیسرس کو معائنہ کیلئے روانہ کئے ہیں - قلی قطب شاہ اتھارٹی کی 41.08 ایکڑ زمین ہے اور عیدگاہ اور قبرستان کی زمین 15.8 ایکڑ ہے - میں منسٹرس سے درخواست کرتا ہوں کہ آئی اے ایس آفیسر کو ہدایات دیں کہ دورہ کرنے تک کوئی کام نہ ہونے پائے -

جناب این محمد فاروق - اگر قبرستان میں کام ہورہا ہے تو میں ضرور کارروائی کرونگا -

جناب سید سجاد - میڈیم اسپیکر صاحبہ کام روکنے کیلئے منسٹرس کو کہیے - ایم ڈی ہمارے قبرستان کو مسمار کررہا ہے - منسٹرس کے دورہ تک کوئی کام نہ ہونے کیلئے ایم ڈی کو ہدایات جاری کریں -

جناب این محمد فاروق - میں معلومات کرونگا - اگر قبرستان میں کام چل رہا ہے تو اس کو روک دینے کیلئے ہدایات جاری کرونگا -

جناب سید سجاد - پہلے کام روکنے کیلئے بولیے -

جنابہ اسپیکر - سجاد صاحب پہلے آپ بیٹھ جائے -

جناب سید سجاد - کام روکنے کیلئے بولیے (سید سجاد پوڈیم کے پاس آکر ٹھیر گئے)

---

శ్రీ ఎన్ ఎం డి ఫరూఖ్ : మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు ఈ విషయాన్ని 3 సార్లు జీరో అవర్లో లేవనెత్తారు .

جناب سید سجاد - پہلے کام روکنے کیلئے بولیے -

---

శ్రీ ఎన్ ఐం డి ఫరూఖ్ ః ఎండి గారిని పిలిపించి మాట్లాడుతాను .

**ఉ.10.10**

(శ్రీ సయ్యద్ సజ్జాద్, అక్బరుద్దీన్ ఒవైసీలచే అంతరాయం)

DR. P. SHANKAR RAO : Madam Speaker, it is a sentimental issue.

(శ్రీ సయ్యద్ సజ్జాద్ స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

మేడమ్ స్పీకర్ ః మీకు అలవాటైపోయింది. జీరో అవర్‌లో నోట్ చేసుకోవడం తప్ప ఇంకేమి చేస్తారు? This is not proper on your part. Kindly resume your seats.

శ్రీ సున్నం రాజయ్య ః అధ్యక్షా, ఈ అంశం వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగారికి సంబంధించింది.

(తిరిగి అంతరాయం)

MADAM SPEAKER : You can not ask more than this in Zero Hour.

SRI AKBARUDDIN OWAISI : Madam Speaker, so far no action has been taken.

శ్రీ టి.శ్రీనివాస్ యాదవ్ ః అధ్యక్షా, మేము ఆ ప్రాంతాన్ని ఇన్‌స్పెక్ట్ చేస్తామని గతంలో కూడా చెప్పడం జరిగింది. అయితే నిన్న కూడా సజ్జాద్ గారూ, అక్బరుద్దీన్ ఒవైసీ గారు కూడా ఈ విషయంపై నన్ను అడిగినపుడు 4, 5 రోజులలో అసెంబ్లీ అయిపోతుంది, అప్పుడు నేను అక్కడకు వస్తానని చెప్పడం జరిగింది.

(ఎం.ఐ.ఎం. సభ్యులచే తిరిగి అంతరాయం)

అధ్యక్షా, అక్కడ పర్యాటకులు ఎక్కువగా వస్తున్నారనే ఉద్దేశ్యంతో ఆ ప్రాంతాన్ని డవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో డవలప్ చేస్తున్నాము. వారు ఆ ప్రాంతాన్ని ప్రొటెక్ట్ చేయాలని చెప్పారు, తప్పకుండా ప్రొటెక్ట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఇమ్మీడియట్‌గా వెళ్లి ఇన్‌స్పెక్ట్ చేయమని అఫీషియల్స్‌ను పంపించాము. అసెంబ్లీ అయిపోయిన తరువాత తప్పకుండా మునిసిపల్ మినిస్టర్ గారిని అక్కడకు తీసుకెళ్లి ప్రొటెక్ట్ చేయడానికి చర్యలు తీసుకుంటాము. దేవాలయాలను కాని, మసీదులను కాని ప్రొటెక్ట్ చేయడానికి, శాంతియుత వాతావరణంలో వెళ్లడానికి ప్రభుత్వం తప్పకుండా ఈ రోజు అఫీషియల్స్‌ను అక్కడకు పంపడం జరుగుతుంది.

(శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ, సయ్యద్ సజ్జాద్‌లచే తీవ్ర అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః ఏమిటండీ ఇది, మీకు ఆన్సర్ ఇచ్చారు కదా?

(తిరిగి అంతరాయం)

శ్రీ టి.జి. వెంకటేష్ (కర్నూలు): అధ్యక్షా, ఇది ఇం ధనశాఖామంత్రిగారికి సంబంధించిన సబ్జక్ట్. పెట్రోల్ మరియు సహజ వాయువు, వాటి నిల్వల విషయంపై గల అధికారం, ఆ సంపదలపై వున్న అధికారం మీద గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికీ, కేంద్ర ప్రభుత్వానికీ ఫైట్ జరిగితే, ఈ సబ్జక్ట్ మీద 5 గురు సభ్యులు గల సుప్రీం కోర్టు ధర్మాసనం జూలై 16న ఒక సమావేశం ఏర్పాటు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అందులో పార్టీగా చేరితే చాలా బాగుంటుంది. ఇది కొన్ని వేల కోట్ల రూపాయల విలువైన సంపద. కాని మనకు ఆ సంపద మీద అధికారం లేదు. కాని ఆ వచ్చే బెనిఫిట్‌లో మనకు కూడా కొంత రావాలి. ఫర్ ఎగ్జాంపుల్, ఎన్.టి.పి.సి. 2000 మె.వా. పవర్ ప్రొడ్యూస్ చేస్తోంది. అందులో 75 % మేరకు సౌత్ ఇండియాలో వుండే ఇతర రాష్ట్రాలకు సప్లయ్ చేస్తున్నాము. ఆ సంపద మీద అధికారం .......

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కె.సుబ్బారాయుడు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, దానిపై తగు చర్య తీసుకుంటాము.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఈ అంశం వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగారికి సంబంధించింది. రాష్ట్రంలోని ఏజన్సీ ప్రాంతాలలో 1 నుంచి 10వ తరగతి వరకు నడపబడుతున్న ప్రాథమిక పాఠశాలల మీద వృత్తి పన్నును ప్రభుత్వం రు.200 నుంచి రు.2,500 వరకు పెంచారు. ఖమ్మం జిల్లాలో 29 మండలాలు వున్నాయి, మా భద్రాచలం నియోజక వర్గంలో 29 స్కూల్స్ వున్నాయి. నిరుద్యోగులైన యువతీ యువకులచే నడపబడుతున్న చిన్న చిన్న స్కూల్స్ మీద వృత్తి పన్ను వేయడం ద్వారా అవి మూసివేయబడే పరిస్థితి వస్తోంది. ఏజన్సీ ప్రాంతాలలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని ప్రభుత్వం చెబుతోంది. అందరికీ విద్యను అందించే కార్యక్రమంలో ట్యూషన్ ఫీజులు సరిగ్గా రాకపోయినా అత్యంత భారంగా నెట్టుకొస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల మీద వృత్తి పన్ను మోయలేని భారంగా వుంది. ఒక చిన్న విద్యా సంస్థకు లక్షలాది రూపాయలు వృత్తి పన్ను కట్టాల్సిందిగా వాణిజ్య పన్నుల శాఖా మంత్రి గారు నోటీసులను పంపడం జరిగింది.

అందుచేత 1 నుండి 10 వ తరగతి వరకూ నడపబడుతున్న ఇటువంటి చిన్న చిన్న స్కూల్స్‌కు వృత్తిపన్ను చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె.విజయరామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన ప్రొఫెషనల్ టాక్స్ విషయం గురించి నోట్ చేసుకున్నాను. దానిపై తగు చర్య తీసుకుంటాము.

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వర రావు(ఎల్లవరం) : అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని మోతుగూడెం వద్ద, విశాఖ జిల్లాలోని ఎగువ సీలేరు వద్ద జల విద్యుత్ కేంద్రాలున్నాయి. అక్కడ ఆసుపత్రులు ఎ.పి. జెన్‌కో వారిచేత నడపబడుతున్నాయి. ఆ రెండు ఆసుపత్రులనూ హైదరాబాదులోని కామినేని ఆసుపత్రుల వారికి అప్పగిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. దీని మీద అక్కడ వున్న ప్రజానీకం మాకు సరియైన వైద్యం దొరకదని కరపత్రాలు వేయడం జరిగింది, వారు భయాందోళనలతో వున్నారు. ఈ రెండు ఆసుపత్రులనూ ప్రైవేటు పరం చేయకుండా ఎ.పి.జెన్‌కో వారితోనే నడపవలసిందిగా గౌరవనీయులైన మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగిన చర్య తీసుకుంటాము.
ఉ.10.20

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు):- అధ్యక్షా, నా నియోజకవర్గం ఇల్లెందులోని, ఏడుప్పలగూడెం గ్రామ నివాసి, గిరిజన యువతి కల్కి బాయమ్మ, టేకులపల్లి మండలం, బోడు గ్రామ పంచాయితిలోని లక్ష్మాపురం గ్రామంలో ఉన్న వారి బంధువుల ఇంటికి ఖెళుతుంటే, పోలీసులు అనుమానముతో ఆమెను అదుపులోకి తీసుకొని, టార్చర్ చేసి అత్యాచారం చేశారు. ఈమెకు చెవులు వినపడతాయి కానీ మాట్లాడలేదు. మూగది. తనది ఫలానా ఊరని పెన్నుతో వ్రాసిచ్చినా, ఈమె కరుడుగట్టిన నక్సలైట్ అని, అందుకే మాట్లడడం లేదని, నాటకం ఆడుతోందని విపరీతంగా టార్చర్ చేసి, ఒక రాత్రి అట్టేపెట్టుకొని ఆత్యాచారం చేసి ఈమె ల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ విషయమై, 6-12-2001, 11-2-2002న హోం శాఖ మంత్రిగార్కి, గిరిజనశాఖ మంత్రి గార్కి, డి.సి.పి. గార్కి, కలెక్టరు గార్కి, ఎస్.పి. గార్కి వినతి పత్రాలను అందజేయడం జరిగింది. కనీసం ఇంతవరకు ఆ అమ్మాయి గురించి ఎవరూ పట్టించుకోలేదు. ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. ఆ అమ్మాయికి జీవన భృతి కల్పించాలని, బోడు పోలీస్‌స్టేషన్‌లో ఉన్న పోలీసులపై ఎస్.సి. ఎస్.టి. యాక్టు ప్రకారంగా కేసులు నమోదు చేయాలని కోరాము. ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఆ అమ్మాయి అందముగా ఉంటుంది. 7వ తరగతి వరకు చదువుకొంది. ఆ అమ్మాయిని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందా? లేదా? ఈ అమ్మాయికి ఎక్స్‌గ్రేషియా క్రింద రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, పోలీసులపై యాక్షన్ తీసుకోమని అడిగాము. నామినల్‌గా ఎస్.ఐ.ని సస్పెండ్ చేశారు. కానీ, ఈ చర్యలకు సహకరించిన పోలీసు కానిస్టేబుళ్లను వదిలేశారు.

(మైక్ కట్ చేయబడింది )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఈ విషయంలో యింక్వరీ జరుగుతోంది. కొంత ఇనిసియేషన్ తీసుకొన్నారని చెపుతున్నారు. ఈ విషయంలో వివరాలు కనుక్కొని తప్పకుండా అప్రాప్రియేట్ యాక్షన్ తీసుకొంటాను.

## అర్జీల సమర్పణ

డా. కె.లక్ష్మణ్ :- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తముగా దాదాపు 28వేల అనియత విద్యా బోధకులు, సూపర్‌వైజర్స్ ఉన్నారు. వారికి సంబంధించిన పిటీషన్ ఇది.

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి (రాయదుర్గం):- భవన నిర్మాణ కార్మికులకు ఇళ్లు ఇంతవరకు కట్టించి ఇవ్వలేదు. అనంతపూర్ జిల్లాలో వెంటనే కట్టించి ఇవ్వాలని కోరుతూ, పిటిషన్ ఇచ్చారు.

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

శ్రీ ఆర్. శ్రీనివాస్(మిర్యాలగుడ):- అధ్యక్షా, మిర్యాలగుడ నియోజకవర్గంలో, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద ఉన్న చెరువుల్లో నీరు లేక ఇబ్బంది గా ఉంది.

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి (కమలాపురం):- అధ్యక్షా, నాన్ మెడికల్ అసిస్టెంట్స్ పోస్టులు 132 ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయాలి.

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

శ్రీ ఆర్.వెంకటరెడ్డి (సుజాతానగర్):- అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో 33 కె.వి., 11 కె.వి. సబ్ స్టేషన్‌లో పనిచేస్ సబ్ స్టాఫ్‌కి వార్కి నెలకు రూ.900లు ఇస్తున్నారు. దానిని పెంచాలని పిటీషన్ ఇచ్చారు.

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- రాయలసీమ ఎన్.జి.ఓ. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంప్లయిమెంట్ అండ్ ట్రెయినింగ్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం కి సంబంధించిన సమస్యల గురించి ఈ పిటీషన్. పంపిస్తున్నాను.

( గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

8. 2002-2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . (42) - అడవులు

( ప్రతిపాదించబడినవి)

**MADAM SPEAKER : All Papers deemed to have been laid on the Table.**

## సభా సమక్షంలో ఉంచిన పత్రము
## 1999-2000 సం .నకుగాను ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ యొక్క 25వ వార్షిక నివేదిక ప్రతి

A copy of the 25th Annual Report of Andhra Pradesh Forest Development Corporation Limited for the year 1999-2000, in compliance with Section-619 (2) of the Companies Act.

**MADAM SPEAKER : All reports deemed to have been presented**

## ప్రభుత్వ లెక్కల కమిటీ నివేదికల సమర్పణ

1. 8th Report on the Report of C & AG of India (Civil) for the year 1992-93 pertaining to Home Department.

2. 9th Report on the Report of C & AG of India (Civil) for the year 1993-94 pertaining to Finance & Planning, Finance & Planning (Planning Wing), Irrigation & CAD, Panchayat Raj and Rural Development, General Administration, Home, Revenue, Women Development, Child and Disabled Welfare Departments.

3. 10th Report on the Report of C & AG of India (Civil) for the year 1994-95 pertaining to Education, Municipal Administration and Urban Development Departments.

4. 11th Report on the Report of C & AG of India (Civil) for the year 1995-96 pertaining to Municipal Administration and Urban Development and Social Welfare Departments.

5. 12th Report on the Report of C & AG of India (Civil) for the year 1996-97 pertaining to Municipal Administration and Urban Development, Panchayat Raj and Rural Development and Social Welfare Departments.

**2002-2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన**

**అభ్యర్థన నెం . (42) – అడవులు**

**అభ్యర్థన నెం . XLIII(43) – సహకారం**

**అభ్యర్థన నెం .LIV (54) – పౌరసరఫరాల నిర్వహణ**

**అభ్యర్థన నెం .XXXVIII (38) – వ్యవసాయం**

**అభ్యర్థన నెం . XL(40) – పశు సంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి**

**అభ్యర్థన నెం . XLI(41) – మత్స్యాగారములు**

**అభ్యర్థన నెం . XXXIX (39) – ఉద్యానవనాలు**

SRI CH. AYYANNA PATRUDU : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.262,09,000/- under Demand No. XLII (42) - Forests."

SRI CH. RAMACHANDRA RAO : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.92,94,36,000/- under Demand No. XLIII (43) - Cooperation."

DR. K. SIVAPRASADA RAO : Madam Speaker, with you permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.591,88,88,000/- under Demand No. LIV (54) - Civil Supplies Administration."

SRI V SOBHANADREESWARA RAO : Madam Speaker, with you permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.448,37,06, 000/- under Demand No.XXXVIII (38) - Agriculture."

SRI NIMMALA KRISTAPPA : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.171,18,57,000/- under Demand No.XL (40) - Animal Husbandry and Dairy Development."

SRI N. NARASIMHA RAO : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.26,74,19,000/- under Demand No.XLI (41) - Fisheries."

SRI P. NARAYANASWAMY NAIDU : Madam Speaker, with your permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.48,78,06,000/- under Demand No.XXXIX (39) - Horticulture."

MADAM SPEAKER : **Demands moved.**
**Cut-Motions 616 to 694 deemd to have been moved.**

MADAM SPEAKER : Now, the House is adjourned for Tea-Break for ten minutes.

**( The House then adjourned at 10-27 AM for Tea-Break for ten minutes)**

సభ తిరిగి ఉ.గం .11.05 ని. లకు సమావేశమైంది
(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**MR. DEPUTY SPEAKER:** The matters posted under Rule 74 and Rule 304 are postponed. Now, special mentions.

## సభా కార్యక్రమము

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, ప్రత్యేక ప్రస్తావనలో తమ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా కోఆపరేషన్ మినిష్టరు గారికి, ఫైనాన్స్ మినిస్టరుకు సంబంధించినది. చార్మినార్ కోఅపరేటివ్ అర్బన్ బ్యాంక్ విషయమై ఇంతకు ముందు ఈ హౌస్‌లో డిస్కషన్ చేయడం జరిగింది.

The Charminar Cooperative Urban Bank is a multi-state schedule bank.

దాదాపు నెల రోజులు జరిగిపోయింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫీసరును కూడా అపాయింట్ చేశారు. ఈ డిపాజిట్స్‌కు సంబంధించిన అసోసియేషన్ వారి దగ్గరకు వెళ్లి మాకు రావలసిన డిపాజిట్స్‌ను తొందరగా ఇప్పించే ఏర్పాటు చేయాలని అడిగితే రిజర్వ్ బ్యాంక్ స్పెషల్ ఆఫీసరుగా అపాయింట్ అయిన అతను '' మీరు అసలు ఈ బ్యాంకులలో ఎందుకు డిపాజిట్ చేస్తున్నారు'' అని అడిగారట. రిజర్వు బ్యాంకు పర్మిషను యిస్తే కోపరేటివ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో దీనికి చాలా పెద్ద పెద్ద లారెల్స్ ఇవ్వబడ్డాయి. ఈ బ్యాంకులో గల్లిబుల్ డిపాజిటర్స్, పెన్షనర్స్ తదితరులు డిపాజిట్స్ పెట్టుకుంటే వాళ్లను రిజర్వ్ బ్యాంకు అధికారి ఎందుకు డిపాజిట్ పెట్టుకున్నారని అడుగుతోంది. ఈ విధంగా అడగడంతో సమస్యలు తీరవు. మీరు దీనికి సంబంధించి తగు చర్యలు తీసుకుని వెంటనే డిపాజిటర్స్‌కు వారి డిపాజిట్స్‌ను వెనుకకు ఇప్పించే కార్యక్రమాన్ని చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇదే సమయంలో నెలకు దాదాపు రూ. 75 లక్షలు చొప్పున ఎంప్లాయీస్‌కు శాలరీస్ ఇస్తున్నారు. డిపాజిటర్స్‌కు వారి డిపాజిట్స్ వెనుకకు రావడం లేదు. ఈ విధంగా నెలకు రూ. 75 లక్షల చొప్పున శాలరీస్ ఇచ్చే కార్యక్రమం చేసినట్లయితే డిపాజిటర్స్‌కు రావలసిన డబ్బు రాదని లిటరల్లీ భయపడుతున్నారు. ఇదే విధంగా ఇంకో 7 లేక 8 నెలలు జరిగితే ఉన్న డబ్బంతా కేవలం శాలరీస్‌కే పోతుంది. ఇక మా గతి ఏమిటని డిపాజిటర్స్ భయపడుతున్నారు. కాబట్టి వెంటనే తగు చర్యలు తీసుకుని డిపాజిటర్స్‌కు వారి డబ్బు వెనుకకు ఇప్పించే కార్యక్రమం చేయాలని కోరుతున్నాను. ఇదే పద్ధతిలో ప్రుడెన్షియల్ బ్యాంకు కూడా వుందని వార్త పత్రికలలో కథనాలు వచ్చాయి. ఇర్రెగ్యులారిటీస్ కు సంబంధించిన విధంగా నివారణ చర్యలు తీసుకుని డిపాజిటర్స్‌కు ఇబ్బంది రాకుండా వారి ఇంట్రెస్టుని ప్రొటెక్ట్ చేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ రోజు పత్రికలలో గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకుకు సంబంధించిన విషయమై వార్తలు వచ్చాయి. వాటితో మీకు సంబంధం లేదు. కానీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి గారికి సంబంధం లేక పోయినా ,I request the Minister for Finance to use his good offices also and ensure that the problems with the Global Trust Bank are properly sorted out and needful remedial action is taken to safeguard the depositors' money.

శ్రీ చిక్కాల రామచంద్ర రావు :– అధ్యక్షా, గౌరవ ప్రతి పక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు చెప్పినది నోట్ చేసుకున్నాను. చార్మినార్ బ్యాంకుకు సంబంధించి గతంలో అసెంబ్లీలో అన్ని విషయాలూ ముఖ్య మంత్రి గారికి తెలియజేశారు. అయితే డిపాజిటర్స్‌ను ఏ విధంగా సేవ్ చేయాలి ? వారి డిపాజిట్స్‌కు ప్రొటెక్షన్ కూడా వుంది. ఇన్‌ష్యూరెన్స్ వుంది. కాబట్టి లిక్విడేషన్ చేస్తే డిపాజిట్స్ తప్పకుండా చాలా మందికి వస్తాయి. రూ. 150 కోట్లు వచ్చే అవకాశం వుంది. దాని మీద కూడా ముఖ్య మంత్రి గారు ఒక నిపుణుల కమిటీని వేయడం జరిగింది. ఏ విధంగా ఎలా చేయాలన్న విషయాలను గురించి వారు ఒక రిపోర్టును యివ్వవలసి వుంది. వారు రిపోర్ట్ ఇచ్చిన తర్వాత తప్పకుండా చర్యలు తీసుకుంటాము. అలాగే ప్రుడెన్షియల్ బ్యాంకుకు సంబంధించి కూడా పేపర్లలో వచ్చింది. కానీ ఆ బ్యాంకు అనుకున్నంత బ్యాడ్ పొజిషన్‌లో లేదు. అది బాగా నడుస్తున్నది. అయినప్పటికీ ఏదైనా వుంటే తప్పకుండా సెటిల్ చేసుకుందాము.

శ్రీమతి జి. ఉమ(తెనాలి) :– అధ్యక్షా, రాష్ట్రంలో ఈనాడు 50 లక్షల పైచిలుకు విశ్వ బ్రాహ్మణులు దీనావస్థలో ఉన్నారు. పంచవృత్తులను నమ్ముకుని , చేతి వృత్తుల మీద ఆధార పడేటువంటి ఈ విశ్వ బ్రాహ్మణులు అందరూ కూడా మా నియోజక వర్గంలో ఈ నాడు చాలా ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు.
ఉ.11.10

ఈ రోజు సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్నటువంటి మార్పులవల్ల విశ్వబ్రాహ్మణులు అందరూ కూడా వారి వృత్తులను కోల్పోయారు. వారు తినడానికి తిండి లేని అటువంటి పరిస్థితి మా నియోజకవర్గంలో వుంది. అటువంటి వారిని ఆదుకోవలసినటువంటి బాధ్యత ప్రభుత్వం మీద కూడా వుంది. ఈ నాడు బలహీనవర్గాలు, బడుగు వర్గాల కోసం ప్రవేశపెడుతున్నటువంటి పథకాలను విశ్వబ్రాహ్మణులను ఆదుకోడానికి కొన్ని పథకాలను రూపొందించి వారి కోసం సపరేట్‌గా ఆర్టిజాన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లాంటింది ఏర్పాటు చేస్తే వారిని ఆదుకోడానికి అవకాశం వుంటుంది. ఈ అంశం మీద తగిన చర్యలు తీసుకోవలసిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.నరసింహరావు: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు చెప్పిన విధంగా విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం ఈయొక్క వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకం ద్వారా వారికి కొన్ని చేతి వృత్తుల ద్వారా అభివృద్ధి చెందేదానికి కొన్ని నిర్దేశించడం జరుగుతుంది. తప్పనిసరిగా వారి కోసం ప్రత్యేకంగా కొన్ని పథకాలు పెట్టేదానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి):అధ్యక్షా, ధర్మవరం పట్టణంలో చేనేత కార్మికులు చాలా ఎక్కువ మంది ఉన్నారు. అక్కడ ఉన్నటువంటి వ్యాపారస్థులను , కార్మికులను ఈ బ్యాంకులు, చీట్‌ఫండ్ ఏరకంగా మోసం చేశాయో అదే రకంగానే హైద్రాబాదు, రాజమండ్రి, వైజాగ్ మిగతా చోట్లకూడా రమారమి 54 కోట్ల రూపాయాలు తీసుకొని అందరిని మోసం చేసిన వ్యాపారస్థులు ఉన్నారు. అదే విధంగా ధర్మవరం నుంచి హైద్రాబాదుకు ఆ సరుకు రవాణా సందర్భాన చాలా దొంగతనాలు జరిగాయి. అది కూడా 10 కోట్ల రూపాయలవరకు జరిగాయి. దొంగిలించిన సొమ్ము అంతా తీసుకొని ప్రక్కన ఉన్నటువంటి తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో అమ్మారు. వాటిని రికవరీ చేయడానికి మేము పోలీసు అధికారులను అప్రోచ్ అయిన వారు నిస్సహయస్థితిలో ఉన్నారు. మాకు స్పెషల్‌గా ఇద్దరు ఎస్.ఐ.లు, ఒక సి.ఐ.ని ఇస్తే ఈ కేసులు అన్నీటిని కూడా టేక్‌అప్ చేసి వారికి తగిన న్యాయం చేయగలమని చెప్పారు. దయచేసి అనంతపురం జిల్లా పోలీస్ వారికి ఇద్దరు ఎస్.ఐ.లు, ఒక సిఐని స్పెషల్‌గా అపాయింట్ చేసి ఇస్తే బయటపడే అవకాశం వుంది. దయచేసి ఆ కార్మికులను, వ్యాపారస్తులను రక్షించే దానికి ప్రభుత్వం ముందుకు వచ్చి వారిని స్పెషల్ డ్యూటీగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇది మంత్రిగారి దృష్టికి ఇంతకుముందే వచ్చింది. చాలామంది వారి దృష్టికి తీసుకొని రావడం

జరిగింది.  కాని ఇంతవరకు ఏమీ కార్యాచరణ రూపంలో రాలేదు.  కాబట్టి దయచేసి ఆ విషయమై ఆలోచన చేయాలి,  దాని మీద యాక్షన్ తీసుకోమని వారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:  అధ్యక్షా, నార్మల్‌గా   ఇటువంటి సమస్య వచ్చినప్పుడు  జిల్లా పోలీస్ ఫోర్సులోనే  టీమ్‌గా పంపిస్తావుంటారు.  దాని కోసం స్పెషల్‌గా మళ్లీ ఇక్కడ నుంచి  పోలీసు లను ఇవ్వడం అనేది సాధ్యం కాదు.  నేను ఎస్.పి.గారితో మాట్లాడుతాను మ్యాన్‌పవర్ కొద్దిగా ప్రాబ్లమ్  ఉండవచ్చు దానికోసం  అది ఎట్లా రిజాల్వు చేయాలో చేస్తాము.

శ్రీ కె.మోహన్‌రావు(పాతపట్నం):అధ్యక్షా, శ్రీకాకుళం  జిల్లాలో పాతపట్నం నియోజకవర్గంలో  హీరమండలం పంచాయితీ పరిధిలో మొన్న 23 తేదీన 100 ఇళ్లు కాలిపోయాయి,  ఇంటర్‌మీడియట్ చదువుతున్న 15 సంవత్సరంల ఆడపిల్ల చనిపోయింది. కాలిపోయిన ఇళ్లు అన్నీ  పేదలకు సంబంధించినవి  హౌసింగ్ మంత్రిగారు  ఐఏవై క్రింద ఇళ్లు మంజూరు చేయాలని  మీ ద్వారా సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను.  తప్పనిసరిగా వారికి ప్రక్కా గృహాలు నిర్మాణం చేయలాని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.రామసుబ్బారెడ్డి:అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోటు చేసుకోవడం జరిగింది.    ఆ వివరాలు తీసుకొని చర్య తీసుకోవడం జరుగుతుంది. స్థానికంగా కలెక్టరుగారు వారు చూసి నిర్ణయాలు తీసుకుంటూవుంటారు.  నేను సమాచారం తీసుకొని సాప్‌ఆన్ చేసి  చర్యలు తీసుకొనే విధంగా చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, లోకాయుక్తా,  ఉపలోకాయుక్త ఇచ్చిన ఆదేశాన్ని  స్త్రీ శిశు సంక్షేమ శాఖ  మాత్యులు వైపు నుంచి అమలు చేయకుండా  ఉన్నటువంటి విషయం .  ఉపలోకాయుక్త సంబంధించిన 2672001  ఒక ఆదేశం ఇచ్చారు.
It says, 'The competent authority is directed to implement the earlier decision of the Government regarding posting of Principals, Lecturers or other technical staff in any educational institution which is exclusively meant for women and see that there is no male candidate below 45 years of age is posted') ప్రిన్సిపాలుడా కన్నేలపాలిట కాలఎముడా?  పాలిటెక్నిక్  బాలికల ఆవేదన,  మహిళలను వేదిస్తున్న  ప్రిన్సిపాల్‌ను తొలగించండి, అపర కీచుకుడి అవతారం ఎత్తినప్రిన్సిపాల్. దుర్గాబాయిదేశముఖ్ కళాశాల విద్యార్థునులు, ఉద్యోగునుల ఆరోపణ.  వీటి అన్నీటిని చూసిన తరువాత ఉపలోకాయుక్త చలించి  ఈ ఫాక్ట్స్ అన్నీటి మీద ఒక డైరక్షన్ ఇస్తే , 6 నెలలు దాకా ఆ ఆర్డరు ఆ మంత్రిత్వశాఖకు చేరలేదు.  నేనే స్వయంగా తీసుకొనిపోయి  ఆర్డరు ఇచ్చి విషయాన్ని అంతా చెప్పి వచ్చాను.  ఏ అధ్భుత శక్తి వుందో నాకు తెలియదు కాని  ఇప్పటి దాకా ఇది అమలు జరగలేదు.  ఒంగోలులో  జరిగిన సంఘటన మనం చూశాము.  ఇంత దుర్మార్గాలు జరుగుతావుంటే  ఏ అద్భుత శక్తి అవుతుందో, ఈ అద్భుత శక్తికి కారణం ఏమిటి?  జవాబుదారి తనం, పారదర్శకత్వం అంటే ఇదేనా?  మహిళలను ఆదుకోడానికి ఉపలోకాయుక్త ఆదేశాలు పట్టించుకోకపోవడం  అంటే ఇంతకంటే  బాధ్యతారాహిత్యం ఏమి ఉంటుంది?

శ్రీమతి ఎస్.సరస్వతి:అధ్యక్షా,  వారు చెప్పిన విషయం పైన వెంటనే చర్య తీసుకుంటామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీమతి కె. విజయమ్మ(బద్వేల్): అధ్యక్షా, మా బద్వేల్ మండలంలో 7 మండలాలు ఉన్నాయి. 7 మండలాలు కలిపి ఒక ఫైర్ స్టేషన్ వున్నది.  ఒకటి, రెండు మండలాలు తప్పితే  దాదాపు అన్నీ మండలాలు కూడా 35, 40 కిలో మీటర్లు డిస్టెన్సు వున్నది. అగస్టులో కల్సిపాడు మండలంలో  షార్టు సర్క్యూట్‌వల్ల 150 ఇళ్లు కాలిపోయాయి, వారు అందరు కూడా చిన్న,చిన్న రైతులు , తోపుడు బండ్ల వాళ్లు , పోరుమామిళ్ల  మండలానికి ఫైర్‌స్టేషన్ శాంక్షన్ చేస్తే  దగ్గర, దగ్గర 4 మండలాలు ఉన్నాయి, 15,20 కిలోమీటర్ల డిస్టెన్సు వుంటుంది.  ఫైర్ స్టేషన్ శాంక్షన్ అయినది , స్థల సేకరణ జరిగి రిజష్టరు కూడా అయినది   డబ్బులు కూడా కట్టారు.  ఫైర్ ఇంజన్ శాంక్షన్ చేయించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.11.20

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: డిప్యూటి స్పీకర్ సర్, గౌరవసభ్యులు ప్రస్తావించిన ఫైర్ స్టేషన్ మంజూరుగురించి చెప్పాలంటే గత సంవత్సరం 27 ఫైర్ స్టేషన్ల మంజూరుకు ఆమోదం తెల్పటం జరిగింది. అందులో గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశం ఉన్నట్లయితే దానిని తప్పనిసరిగా మంజూరుచేస్తాము. ఈ ఫైర్‌స్టేషన్ల మంజూరు గురించి చాలా అభ్యర్థనలు వస్తున్నాయి. ఒక్క ఫైర్‌స్టేషన్ మంజూరుచేయాలంటే చాలా ఖర్చవుతుంది. రూ.45 లక్షలు ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చులు, రూ.20 లక్షలు రెగ్యులర్ మెయింటెనెన్స్ కొరకు కావలసి ఉంటుంది. చాలా అభ్యర్థనలు వస్తున్నాయి కాబట్టి మనయొక్క ఫైనాన్షియల్ పొజిషన్ కూడా చూసుకుని వాటిని మంజూరుచేయటం జరుగుతున్నది.

MR. DEPUTY SPEAKER: Now, non-official Resolution.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. సర్, నేను దాదాపు సంవత్సరంనర క్రితం రైట్ ఫర్ ఇన్ఫర్మేషన్ అనే ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టటం జరిగింది. దానిని గవర్నర్‌గారి ఆమోదంకోసం పంపించారని తెలిసింది. అది ఏమయినదో ఇంతవరకు తెలియదు. మంత్రి గారు మొన్న బడ్జెట్ స్పీచ్‌లో కూడా ప్రభుత్వంలో అవినీతిని పారద్రోలటం కోసం, పారదర్శకత పాటించటం కోసం ఈ రైట్ ఫర్ ఇన్ఫర్మేషన్ బిల్లును తీసుకువస్తామని మంత్రిగారు చెప్పారు. కాని గతంలో నేనే ఆ బిల్లును ప్రవేశపెట్టటం జరిగింది. నేను ప్రవేశపెట్టిన బిల్లులో వారికి ఏవైనా అభ్యంతరాలు ఉన్నాయా లేకపోతే క్లాజులు మార్చాలా తెలియచేయాలని కోరుతున్నాను. ఈ బిల్లు ఇంట్రడ్యూస్ అయి దాదాపు సంవత్సరంనర అయినప్పటికీ ఇప్పటివరకు వెలుగు చూడలేదు. ప్రైవేటు మెంబరుగా ఆ బిల్లు ప్రవేశపెట్టే హక్కు నాకుంది కాబట్టి నేను దానిని సభలో ప్రవేశపెట్టటం జరిగింది. దానిగురించి ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోలేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే తొందరగా ఆ బిల్లు విషయంలో తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, వారు ప్రవేశపెట్టిన బిల్లు గవర్నర్‌గారి ఆమోదం కొరకు పంపించటం జరిగింది. We are yet to receive it from the Governor. ఆ ప్రయివెట్ బిల్లు సభముందు డిస్కషన్‌కు వచ్చినప్పుడు గవర్నమెంట్ వ్యూస్ ఏమిటో చెబుతాము. I am once again submitting to the House that there is a Cabinet Sub Committee on Right to information Bill. We are holding a meeting and we are going to place that Bill. Draft is being ready. It will be introduced on the Floor of the House, most probably in the next Session. Government is committed to it. We have been getting information from all sources and we are studying the entire thing because it has got some consequences. ఇంకా ఏదైనా బెస్ట్ మెథడ్ ఏదైనా ఉంటే అది తీసుకురావడానికి కూడా ఆలోచిస్తున్నాము. We will not go back. ఎలాగూ ప్రభుత్వమే ఆ బిల్లును ప్రవేశపెట్టటానికి ముందుకు వస్తుంది కాబట్టి మైసూరారెడ్డిగారు బిల్లును విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: స్పీకర్ సర్, ప్రభుత్వమే బిల్లు తీసుకురావడానికి ముందుకొస్తుందంటే నాకు అభ్యంతరం లేదు. కాని నేను ప్రవేశపెట్టిన బిల్లుపై వారికి అభ్యంతరాలు ఏమిటో చెప్పమనండి. గవర్నమెంటు బిల్లు ఇంకా ప్రవేశపెట్టలేదు కదా? పైగా నా బిల్లు శాసనసభలోఆల్‌రెడీ ఇంట్రడ్యూస్ అయినది. ప్రైవేటు మెంబర్‌గా బిల్లు ఇంట్రడ్యూస్ చేయటానికి నాకు హక్కు ఉంది. ఆర్థిక మంత్రిగారు శాసనసభా వ్యవహారాల మంత్రిగారు కూడా. నేను ప్రవేశపెట్టిన బిల్లు ఇంకా వారు సరిగా చూడనట్లు ఉంది.అవన్నీ చూడకుండానే విత్‌డ్రా చేసుకొమ్మంటే అది ఎంతవరకు సబబు? కాబట్టి దానిపైన ఏమైనా అభ్యంతరాలుంటే చెప్పమనండి. మీరు ప్రవేశపెట్టబోయే బిల్లుకంటే నా బిల్లు బాగుంటే దానిని ప్రవేశపెట్టటానికి ఏమి అభ్యంతరం?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, గవర్నమెంటు డ్రాఫ్టు బిల్లు తయారు చేసింది. మైసూరారెడ్డి గారి బిల్లును కూడా ఎగ్జామిన్ చేస్తున్నాము. We are very categorically telling.

## అనధికార తీర్మానాలు

## 1. పాఠశాలలో ప్రవేశాలు, నియామకాలు మున్నగు వాటికి ఆవశ్యకమైన పత్రాలన్నింటిలోను అభ్యర్థి పేరుతోపాటు తల్లి పేరును, తండ్రి పేరును పేర్కొనటం తప్పనిసరిచేస్తూ శాసనము తెచ్చుట గురించి

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ''పాఠశాలలో ప్రవేశాలు, నియామకాలు మున్నగువాటికి ఆవశ్యకమైన పత్రాలన్నింటిలోనూ విద్యార్థి పేరుతోపాటు తల్లిపేరు, తండ్రిపేర్లు పేర్కొనుట తప్పనిసరిచేస్తూ ఒక శాసనము తెచ్చుటకై తక్షణ చర్యలు గైకొనవలసినదిగా ప్రభుత్వానికి ఈ సభ సిఫారసు చేస్తున్నది'' అనే రిజల్యూషన్‌ను నేను మూవ్‌చేస్తున్నాను.

Mr. DEPUTY SPEAKER: Motion moved.

Sri P.Ashok Gajapathi Raju: Sir, are we going for discussion right now? Because, I want to make a request. it is a very interesting concept.

Mr. DEPUTY SPEAKER: Yes.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఈరోజు మనదేశంలోనేకాదు యావత్ ప్రపంచంలో మహిళలకు సమాన హక్కులు కల్పించాలనే విషయం అనేకసార్లు చర్చించటం జరిగింది. వారికి సమాన హక్కులు కల్పిస్తూ చట్టాలు కూడా చేయటం కూడా జరిగింది. ఆ చట్టాల ద్వారా భౌతికమైన సమాన హక్కులు, మానసికమైన సమాన హక్కులు కల్పించవలసిన అవసరం ఉన్నది. ఇప్పటివరకు చేసిన చట్టాలలో భౌతికమైన సమాన హక్కులు కల్పించినా వారి స్థాయి పురుషుల స్థాయితో సమానం కాలేదు. అందుకే దానిని సమానం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈరోజు కొన్నిచోట్ల డెత్ సర్టిఫికెట్ అడిగితే ఫాదర్ పేరులేకుండానే ఇస్తున్న సంఘటనలు ఉన్నాయి. అదేమని అడిగితే ఏదో సాకు చెబుతున్నారు. కాని దానివలన లీగల్ కాంప్లికేషన్స్ రావటం జరుగుతోంది. ఎన్.టి. రామారావుగారు ఉన్నప్పుడు మహిళలకు సమాన హక్కులు కల్పించాలన్న ఉద్దేశ్యంతో పట్టాలు ఇచ్చినప్పుడు, రేషన్ కార్డులు ఇచ్చేప్పుడు, గ్యాస్ కనెక్షన్స్ మొదలగునవి ఇచ్చినప్పుడు విధిగా మహిళల పేర్లు వాటిలో వ్రాయడం జరిగింది. వాస్తవంగా చూస్తే పిల్లవాడికి తండ్రి ఎవరన్నది తల్లి చెబితేనే తెలుస్తుంది. కాని పిల్లవాడికి సంబంధించి ప్రతిచోట తండ్రిపేరు మాత్రమే వ్రాయటం జరుగుతోంది. అది సరైనది కాదు. ఆవిధంగా చేయటంవల్ల మహిళలకు సరైన హోదా కల్పించినవారము కాదు. మన పురాణాలు చూసినట్లయితే దేవతల పేర్లకు సంబంధించి ముందుగా స్త్రీ పేరునే ఉచ్చరించటం జరుగుతోంది. ఉదాహరణకు పార్వతీపరమేశ్వరులు, సీతారాములు, లక్ష్మీనారాయణలుగా పేర్కొనటం జరుగుతోంది. ఈరకంగా మన హిందూ సాంప్రదాయంలో స్త్రీని గౌరవించే ఆచారం అనాదిగా వస్తున్నది. బ్రిటీష్‌వారి హయాంలో మనం బానిసత్వం నీడన మ్రగ్గినప్పుడు మన కుటుంబ వ్యవస్థను వారు దెబ్బతీయటం జరిగింది. ఈరోజున ప్రపంచంలోని ఏ దేశంలో చూసినా ఫ్యామిలి కల్చర్ అనేది మన దేశంలో ఉన్నంత పటిష్టంగా ఎక్కడా లేదు. మన దేశంయొక్క కుటుంబ వ్యవస్థను పరిశీలించటానికి ప్రపంచంలోని అనేక దేశాలవారు మన దేశాన్ని సందర్శించి మెచ్చుకోవటం మనందరికీ తెలిసిందే.

ఉ.11.30

భౌతిక సుఖాలకొరకు అగ్రరాజ్యాలలో ఉండే కుటుంబాలవారు మనవద్దకు వచ్చి మన కుటుంబ వ్యవస్థను ఆదర్శంగా తీసుకుంటుంటే మనం మాత్రం మనకు అనాదిగా వస్తున్న స్త్రీ పేరును కూడా ఉపయోగించకుండా అప్లికేషన్ ఫామ్‌లోనుండి తీసివేయటమనేది సరైనది కాదు. లాయర్స్ కలెక్షన్ అనే పేరుతో వారు తయారుచేసిన రిపోర్ట్, మహిళా కమిషన్ రిపోర్ట్‌ను పరిశీలిస్తే

ఆస్తిని లేదా కుటుంబంలో ఉండే భార్యాభర్తలిద్దరూ కలిసి వినియోగిస్తు న్నటువంటి విలువైన వస్తువులు కూడా అమ్మేటప్పుడు స్త్రీయొక్క అంగీకారం తీసుకోవాలని సూచించటం జరిగింది. స్త్రీ గౌరవం అనేది బై ప్రాక్టీస్ రావాలేగానే మరొక విధంగా కాదు. అప్లికేషన్‌లో ఆటోమాటిక్‌గా తల్లిపేరు వ్రాసే పద్ధతి ఉండాలి. ప్రతిచోట తల్లిపేరు, తండ్రిపేరు ఉచ్చరించటం జరుగుతోంది, ఆరకంగా చెప్పటం జరుగుతోంది. ప్రతి ప్లేస్‌లో స్త్రీ పేరును ఉచ్చరించాలని, ఆ రకమైన ఆచారం రావాలని, పురుషాధిక్యత ఉన్న ఈ సమాజంలో తల్లిపేరు కూడా తండ్రిపేరుతో సమానంగా ఉండాలన్నదే ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యం. కొన్ని ప్లేసెస్‌లో తండ్రి ఒకరే ఉండి అతనికి ఇద్దరు భార్యలు ఉన్నప్పుడు వారికి పుట్టినటువంటి సంతానానికి లీగల్ కాంప్లికేషన్స్ వస్తున్నాయి. కొన్ని ప్లేసెస్‌లో భర్త ఉన్నటువంటి సందర్భాలలో తండ్రి పేరు చెప్పేప్పుడు చాలా ఇబ్బందులు వస్తున్నాయి. ఆ రకమైన ఇబ్బందులు పోవాలంటే తల్లిపేరు కంపల్సరీగా వ్రాయవలసిన అవసరం ఉన్నది. కొన్నిసార్లు తండ్రి ఎవరో తెలియక దేవుని పేరో, ఆ ఊరిలో ఉన్నటువంటి వారి పేరో పెట్టటం, దానివల్ల ఆ కుటుంబాలకు లీగల్ కాంప్లికేషన్స్ రావటం జరుగుతోంది.

మనం కులరహితమైన సమాజం రావాలని చెబుతున్నప్పటికి ఈరోజు మనం అప్లికేషన్ ఫామ్స్‌లో అనేక సందర్భములలో కులం పేరు వ్రాస్తున్నాము. మనకు వరల్డ్ వైడ్ కన్వెన్షన్స్ కూడా కొన్ని ఉన్నాయి. మే నెల 7, 8, 9 తారీఖులలో అమెరికాలో ఛైల్డ్ రైట్స్ కన్వెన్షన్‌ను యు.ఎన్.ఓ. ఆర్గనైజ్ చేస్తుంది. దానికి మన ప్రభుత్వం కూడా వెళుతుంది. ఎవరైనా ఒకరుంటే వారిని రికగ్నైజ్ చేయాలనే సింగిల్ పేరెంట్ కాన్‌సెప్ట్‌ను మూవ్ చేస్తున్నారు. దాని విషయంలో మన అభిప్రాయం కూడా ఇవ్వాలి. స్త్రీయొక్క పేరును ఇన్‌క్లూడ్ చేసే దానిని మన ప్రభుత్వం ప్రతిపాదించాలని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఛైల్డ్ ప్రొటెక్షన్ రైట్స్‌లో ఈ పేరు చాలా ఇంపార్టెంట్. చిన్నప్పుడు పెట్టే పేర్ల విషయంలో పెద్ద అయిన తరువాత లీగల్ కాంప్లికేషన్స్ రాకుండా ఉండాలంటే, ఛైల్డ్ రైట్స్ ప్రాపర్‌గా కావాలంటే తల్లిపేరు, తండ్రిపేరు కంపల్సరీగా వ్రాయవలసిన అవసరం ఉన్నది. దీనిని ప్రభుత్వం గుర్తించి ఈ బిల్లును వెంటనే హౌస్ యాక్సెప్ట్‌చేసి స్త్రీలకు సరైన హోదా కల్పించాలని, ఈ సభలోని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని యాక్సెప్ట్ చేయాలని కోరుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, it is a very interesting concept. ఈ కాన్‌సెప్ట్ సభ దృష్టికి తీసుకువచ్చేప్పుడే ఇంద్రసేనారెడ్డిగారు కొన్ని కాంప్లికేషన్స్ ఆయనకు ఆయనే చెప్పటం జరిగింది. ఆయన చెప్పిన ప్రకారం there is no second opinion as far as the family values are concerned and child rights are concerned. ఇలాంటి అంశాలపై ఎవరికీ బేధాభిప్రాయాలు ఉండవు. కాని ప్రొసీజర్ యాంగిల్‌లో, లీగల్ యాంగిల్‌లో కొన్ని ఉంటాయి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టాలు కొన్ని ఉన్నాయి, స్టేట్‌గవర్నమెంట్ చట్టాలు కొన్ని ఉన్నాయి. అలాగే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రెగ్యులేషన్స్, స్టేట్ గవర్నమెంట్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. కాంప్లికేషన్స్ తగ్గాలిగాని పెరగకూడదు. కనుక all these we can examine. అందుచే ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోమని, ఇది మేము ఎగ్జామిన్ చేస్తామని తమరిద్వారా గౌరవసభ్యులను నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. అది చేస్తే బాగుంటుంది. We will definitely get all these aspects examined.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, అన్నీ యాక్సెప్ట్ చేస్తూనే ...........

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు: అన్నీ కాదు, కొన్ని మాత్రమే.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఏవి యాక్సెప్ట్ చేయరో చెప్పండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు: మీరు మాట్లాడుతూ male oriented society అన్నారు, that is the bad thing. సింగిల్ పేరెంట్ కాన్‌సెప్ట్ అన్నారు. I don't think that single parent concept should be brought into the light.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: వరల్డ్ వైడ్‌గా రేపు కన్వెన్షన్ జరగబోతుంది. దాంట్లో మన అభిప్రాయాలు చెప్పాలని అన్నాను. కేంద్రంలోని మా ప్రభుత్వం దానికి యాక్సెప్ట్ చేయలేదు. దాని విషయంలో మీరు మాట్లాడాలని చెప్పాము.

శ్రీ పి. అశోకగజపతిరాజు: తల్లిపేరు కూడా అప్లికేషన్ ఫామ్‌లో రావాలనేదానికి నేను వ్యతిరేకం కాదు. Indivdidually I am not against to mother's name coming into the forms. But there are certain acts. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, స్టేట్ గవర్నమెంట్ యాక్ట్స్ చాలా ఉన్నాయి. చాలా ఫామ్స్ ఉన్నాయి. అడ్మిషన్ ఫామ్స్ మొదలైనవి చాలా ఉన్నాయి.
We will examine them.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: దీని విషయంలో మీరు రిజల్యూషన్ చేస్తారా? చట్టం తీసుకువస్తారా? ఎప్పుడు తీసుకువస్తారు? మీరు ఏదైతే ఛేంజస్ అంటున్నారో ఆ ఛేంజెస్ చేసి చెప్పండి. కనీసం ఫామ్స్‌లోనైనా కేవలం పేరును ఇన్‌క్లూడ్ చేయండి అని చెప్పాము. దానికి మీరు 'నో' అనలేదు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: We have to examine the whole gamut of of all these things and there are a lot of consequences. It is not a simple issue. We will get it examined and come back. We will definitely take appropriate action wherever required.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఈ అసెంబ్లీలో తెస్తారా? వచ్చే అసెంబ్లీలో తెస్తారా? ఒక సంవత్సరం తరువాత తెస్తారా? లేకపోతే మన లైఫ్ పీరియడ్‌లోనైనా తేగలమా చెప్పండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు: గౌరవసభ్యులకు ఒక హక్కు ఉన్నది. They can speculate, but as a Minister in the Cabinet, I cannot speculate. That is my problem.

## 2. గ్రామీణ హస్తకళలు, చేతివృత్తులవారి జీవనాధారానికి ప్యాకేజీని సూచించుటకు నిపుణుల కమిటీని నియమించుట గురించి

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈక్రింది తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

''గ్రామీణ హస్త కళలు, చేతివృత్తుల క్షీణతకుగల కారణాలను కనుగొనుటకు, వారి వృత్తులు జీవనాధారమును కల్పించేవిధంగా తగిన ప్యాకేజీని సూచించుటకు నిపుణుల కమిటీని నియమించుటకు తక్షణ చర్యలను తీసుకొనవలసినదిగా ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

MR. DEPUTY SPEAKER: Motion moved. Now discussions.
ఉ 11.40

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఆంధ్రదేశంలో వున్నటువంటి ఏడున్నర కోట్ల మందిలో రెండు కోట్ల మంది వివిధ రకాల చేతి వృత్తుల మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. నేత కార్మికులు, గీత కార్మికులు, గొర్రెల పెంపకందారులు, రజక వృత్తి వారు, క్షౌర వృత్తి వారు, మత్స్యకారులు, కుమ్మరి, కమ్మరి, కంసాలి, వడ్రంగి, దర్జీ, రాయిపని వారు, మట్టిపని వారు, గాండ్ల వృత్తి వారు ఈవిధంగా వివిధ వృత్తుల మీద ఆధారపడి బతుకున్నారు. వీళ్లకు సంబంధించినంత వరకు కేవలం వారి వృత్తి మీదనే ఆధారపడి జీవనాన్ని

కొనసాగిస్తున్నారు. అయితే రోజురోజుకు ఈ వృత్తులు హరించిపోతున్నాయి. ఈ వృత్తుల్లో వున్న వారు వేరు వేరు పనుల మీద నిమగ్నమై బతుకులు వెళ్లదీస్తున్నారు. తగినటు వంటి పరిస్థితులు లేక నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ ఆత్మహత్యలకు కారణాలను పరిశీలించి వారికి తగిన విధంగా ఒక ప్యాకేజీని ప్రకటించవలసిన అవసరం వుంది. అదే రకంగా గీత కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలను నిన్న సభ దృష్టికి తీసుకొచ్చాను. ప్రత్యేకించి గీత కార్మికులకు సంవత్సరంలో ఆరు మాసాలు మాత్రమే పని వుంటుంది. ఈ ఆరు మాసాలు కల్లు గీసుకుని బతికినా, మిగతా ఆరు మాసాలు మాత్రం ఏరకమైన పనులు వుండవు, ఆ ఆరు మాసాలు వారికి ఎటువంటి జీవనాధారం వుండదు. అందుకుని వారికి ఏదైనా ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించే విధంగా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

గొర్రెల పెంపకందార్ల గురించి ఈరోజే చర్చించాం . ప్రభుత్వం వారు మాటలు చెబుతున్నారు తప్ప పనులు చేయడం లేదు. మాంసం ను పెంచాలని ఒక వైపు ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. కాని వృత్తిని మాత్రం పోగొడుతోంది. ఈ వృత్తి వారికి సరైన ఆర్థిక సహాయం చేయడంలో, గొర్రెలకు సంబంధించిన వైద్యం తదితర విషయాలలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం లేదు. రజకులకు సంబంధించి వాళ్లు తమ వృత్తి మీదనే ఆధారపడి బతుకుతున్నారు. వారి కనీస అవసరాలు తీర్చలేని పరిస్థితుల్లో, వారిని ఆదుకునే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు. వారికి దోబీ ఘాట్స్, ఇతర అవసరమైన ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఇక క్షౌర వృత్తి అయితే అది దాదాపు హరించిపోతున్నది. పెద్దలు పెట్టిన బ్యూటీ పార్లర్స్‌కు ఆ పని అప్పగించబడుతోంది. మత్స్యకారుల పరిస్థితి కూడా అలాగే వుంది. కుమ్మరి వాళ్లకైతే సంవత్సరంలో ఒక నెల మాత్రమే పని వుంటుంది, తర్వాత వుండదు. ఆ నెల కాలంలో వాళ్లు తయారుచేసిన మట్టి కుండలను కొనుగోలు చేసే వారు కూడా ఈనాడు లేరు. వడ్రింగి, మట్టి పనులు చేసే వారి పరిస్థితి కూడా అలాగే వుంది. చేతి వృత్తుల వారికి ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించడం కోసం ప్రభుత్వం పాజిటివ్‌గా వ్యవహరించవలసిన అవసరం వుంది. అప్పుడు మాత్రమే మనం అనుకుంటున్నటువంటి ''స్వర్ణాంధ్ర'' వీలవుతుంది. మనం రోజూ అనుకుంటున్నటువంటి అక్షరాస్యత పెరగాలంటే ఈ వృత్తుల వారిని ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేయాలి. ప్రత్యేకించి వారిజీవన ప్రమాణాలను పెంచడం ద్వారా, అన్ని రకాలు వారికి సహాయం చేయడం వల్ల వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది. పారిశ్రామిక వినియోగం పెరుగుతుంది, అందువల్ల పరిశ్రమలు పెరిగి ఉపాధి అవకాశాలు మెరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ''ఆదరణ'' పథకం క్రింద కేవలం నామమాత్రంగా ఈ వృత్తుల వారికి సహాయం చేశారు. మొత్తం రెండు కోట్ల మందిలో పది లక్షల మందికి సహాయం చేశామంటున్నారు. కాని ఇన్ని రకాల వృత్తులకు చెందిన అయిదున్నర లక్షల మందికే మీరు సహాయం చేశారు. వారికి ఆదునిక పనిముట్టు ఇచ్చామని చెబుతున్నారు, కాని అవి వారికి ఉపయోగపడడం లేదు. మూడున్నర లక్షల సైకిళ్లు ఇచ్చారు, కాని ఆ సైకిళ్ల వల్ల ఉపయోగం జరిగింది ఏమీ లేదు. ప్రత్యేకించి కొంతమందికి బ్యాంకుల ద్వారా అప్పులు ఇప్పించామని చెబుతున్నారు. ఉదాహరణకు శ్రీకాకుళం జిల్లాలో 6450 దరఖాస్తులు వస్తే అందులో 1157 దరఖాస్తులను పరిశీలిస్తే కేవలం 36 యూనిట్లకు మాత్రమే మీరు శాంక్షన్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. ఈ వృత్తులన్నింటి మీద ఆధారపడి బతుకున్న వాళ్లందరూ కూడా సాధారణ జీవన స్రవంతిలోకి రావాలంటే, వారి జీవన ప్రమాణాలు పెంచాలంటే, వారికి తగిన విధంగా ఒక ప్యాకేజీని ప్రకటించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈనాడు ఈ వృత్తులన్నీ కూడా కునారిల్లిపోతున్నాయి, హరించిపోతున్నాయి. దీనికి సంబంధించి ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో ముందుకు రావాలి. మనం అనుకున్నటువంటి నిజమైన ''స్వర్ణాంధ్ర'' రావాలంటే తప్పకుండా ఈ వృత్తుల వారికి సంబంధించి ఒక ప్యాకేజీని ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. . విద్యాధరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు మూవ్ చేసిన రెజల్యూషన్‌ను చూసినట్లయితే, Rural Handicrafts and Artisans Profession మీద. అయితే వారు దేన్ని గురించి మాట్లాడారో మీకు తెలుసు. ప్రభుత్వం ఈ హస్త కళలకు సంబంధించి తగు చర్యలు తీసుకుని, వాటిపై ఆధారపడిన వారికి శిక్షణ కూడా ఇప్పిస్తోంది. వారికి ఎగ్జిబిషన్స్ ద్వారా మార్కెటింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వారికి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇస్తోంది. గౌరవ సభ్యులు చేతి వృత్తులనే పేరుతో

మాట్లాడుతూ కుల వృత్తుల గురించి మాట్లాడారు. కులాలు వుండకూడదని అంటూనే మంగళి వారి వృత్తి గురించి మాట్లాడారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా, బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు, చేతి వృత్తుల మీద ఆధారపడిన వారికి పెద్ద ఎత్తున సహాయం చేయాలని, సుమారు అయిదు లక్షల పైచిలుకు మందికి పనిముట్లు ఇవ్వడం గాని, భవిష్యత్తులో వారికి ఆర్థిక సహాయం చేయాలని ఒక ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళుతున్నాం . అంతేగాకుండా మత్స్యకారులకు కూడా ఈనాడు ఆర్థిక సహాయం చేస్తున్నామనే విషయం వారికి తెలుసు . గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ఆర్టిజన్స్‌కు, హస్తకళల వారికి, చేతి వృత్తుల మీద ఆధారపడిన వారికి ముందు చూపుతో పెద్ద ఎత్తున సహాయం చేసే కార్యక్రమాలలో ఈ ప్రభుత్వం నిమగ్నమై వుంది. వీరందరికీ ఆర్థిక సహాయం అందించబడింది, భవిష్యత్తులో కూడా అందించబడుతుంది, ఈ విషయం గౌరవ సభ్యులు నరసింహయ్య గారికి బాగా తెలుసు. గతంలో వున్న ప్రభుత్వాలు కేవలం సంఘాలను మాత్రమే ఏర్పాటు చేశాయి గాని ఎటువంటి ఆర్థిక సహాయం చేయలేదు. కాని ఈనాడు ఈ ప్రభుత్వం ఆర్థికపరమైన రిలీజెస్‌తో ముందుకు పోతున్న విషయం వారికి తెలుసు. ఎక్స్‌పర్ట్స్ కమిటీ అవసరం లేదు. ప్యాకేజీ గురించి స్పష్టంగా చెప్పడం జరిగింది. దాన్ని భవిష్యత్తులో కూడా అమలు చేస్తామని తెలియజేస్తూ, గౌరవ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, అధ్యక్షా, గ్రామీణ హస్త కళలంటే మీకు బాగా తెలుసు . యక్ష గానాలు, భాగవతం గాని పురాణాలు గాని ఏవీ కూడా కనబడకుండా పోతున్నాయి. మిగతా హస్తకళల గురించి ఏపాటి చర్యలు తీసుకున్నారో మీకు తెలుసు . కాబట్టి ఈ చేతి వృత్తులు, ఇతర వృత్తుల మీద ఆధారపడిన వారి పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకరావాలని, వారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం వుంది కాబట్టి తగిన రూపంలో నేను రెజల్యూషన్ మూవ్ చేశాను. నేను చేతి వృత్తుల గురించే చెప్పాను కాని కుల వృత్తుల గురించి చెప్పలేదు. వాటి గురించి చెప్పను కూడా. ఈ వృత్తుల మీద ఆధారపడిన వారి గురించి ధర్మ శాస్త్రాలలో చెప్పబడింది, వృత్తులను బట్టే కులాల విషయం వస్తోంది. కులాల గురించి అసలే చెప్పను. ఈనాడు చేతి వృత్తులు హరించిపోతున్నాయి, ఆ వృత్తుల వారు చిన్నచిన్న బండ్లను నెట్టుకుంటూ, సంబంధం లేని పనులు చేసుకుని బతుకున్నారు. పరిస్థితులు సరిగా లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి ఒక నిపుణుల కమిటీ వేసి, పరిస్థితులను అధ్యయనం చేసి ఒక ప్యాకేజీ ప్రకటించవలసిన అవసరం ఎంతైనా వుంది. దాని గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.
ఉ. 11.50

శ్రీ కె. విద్యాధర రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలుసు . ఉదాహరణకు చేనేత కార్మికులకు ఇటీవల పెద్ద ఎత్తున సహాయం చేసి, ఒక కేబినెట్ సబ్ కమిటీని వేసి వారి సమస్యల మీద ఎప్పటికపుడు స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరిగింది. పవర్‌లూమ్స్‌కు యాభై శాతం సబ్సిడీ ఇవ్వడం జరిగింది. నల్గొండ జిల్లాలోని పోచంపల్లి చుట్టుప్రక్కల గ్రామాలలో పవర్ ప్రాబ్లం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఫైనాన్షియల్ రిలీజెస్ ఇచ్చాం . హౌస్ కమ్ వర్క్‌షాప్స్ శాంక్షన్ చేస్తున్నాం . రేషన్‌కు సంబంధించి తెల్లకార్డులు ఇస్తున్నాం, ఆర్థికపరమైన సహాయం చేస్తున్నాం . ''ఆదరణ'' స్కీమును ఏర్పాటు చేసి అవసరమైన సహాయాన్ని అందించడం జరుగుతోంది. This is not a one day package. The Government has already decided to come with a package to the artisans especially those who depend upon... చేతి వృత్తులు, కుల వృత్తుల మీద ఆధారపడిన వారికి ఆర్థిక సహాయం చేయడం, వెనుకబడిన తరగతుల వారికి కూడా ఆర్థిక సహాయం చేయాలని పెద్ద ఎత్తున కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం చేపట్టింది. అని వారికి కూడా తెలుసు . ఆర్థిక సహాయం, శిక్షణ ఇప్పిస్తున్నాం, ఆపద వచ్చినపుడు వెంటనే ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకుంటోంది కాబట్టి దయచేసి గౌరవ సభ్యులు తాము ప్రవేశపెట్టిన రెజల్యూషన్‌ను విత్‌డ్రా చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకుంటే the Government is seized of the subject and has already taken necessary action on it.

**-ప్రకటన**

DEPUTY SPEAKER: I am to announce to the House that the Cricket Match between the Members of A.P.Legislative Assembly XI vs. Press XI will be held at 5.00 p.m. on Friday, the 22nd March, 2002 at Lal Bahadur Stadium.

All the Members are therefore requested to be present an hour before the commencement of the match at Lal Bahadur Stadium and press is also requested to participate in the match.

## వరల్డ్ వాటర్ డే సందర్భంగా ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్
## రాష్ట్రంలో జల పరిరక్షణకు నీరు-మీరుతో సహా ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈరోజు ప్రపంచం మొత్తం వరల్డ్ వాటర్ డే ను సెలబ్రేట్ చేసుకుంటోంది. నీటి యొక్క ప్రాముఖ్యతను ప్రపంచ మొత్తానికి చెప్పడం కోసం, ఈ నీటిని సరిగా వినియోగించుకోకపోతే రాబోయే రోజుల్లో ఏవిధమైన సమస్యలు వస్తాయో, వాటిని ప్రజల దృష్టికి తీసుకొచ్చి, ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకరావాలనే ఉద్దేశ్యంతో, ప్రతి సంవత్సరం మార్చి 22 ను వరల్డ్ వాటర్ డే ను సెలబ్రేట్ చేసుకోవాలని యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 22, 1992లో ఒక రెజల్యూషన్‌ను పాస్ చేయడం జరిగింది.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డిః ముఖ్యమంత్రిగారూ బ్రీఫ్‌గా చెప్పండి, ముందు స్టేట్‌మెంటు చదివిన తర్వాత చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను బ్రీఫ్‌గానే చెబుతున్నాను. ప్రతిసారీ ఈవిధంగానే చెబుతున్నాను. There is a tradition. దాని ప్రకారమే చెబుతున్నాను గాని మరొకటి కాదు. మీ భయమేమంటే, ఏదైనా ఒక మంచి కార్యక్రమం గురించి ఒక అయిదు నిముషాల చెబితే, ప్రజలకు ఎక్కడ మంచి మెస్సేజ్ పోతుందోనని మీరు భయపడుతున్నారు. ఈ అసెంబ్లీలో మీరు ఎన్ని గంటల పాటు కార్యక్రమాలను స్టాల్ చేస్తున్నారో ప్రజలు వాచ్ చేస్తున్నారు. ఎంతో ముఖ్యమైన వాటర్ మీద వినడానికి ఒక అర గంట కాన్‌సంట్రేట్ చేయడం మీవల్ల కావడం లేదు. కనీసం మంచి మాటలు కూడా వినే ఓపిక లేక, చెవులు మూసుకునే పరిస్థితుల్లో వున్నారు. గంటల తరబడి వెల్‌లో కూర్చుంటారు, మీరు ఎవ్వరినీ పని చేయనీయరు. రాజశేఖర్ రెడ్డిగారైతే అక్కడ కూర్చుని పోనీ, పోనీ అంటున్నారు. ఆయనకు అవసరమైతే రండి, రండి పోడియం వద్దకు అని అంటారు కాని ఈ ఇష్యూలో అలాంటి అవసరమేమీ లేదు . దయచేసి పాజిటివ్‌గా ఆలోచించండి, ఏదైనా చెప్పదలుచుకుంటే మేము చెప్పిన తర్వాత చెప్పండి. నేను సాంప్రదాయం ప్రకారమే మెయిన్ పాయింట్స్‌ను హైలైట్ చేసి చెబుతున్నానే కాని మరొకటి కాదు. వాటర్ చాలా ముఖ్యమైనది, మేజర్ ఇన్‌పుట్ క్రింద డెవలప్‌మెంట్ ప్రాసెస్ కు ఉపయోగపడుతుంది. అదే మాదిరిగా Sustainable development and eradication of poverty అన్నవి ఈ వాటర్‌తో ముడిపడి వున్నాయి. ప్రపంచమంతా ఈ కార్యక్రమాన్ని సెలబ్రేట్ చేసుకున్నపుడు, ప్రతి సంవత్సరం ఒక్కొక్క ఇంటర్నేషనల్ ఏజన్సీ ఈ సెలబ్రేషన్‌ను నిర్వహించడం జరుగుతోంది. ఈ సంవత్సరం International Automic Energy అనే ఏజన్సీ Water for development అనే ఇష్యూను తీసుకుని ప్రపంచం మొత్తం మీద దీన్ని హైలైట్ చేస్తున్నారు. అదే విధంగా 2003 వ సంవత్సరంలో జపానులోని కియోటో లో Third World Water Form పెట్టి దీన్ని డెవలప్ చేస్తూ poverty and water scarcity ఏవిధంగా రిలేటెడ్ గా వున్నాయో ప్రపంచం మొత్తానికి చెబుతున్నారు. 1994 తర్వాత డిఫరెంట్ సబ్జెక్ట్స్ ను తీసుకోవడం జరిగింది – Caring for our water, Resources are everybody's business, In 1995, Women and Development, in 1996, Water for Thirsty Cities, in 1997, the World Water, is there enough, in 1998, Ground Water, Invisible Resources, in 1999, Everyone lives downstream, in 2000, Water for 21st Century, in 2001, Water for Health and in the year 2002 Water for Development. ఈవిధంగా డిఫరెంట్ ఏజన్సీలు తీసుకుని ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈరోజు Dirctor General of UNESCO గారు World Water Day celebration లో

ఇచ్చిన మెస్సేజ్ ఒకసారి చూస్తే, The looming water crisis is one of the most critical challenges facing the world today. Global demand for this precious resource has increased more than sixfold over the past century compared to threefold increase in world population. Without better water management, water resources and related eco systems, 2/3rds of humanity will suffer from severe or moderate shortages by the year 2002 -25. అంటే రాబోవు 25 సంవత్సరాలలో 2/3 పాప్యులేషన్ ఈ వాటర్ స్కేర్సిటీతో బాధపడే పరిస్థితి వస్తుంది. దీన్ని దృష్టిలో వుంచుకుని నీరు–మీరు కార్యక్రమాని స్టార్ట్ చేశాం . వాటర్‌కు డిమాండు పెరుగుతోంది, ఈ క్రైసిస్‌ను ఏవిధంగా ఎదుర్కోవాలి, బెటర్ వాటర్ మేనేజ్ మెంటు ద్వారా, వాటర్ రిసోర్సెస్‌ను ఒక ప్రీసియస్ రిసోర్స్‌గా తీసుకుని ఏవిధంగా ముందుకు పోవాలి, అదే విధంగా ఈ ఎకనామిక్ డెవలప్‌మెంట్ కోసం, అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి ఏవిధంగా చర్యలు తీసుకోవాలి, ఈ రిసోర్సెస్‌ను ఏవిధంగా ఉపయోగించుకోవాలి, డీగ్రేడ్ అవుతున్న, వేస్ట్‌ల్యాండుగా అవుతున్న దాన్ని ఆవిధంగా పోనీయకుండా మళ్లీ ప్లాన్ చేసి ఈ ల్యాండును డెవలప్ చేయాలనే విషయాలపై కాన్‌సంట్రేట్ చేయడం జరిగింది.

ఈరోజు రాష్ట్రంలో వున్న మొత్తం 275 లక్షల హెక్టార్లలో 115 లక్షల హెక్టార్లు అంటే 42శాతం వేస్ట్‌లాండ్ మరియు డీగ్రేడెడ్ ల్యాండు వుంది. రాష్ట్రంలో 8631 టిఎంసి ల నీరు రెయిన్‌ఫాల్ వల్ల వస్తోంది. అందులో 3539టిఎంసిల నీరు అంటే 41శాతం వరకు ఆవిరై పోతోంది. 3453 టిఎంసిల నీరు అంటే 40శాతం వరకు సర్‌ఫేస్ రన్ ఆఫ్‌లో వెళ్లి సముద్రంలో కలిసిపోతున్నాయి. అదే విధంగా పది శాతం అంటే 863 టిఎంసిల నీరు సాయిల్ మాయిశ్చర్‌లో పోతోంది. 777 టిఎంసి ల నీరు అంటే 9శాతం మాత్రం గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ కింద కన్వర్ట్ అయ్యే పరిస్థితి వుంది. పది సంవత్సరాలకు యాక్షన్ ప్లాన్ తయారు చేశాం . వంద లక్షల హెక్టార్లలో ల్యాండ్ అండ్ వాటర్ షెడ్ డెవలప్‌మెంటు క్రింద ఒక అప్రోచ్ తీసుకుని ముందుకు పోవడం జరుగుతోంది. ఈరోజు మనం నీరు–మీరు కార్యక్రమాన్ని లాంచ్ చేసి రెయిన్ వాటర్ హార్వెస్ట్ కోసం, వాటర్ కన్జర్వేషన్‌కోసం మనం ముందుకు పోతున్నాం . వాటర్ కన్జర్వేషన్ మిషన్‌ను ఒక దాన్ని క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు ఆల్ ఇండియా స్థాయిలో అనుభవాలను తీసుకుంటున్నాం . ఈ సెషన్‌లోనే ల్యాండ్, వాటర్ అండ్ ట్రీస్ బిల్లు కూడా తీసుకొస్తున్నాం . అందులో వాటర్ కన్జర్వేషన్, ట్రీ ప్లాంటేషన్ ఏవిధంగా చేయాలో చెప్పడం జరిగింది. ఈవిధంగా అనేక అప్రోచెస్‌ను తీసుకుని, అన్ని డిపార్టుమెంట్లలో వుండే రిసోర్సెస్‌ను మోబలైజ్ చేసుకుని ముందుకు పోవాలని ఈ కార్యక్రమాన్ని స్టార్ట్ చేయడం జరిగింది. ఈరోజు నీరు– మీరు కార్యక్రమాన్ని ఒక మాస్ మూవ్‌మెంట్ క్రింద తీసుకుని ప్రజలను భాగస్వాములను చేయాలని నిర్ణయించాం . 1.4.2000 నుంచి ఫేజ్–1 క్రింద ఈ కార్యక్రమాన్ని స్టార్ట్ చేసి 31.10.2000 వరకు చేశాము. 4.23 స్ట్రక్చర్స్‌కు 801 క్యూబిక్ మీటర్స్ పనులు చేసి రూ. 190 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఫేజు–2 ను 1.11.2000 నుంచి 30.4.2001 వరకు చేశాం, ఇందులో 3.87 లక్షల స్ట్రక్చర్స్‌ను మనం క్రియేట్ చేశాం . 1172 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు జరిగాయి, రూ. 170కోట్లు ఖర్చు పెట్టాము . మూడవ ఫేజ్ 1.5.2001 నుంచి 30.9.2001 వరకు చేశాం . ఇందులో 7.75 లక్షల స్ట్రక్చర్స్‌ను క్రియేట్ చేశాం, 1.95 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు జరిగాయి, రూ. 295కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలు చేసిన తర్వాత చాలా వరకు ఫలితాలు పాజిటివ్‌గా వచ్చాయి. పోయిన సంవత్సరం రాష్ట్రంలో రెయిన్ ఫాల్ 4శాతం తక్కువగా వచ్చింది. దాని వల్ల మామూలుగా 10.31 మీటర్స్ వుండే గ్రౌండ్ వాటర్ 9.3 మీటర్లకు తగ్గిపోయింది. అయితే ఈ కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఈనాడు అది 1.01 మీటర్స్ వరకు గ్రౌండ్ వాటర్ రెయిజ్ అయిందని తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో గ్రౌండ్ వాటర్ బాగా పెరిగే పరిస్థితి వచ్చింది. ఈ గ్రౌండ్ వాటర్‌కు సంబంధించి రాష్ట్రంలో వున్న మండలాలను కేటగరైజ్ చేయడం జరిగింది. 1103 మండలాలలో 20 మీటర్ల కంటె ఎక్కువే గ్రౌండ్‌వాటర్ వున్న మండలాలు 85 వున్నాయని తెలియజేసుకుంటున్నాను.

మ 12.00

అదే మాదిరిగా 15, 20 మీటర్ల మధ్యలో 191 మండలాలు ఉన్నాయి. అంతే కాకుండా 10, 15 మీటర్లు గ్రౌండ్ వాటర్ ఉండే మండలాలు 272 ఉన్నాయి. ఆ విధంగా క్యాటగిరీ ఒకటి కాని , రెండు కాని, మూడు కాని ఇవన్ని చూస్తే 548 మండలాల్లో 1103 లో 10 నుంచి ఇంకా ఎక్కువ గ్రౌండ్ వాటర్ టేబుల్ ఉండే పరిస్థితి ఉంది. ఈ మండలాలు కొంచెం అలార్మింగ్‌గా ఉన్నాయని

తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా రాష్ట్రంలో 5 నుంచి 10 మీటర్లు ఉన్నవి 335 ఉన్నాయి. 5 కంటే తక్కువ అంటే జీరో నుంచి 5 మీటర్ల వరకు 217 ఉన్నాయి. అంటే ఎక్జాక్ట్‌గా 555 మండలాల్లో లెస్‌దేన్ 10 మీటర్లు ఉంది. 548 మండలాల్లో సుమారు 10 మీటర్లు, 20 మీటర్లు పైన ఉన్నాయి. దానిని ఆలోచించినప్పుడు ఈ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేసి ఈ రోజు రాష్ట్రంలో ఈ మండలాలను ఎలా ఆదుకోవాలి అని మనం మళ్లీ ఒకసారి ఈ కార్యక్రమం చేసుకుందాము. ఫేజ్-4 లో 1.10.2001 నుంచి 31.5.2002 వరకు ఈ కార్యక్రమం స్టార్ట్ చేశాము. ఈ కార్యక్రమంలో కూడా సుమారు రాష్ట్రం అంతా కూడా ఈ కార్యక్రమంలో 482 మండలాలు ఏవైతే ఇంతకు ముందు 548 మండలాలు ఉన్నాయో వాటిలో స్కేర్‌సిటీ ఉన్న మండలాలను తీసుకుని ఈ రోజున పెద్ద ఎత్తున కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఇప్పటికైతే మీరు చూస్తే 5 లక్షల 59 వేల స్ట్రక్చర్స్ కంప్లీట్ చేశాము. 1313 లక్షల క్యూబిక్ మీటర్స్ పని అయింది. రు.257 కోట్లు మనం ఖర్చు పెట్టడం జరిగింది. ఇది కాకుండా ఇంకా అనేక డిపార్టుమెంటులలో ఉండే డబ్బును పూల్ చేసుకున్నాము. ఆ విధంగా పూల్ చేసుకుని ఈ రోజు ఫేజ్-4 లో మొత్తం కలిసి 10 లక్షల, 77 వేల స్ట్రక్చర్స్ చేయాలని,3 వేల 78 లక్షల క్యూబిక్ మీటర్స్ పని చేయాలని రు.742 కోట్లు ఖర్చు పెట్టడం కోసం ఒక కార్యక్రమం తయారు చేశాము. ఇంతకు ముందు చెప్పాను. 5 లక్షల 59 వేల స్ట్రక్చర్స్ పూర్తి అయ్యాయి. 1313 లక్షల క్యూబిక్ మీటర్స్ పని అయింది. రు.257 కోట్లు మనం ఖర్చు పెట్టాము అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. ఇది కాకుండా నాబార్డ్ ద్వారా ఫుడ్ ఫర్ వర్క్ కాని మొత్తం కలిసి రు.201.59 కోట్లతో ఒక కార్యక్రమం స్టార్ట్ చేస్తున్నాము. రు.151 కోట్లు నాబార్డ్ ఇస్తున్నది. రు.50 కోట్లు ఈ ఫుడ్ ఫర్ వర్క్ క్రింద రైస్ తీసుకున్నాము. 482 మండలాల్లో ఈ కార్యక్రమం స్టార్ట్ చేశామని కూడా తెలియజేసుకుంటున్నాను. 5600 చెక్‌డ్యామ్స్ రు.99 కోట్లతో రాబోయే రెండు నెలల్లో కట్టాలని 2982 పర్క్యులేషన్ ట్యాంక్స్ రు.33 కోట్లతో నిర్మించాలని, 999 ట్యాంక్స్‌కు రు.81 కోట్లు ఖర్చు పెట్టాలని ఇవి కాకుండా డైవర్షన్స్ కాని, డ్రైన్స్ కాని పిక్ అప్ వెల్స్ 9603 చేయాలని ఒక కార్యక్రమం పెట్టుకోవడం జరిగింది.

రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ చెరువులు తెగిపోయాయి. దీనికి రు.55 కోట్లు అవుతుంది. ఈ రు.55 కోట్లకు రు.25 కోట్లు డ్రౌట్ క్రింద డబ్బు ఇస్తున్నాము. మిగిలినది డిపార్టుమెంటు బడ్జెటులో పెట్టుకున్నాము. మొత్తం అన్ని చెరువులు కూడా జూన్ ఫస్ట్ లోపల పూర్తి చేస్తారని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇది కాకుండా ఈ రోజుసెంట్రల్ మార్కెట్ కమిటీ నుంచి రు.21 కోట్లు జిల్లాకు కోటి రూపాయల చొప్పున డబ్బు రిలీజ్ చేశాము. అవి కూడా ఎక్కడైనా మిస్సింగ్ లింక్స్ ఉంటే అవన్నీ కూడా చేసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇవి కాకుండా రు.80 కోట్లు బడ్జెటులో పెట్టుకున్నాము. ఈ రు.80 కోట్లు బడ్జెటులో పెట్టింది కూడా ఏ జిల్లాకు అవసరం అయితే అక్కడ డబ్బు రిలీజ్ చేస్తాము. ఈ రోజు టిటిడి అయితే సుమారు రు.18 కోట్లతో త్రీ ఇయర్ ప్రోగ్రామ్ పెట్టుకున్నాము. అప్పుడే వనియర్ అయింది. ప్రోగ్రామ్ అంతా కంప్లీట్ చేస్తున్నారు. ఆ విధంగా టిటిడి కాని ఎండోమెంట్స్ కాని అన్ని డిపార్టుమెంటులకు అక్కడ ఉండే దేవాలయాలలో ఉండే డబ్బు ఖర్చు పెట్టి ఆ కార్యక్రమం చేస్తామని తెలియజేసుకుంటున్నాను. ఇది కాకండా హైదరాబాదు కోసం ఈ రోజు నెదర్లాండ్ గవర్నమెంట్ నుంచి పూర్తిగా గ్రాంట్ ఇచ్చారు. రు.206 కోట్లు. 85 చెరువులు వాటర్‌బాడీస్ రిపేర్ చేయడం కోసం అదే మాదిరిగా 12 వేల హెక్టార్లు ఎఫార్‌స్టేషన్ పెట్టడం కోసం ఈ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. అది కూడా హైదరాబాదులో పూర్తి అయింది. ఇది కూడా ఖర్చు పెడుతున్నాము.

ఈ విధంగా ఇది కాకుండా ఈ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయడమే కాకుండా ఈ రోజున మీరు అందరూ చూస్తే అన్ని జిల్లాల్లో డిస్ట్రిక్ట్ లెవల్ కమిటీస్ కాన్‌స్టిట్యూట్ చేశాము. అదే మాదిరిగా విలేజ్ లెవల్ కమిటీస్ కాన్‌స్టిట్యూట్ చేశాము. మండల్ లెవల్ కమిటీలు వేసుకోవడం జరిగింది. ఈ పనులు అన్నీ కూడా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా అని చెప్పి ర్యాండమ్ తీసుకుని six percent of works చెక్ చేయిస్తున్నాము. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ని కూడా స్ట్రెంగ్తెన్ చేస్తున్నాము. కలెక్టర్లకు చెప్పి ఎప్పటికప్పుడు వెరిఫై చేసుకుని ముందుకు పొమ్మని ఆదేశాలు ఇచ్చాము. ప్రతి ఒక్క నెల ఏఏ మండలాల్లో వాటర్ ఏ విధంగా ఉన్నదో అవన్నీ తీయమని చెప్పాము. 18, 20 తారీఖుల మధ్యలో పిడబ్ల్యుసి కి చెప్పి ఆర్ డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటును యాక్టివేట్ చేసి ప్రతి ఊరిలో ఒక బోర్‌ని కూడా ఐడెంటిఫై చేసి ప్రతి నెలా వాటర్ టేబుల్ తీస్తున్నాము. అదే మాదిరిగా కొన్ని మండలాల్లో ఫిజియో మీటర్లు పెట్టాము. ఆ ఫిజియో మీటర్స్ ఆటోమ్యాటిక్ రీడింగ్ ఇస్తాయి. ఎవ్రీ వనవర్ ఆటోమ్యాటిక్‌గా ఉంటుంది. ఆ మీటర్స్

తీసుకుంటాము. ఇవన్నీ తీసుకుని టెరిటోరియల్‌గా పంచాయతీల వారిగా మండల్ వారిగా వాటర్ బేస్డ్‌గా మొత్తం వాటర్ లెవల్ తీసుకుంటాము. ప్రతి నెల పబ్లిసైజ్ చేస్తాము అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా ఎప్పటికప్పుడు మనం పబ్లిసైజ్ చేసి ఏదైతే డార్క్ మండలాలు వస్తాయో 20 మీటర్ల కంటే ఎక్కువ పోతే అవసరం అయితే కొన్నిటికి డిజర్వ్ సర్టిఫికెట్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ రోజు మనం అందరమూ ఆలోచిస్తే వాటర్ టేబుల్ పెరుగుతోంది. ఒక్కో సారి పెరిగినప్పుడు వినియోగం కూడా విపరీతంగా చేస్తున్నారు. ఒక పక్క వాటర్ కన్సర్వేషన్ ఎంత సమర్థవంతంగా చేయాలో చేస్తూనే ఇంకో పక్క నీటి వినియోగం మేనేజ్ చేయకపోతే కంట్రోల్ చేయకపోతే చాలా సమస్యలు వస్తాయి. అందుకని ఈ అసెంబ్లీ లో మనం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

ప్రతి సంవత్సరం మనం వాటర్ ఇయర్‌లో ఎప్పటికప్పుడు ఆడిట్ చేసుకుంటాము. ఎంత రెయిన్‌ఫాల్ వస్తుందో గ్రౌండ్ వాటర్ ఎంత రీఛార్జ్ చేశామో, ఎంత వాటర్ యుటిలైజ్ చేస్తున్నారో ఏ విధంగా ఎక్స్‌ప్లాయిటేషన్ పెరుగుతున్నదో దానిని ఏ విధంగా నియంత్రణ చేసుకోగలమో దాని పైన ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఆ బిల్ వచ్చినప్పుడు సూచనలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు మనం అందరము ఆలోచించినప్పుడు ఈ సంవత్సరం నుంచి ఎందుకంటే ఈ కార్యక్రమం చేస్తున్న దానిలో జలమిత్ర అవార్డ్స్ ఇవ్వాలనుకుంటున్నాము. ఎవరైతే ఔట్‌స్టాండింగ్ పెర్ఫార్మెన్స్ చూపిస్తారో సిటిజన్స్ కాని, ఎన్‌జీఓలు కాని, అధికారులు కాని, ఎలెక్టెడ్ బాడీస్ కాని, మీడియా కాని, పొలిటికల్ పార్టీస్ ఎవరైతే ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములవుతారో వారి సర్వీస్‌ను గుర్తిస్తు జలమిత్ర అవార్డులు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది కూడా ఈ సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నాము. ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉండే ప్రజలను కోరుతున్నాను. వాటర్ ప్రతి ఒక్కరికీ అవసరం. ఈ నీటిని ఏ విధంగా వినియోగించుకోవాలి, ఈ నీటిని మనం అందరమూ కలసి ఏ విధంగా పెంపొందించుకోవాలి, ఏ విధంగా ప్రొటెక్ట్ చేసుకోవాలి అన్నీ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజున అర్బన్ ఏరియాలో రూఫ్ వాటర్ ఏ విధంగా కన్వర్ట్ చేసుకోవాలి, ప్రిజర్వ్ చేయాలి అన్న దానిపైన మనం ఆలోచించి చట్టంలో పెట్టుకుంటున్నాము. ఆ విధంగా పట్టణ ప్రాంతంలో కాని, గ్రామీణ ప్రాంతంలో కాని దీనిని పెద్ద ఎత్తున ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. అదే మాదిరిగా ఈ సెషన్‌లోనే కాంప్రహెన్సివ్ బిల్ వస్తుంది. అది కూడా డిస్కస్ చేసుకుందాము.

అల్టిమేట్‌గా ప్రపంచం మొత్తం వాటర్ డే జరుపుకుంటున్నారు. కాబట్టి మంచిగా ఈ కన్సర్న్ చూపండి. మన రాష్ట్రంలో ఏ విధంగా ముందుకు పోవాలో మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. గడచిన 6, 7 సంవత్సరాలు మీరు చూస్తే 4, 5 సంవత్సరాలు కరవు వచ్చింది. ఆ విధంగా కరవువచ్చి చాలా అవస్థ పడ్డాము. ఇదే మాదిరిగా సాయిల్‌లో మాయిశ్చర్ తగ్గి పోయి చాలా వరకు పంటలు వేస్తూనే వారం, పది రోజుల లోపల వర్షం పడకపోతే పూర్తిగా ఎండిపోయే పరిస్థితి వస్తున్నది. ఈ రోజు సాయిల్‌లో మాయిశ్చర్ పెంచుకోవలసిన అవసరం ఉంది. దాని కోసం కవర్ క్రాప్స్ వేయమని ప్రోత్సహిస్తున్నాము. దీనికి కూడా ఒక కార్యక్రమం స్టార్ట్ చేస్తున్నాము. అన్ని విధాలుగా ఆలోచించి మనం ముందుకు పోవలసిన అవసరం ఉంది. పోయిన సంవత్సరం 12 నెలలు ఈ కార్యక్రమం చేశాము. 12 నెలలు కార్యక్రమం చేస్తే బోర్స్ అన్నీ సీజనల్‌గా డ్రై అయ్యే బోర్స్ సంఖ్య బాగా తగ్గింది. పోయిన సంవత్సరం ఈ సీజన్‌లో 2400 బోర్స్ డ్రై అయ్యే పరిస్థితి ఉంటే ఈ సారి 250 బోర్స్‌కు తగ్గింది. ఇది ఒక శుభ పరిణామం అని మీకు తెలియజేసుకుంటన్నాను. అదే మాదిరిగా రాబోయే 4, 5 సంవత్సరాలలో ఇదే కార్యక్రమం చేసుకుంటే ఒక పక్కన వాటర్ కన్సర్వేషన్ చేస్తూ, ఇంకో పక్క వాటర్ వినియోగం లో మనం సమర్థవంతంగా చేసుకుని జుడిషియస్‌గా చేయగలిగినా చాలావరకు సమస్యలు కంట్రోలు చేయగలిగే అవకాశం వస్తుందని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను.

మ.12.10

వాటర్ అనేది దైనందిన జీవితంలోనే కాకుండా కాకుండా, ఎకానమీ మీద, వ్యవసాయం మీద, ఇండస్ట్రీస్ మీద, ఓవరాల్‌గా ప్రతి పౌరుడి జీవితంతో ముడిపడి వుందని తెలియజేస్తున్నాను. అటువంటి ఈ సమస్య పట్ల ప్రజలలో యింకా ఎవేర్‌నెస్

తీసుకురావలసిన అవసరం వుంది. ఆవిధంగా ఎవేర్‌నెస్ తీసుకురావడానికి వాటర్ డే ఉపయోగపడాలని కోరుతున్నాను. అన్ని నియోజకవర్గాలలో ఈ కార్యక్రమాలు అమలవుతున్నాయి. అప్‌ల్యాండ్స్‌లో డ్రై మండలాలు వున్నచోట ఈ కార్యక్రమం సహాయకారి అవుతున్నది. ఈ కార్యక్రమం పట్ల శ్రద్ధ తీసుకొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మరొకసారి రాష్ట్ర ప్రజానీకాన్ని ఈ హౌస్ ద్వారా, తమ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు(సిద్ధిపేట): అధ్యక్షా, ఈ ప్రోగ్రామ్ జరుగుతూ వుంది, కాని కొంచెం డిజ్‌ఇంటిగ్రేటెడ్‌గా వుంది. ఈ ప్రోగ్రామ్ ప్రాధాన్యతను ముఖ్యమంత్రిగారు చాలా బాగా వివరించారు. ఇంత పెద్ద ప్రోగ్రామ్ జరుగుతున్నట్లు, డబ్బు ఖర్చు అవుతున్నట్లు మనం అనుకుంటున్నప్పటికి , ఇప్పటికీ చాలా ప్రాంతాలలో బ్రీచ్డ్ ట్యాంక్స్ వుంటున్నాయి. రకరకాల టెర్మినాలజీ పెడుతోంది యిరిగేషన్ డిపార్ట్‌మెంట్. లాంగ్ ఎబాన్‌డన్డ్ ట్యాంక్స్ అన్నీ ఉపయోగంలోకి రావాలని ప్రజలు కోరుతున్నారు. వాటికి టాప్ ప్రయారిటీ యివ్వాలి. బ్రీచ్ ట్యాంక్స్ ఎన్ని వున్నాయి? ఇంత పెద్ద ప్రోగ్రామ్ ఒకపక్క జరుగుతూ వుంటే బ్రీచ్ ట్యాంక్స్ వుండడం అనేది మిస్‌మ్యాచ్‌గా వుంది. అటువంటప్పుడు ఈ ప్రోగ్రామ్‌కు అర్థం వుండదు. బ్రీచ్ ట్యాంక్స్ అన్నీ చాలా పాతకాలం చెరువులు. బ్రీచ్ ట్యాంక్స్, లాంగ్ ఎబాన్‌డన్డ్ ట్యాంక్స్ జీరో చేస్తేతప్ప ఈ ప్రోగ్రామ్ ఫలప్రదం కాదు. రెండు, ప్రజలు సెన్సిటైజ్ ఆయిపోయి, కొన్ని ప్రాంతాలలోని ప్రజలు చెరువులను తవ్వడం కోసం తమ స్వంత భూములు యివ్వడానికి కూడా ముందుకువస్తున్నారు. '' మాకు చెరువు లేదు. చెరువు తవ్వించండి. అందువల్ల గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది'' అని ప్రజలు ముందుకు వస్తున్నారు. గవర్నమెంట్ నుండి కాంపెన్‌జేషన్ లేకుండా చెరువు తవ్వడానికి క్యాచ్‌మెంట్ ఏరియా వుంటే, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తే అక్కడ టాప్ ప్రయారిటీ యివ్వండి. గవర్నమెంట్ కాంపెన్‌జేషన్ యివ్వకపోయినా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వీటిద్వారా అప్‌ల్యాండ్స్‌లో భూగర్భజలం పెరుగుతుంది, రెయిన్‌ఫాల్ కూడా పెరుగుతుంది. బ్రీచ్ ట్యాంక్స్ అన్నింటిని వాటి డిపార్ట్‌మెంట్స్‌తో సంబంధం లేకుండా పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాను. ఇక్కడ ఒకరకమైన టెర్మినాలజీ వుంది. అంతేకాకుండా రకరకాల కన్‌ఫ్యూజన్ వుంది. కొన్ని బ్రీచ్ ట్యాంక్స్ మైనర్ యిరిగేషన్ డిపార్ట్‌మెంట్ క్రింద, కొన్ని ట్యాంక్స్ పంచాయతీ రాజ్ అధికారుల క్రింద వున్నాయి. వారి టెర్మినాలజీలో అన్‌రిస్టోర్డ్ ట్యాంక్ అనేది పెట్టారు. పేరుకు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ లిస్ట్‌లో వుంటుంది తప్ప, ఎక్కడా వుండదు. ఎక్స్‌లెంట్ వాటర్ బాడీస్ వున్నాయి. వాటినన్నింటిని ప్రొటెక్ట్ చేస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశం వుంటుంది. కాబట్టి అన్‌రిస్టోర్డ్ ట్యాంక్స్ లిస్ట్ తెప్పించి, కన్‌ఫ్యూజ్ ఏదయినా వుంటే, తొలగించి, ఆఫీసర్స్ లిస్ట్ చేసిన వాటిని పరిశీలించి సిస్టంను మార్చితే వాటి ఇంప్యాక్ట్ ఎక్కువ వుంటుంది. రిస్టోర్డ్, అన్‌రిస్టోర్డ్, బ్రీచ్, ఎల్‌ఏటి – లాంగ్ ఎబాన్‌డన్డ్ ట్యాంక్స్– ఈ రకంగా రకరకాల పేర్లు పెట్టారు. ఆ కన్‌ఫ్యూజన్‌ను తొలగించి, ట్యాంక్స్ అన్నింటిని లిస్టప్ చేసి సెన్సస్ ఆఫ్ ది ట్యాంక్ తయారుచేయవలసిందిగా కోరుతున్నాను. పర్టిక్యులర్ మండల్ ఆర్ విలేజ్‌ని యునిట్‌గా తీసుకొని ఎన్ని ట్యాంక్స్ వున్నాయనేది , ఏ డిపార్ట్‌మెంట్ అధీనంలో వున్నాయనేది లిస్ట్ తయారు చేసి పబ్లిష్ చేసినట్లయితే కన్‌ఫ్యూజన్ వుండదు. క్లారిటీ వుంటుంది. ఈ ప్రోగ్రామ్ చాలా బాగా జరుగుతోందనేది నా సూచన.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ రెడ్డి(అలంపూర్): అధ్యక్షా, '' నీరు–మీరు'' కార్యక్రమం , అదే విధంగా వాటర్ కన్జర్వేషన్ ప్రోగ్రామ్, చాలా చక్కటి ప్రోగ్రామ్స్. వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్స్, చెక్ డ్యామ్స్, పెర్కొలేషన్ ట్యాంక్స్ కట్టడం, యివన్నీ చేస్తున్నారు. అయితే దురదృష్టం ఏమంటే, నాబార్డ్ గైడ్‌లైన్స్ కొంత స్ట్రిక్ట్‌గా వుండడంవల్ల , కొన్ని మండలాల్లో ఈ ప్రోగ్రామ్స్ తీసుకోలేకపోతున్నారు. ఉదాహరణకు కమాండ్ ఏరియాలో ఈయొక్క పెర్కొలేషన్ ట్యాంక్స్, చెక్ డ్యామ్స్ తీసుకోవడానికి వీలులేదని చెబుతున్నారు. అవి నాలుగు, ఐదు కేటగిరీలలో వస్తున్నాయి. దానివల్ల చెక్‌డ్యామ్స్ తీసుకోవడానికి వీలులేదని ఖచ్చితంగా చెబుతున్నారు. కొన్ని మేజర్ ప్రాజెక్ట్స్ వున్నాయి. ఆయొక్క మేజర్ ప్రాజెక్ట్స్ క్రింద వున్న ఆయకట్ ఏరియా అంతా యిరిగేట్ కావడంలేదు. ఉదాహరణకు ఆర్‌డియస్ క్రింద 87 వేల ఎకరాల ఆయకట్ వుండగా అందులో కేవలం 37 వేల ఎకరాల ఆయకట్ మాత్రమే సాగు అవుతోంది. మిగతా ల్యాండ్ fallow land. ఫేలో ఏరియాలో చెక్ డ్యామ్స్, పెర్కొలేషన్ ట్యాంక్స్ తీసుకోవడానికి వీలులేదని నాబార్డ్ గైడ్‌లైన్స్ వున్నందున, ఆ రకంగా తీసుకోలేమని

అధికారులు ఖచ్చితంగా చెబుతున్నారు. దీనివల్ల గ్రౌండ్ వాటర్‌ను పెంచాలనే సదుద్దేశం సఫలం కావడంలేదు, డీఫీట్ అవుతోంది. నాబార్డ్ గైడ్‌లైన్స్‌ను మార్చాలి, లేదా కొత్త గైడ్‌లైన్స్‌ను తీసుకురావాలి. కమాండ్ ఏరియా వున్నచోట ఫేలో ల్యాండ్స్ కూడా వున్నప్పుడు అక్కడ ఈ కార్యక్రమం తీసుకోవడానికి ప్రభుత్వం అనుమతి యివ్వాలి. తద్వారా మనం కమాండ్ ఏరియాలోని ఫేలో ల్యాండ్‌లో గ్రౌండ్ వాటర్ పెంచుకోవడానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా చేయడానికి అనుమతి యిస్తారా?

డాక్టర్ యం .యస్ . పార్థసారధి(కదిరి): అధ్యక్షా, ఈనాడు ''వాటర్ డే'' సందర్భంగా గతంలో చెప్పిన కొటేషన్‌ను మరొకసారి రిపీట్‌చేయదలచుకున్నాను. A drop of water which can be converted as a bread of another man should not be wasted by any person or any Government at any cost. మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఈరోజు మనం క్లియర్‌గా చూస్తున్నాము, అనేక వేల టియంసి ఆఫ్ వాటర్ ప్రతి సంవత్సరం సముద్రంలోకి వృధాగా పోతోంది. వాటర్ రీఛార్జ్ శాతం కేవలం 9 శాతం మాత్రమే వుంది. ఇప్పటివరకు అనేక సంవత్సరాలుగా బడ్జెట్‌లో అనేక వందల కోట్ల రూపాయలు ఎలాట్ చేసినా , యిప్పటివరకు కేవలం 9 శాతం వాటర్ మాత్రమే రీఛార్జ్ అవుతోందనే వాస్తవాన్ని ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలి. ముఖ్యంగా అర్బన్ చట్టం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఇది ప్రభుత్వానికి సంబంధించింది, తమకు ఏమీ సంబంధం లేదనే భావన ప్రజలలో వుండడం పొరబాటు అనే విషయం నేను స్పష్టం చేస్తున్నాను. ఇళ్లను నిర్మించేవారు ఖచ్చితంగా కొంత శాతం స్థలాన్ని వాటర్ రీఛార్జ్ పర్పస్ కోసం తప్పకుండా కేటాయించాలి. కఠినమైన చట్టాన్ని తెచ్చి యింప్లిమెంటేషన్ జరిగే విధంగా చూడాలి. లేనట్లయితే పేపర్ మీద వుంటుంది తప్ప అమలు వుండదు. ప్రతి హెక్టార్ భూమికి ఒక ఫార్మ్ పాండ్ ఏర్పాటు చేస్తే చక్కటి ఫలితాలు వుంటాయి. మనం అనేక సిస్టమ్స్ చూస్తూ వున్నాము. గౌరవసభ్యులు చంద్రశేఖరరావుగారు చెప్పింది వాస్తవం . నాకు తెలిసినంతవరకు బ్రిటిష్ హయాంలో కూడా సైక్లింగ్ విధానం ద్వారా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి చెరువు మరమ్మత్తులు చేసి నీరు నిల్వచేసే విధానం వుండేది. ఆ విధానాన్ని మనం యిప్పుడు మరచిపోయాము. మన పంచాయతీరాజ్ వ్యవస్థ కానీయండి, యిరిగేషన్ వ్యవస్థ కానీయండి చెరువులు బ్రీచ్ అయినప్పుడు మాత్రమే మేలుకొని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. బ్రీచ్ కాకముందు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి చెరువుల లోటుపాట్ల గురించి పట్టించుకోవడం లేదు. సైక్లింగ్ విధానం ద్వారా ప్రతి ఒక్క చెరువును మూడు లేదా ఐదు సంవత్సరాలకు ఒకసారి మరమ్మత్తు చేసే విధానం తీసుకురావలసిన అవసరం వుంది. మల్టీపర్పస్ ఫార్మ్ పాండ్ విషయం ప్రస్తావన చేస్తున్నాను. ఒక హెక్టార్‌లో వున్న నీరు బయటకు పొర్లిపోకుండా , ఆ హెక్టార్‌లోనే రీఛార్జ్ అయ్యే అవకాశం మల్టీపర్పస్ ఫార్మ్ పాండ్ వల్ల కలుగుతుంది. నిపుణుల సూచనను ఈ సందర్భంగా ఉద్ఘాటిస్తున్నాను. గ్రౌండ్ వాటర్ 4 అడుగులలోపల వుంటే 80 శాతం ఎవాపరేట్ అవుతుంది. 4 అడుగుల నుండి 10 అడుగుల వరకు లోపల వుంటే 30 నుండి 40 శాతం వరకు ఎవాపరేషన్ వుంటుంది. 10 అడుగుల కంటే లోపలికి పోతే 12 శాతం ఎవాపరేషన్ వుంటుంది. ప్రతి హెక్టార్ భూమిలో 10 అడుగుల లోతులో ఫార్మ్ పాండ్ నిర్మిస్తే ఖచ్చితంగా ఐదు సంవత్సరాల కాలంలో అప్‌ల్యాండ్ ఏరియాస్‌లో గ్రౌండ్ వాటర్ పెరిగే అవకాశం వుంటుంది. ప్రత్యేకించి '' నీరు-మీరు'' కార్యక్రమం ద్వారా చక్కటి ప్రయోజనాలు చేకూరుతున్నాయి. లక్ష రూపాయలు ఖర్చు చేసి ఒక చెరువులో పూడిక తీయిస్తే వచ్చే ప్రయోజనం కన్నా అదే లక్ష రూపాయల ఖర్చుతో సప్లయ్ ఛానల్‌లో పూడిక తీస్తే ఎక్కువ ప్రయోజనం వుంటుంది. పట్నం చెరువుకు సంబంధించిన సప్లయ్ ఛానల్‌లో రు. 4 లక్షలు ఖర్చుచేసి పూడిక తీయిస్తే 800 ఎకరాలు యిరిగేషన్‌లోకి వస్తుంది. మనం ఖర్చు చేసే డబ్బును ప్రయారిటీ బేసిస్‌లో ఖర్చు చేయాలి. తెగిపోయిన ట్యాంక్ అనేది ఒక సంవత్సరంలో తప్పకుండా రిపేర్ చేయాలనేది, తెగిపోయిన ట్యాంక్ ఒక సంవత్సరంలో తప్పకుండా రెస్టోర్ కావాలనే విధంగా స్పష్టమైన చట్టాన్ని తీసుకురావలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. '' జలమిత్ర'' అవార్డ్‌కు సంబంధించి , మా కలెక్టర్‌గారు చేపడుతున్న ప్రోగ్రామ్స్‌ను చూస్తే ఆ అవార్డ్ ఖచ్చితంగా వారికే వస్తుందని నేను అనుకుంటున్నాను. ఆయన 14 కిలోమీటర్ల నిడువైన నదిలో ప్రయాణించి అనేక రకాల వాటర్ బాడీస్‌ను గుర్తించారు. నాకు తెలిసినంతవరకు కదిరి నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాల్లో రు. 140 కోట్లు ఖర్చు చేయగా 8000 ఎకరాల భూమి యిరిగేషన్ లోకి వచ్చింది. రెండు సంవత్సరాల కాలం '' నీరు-మీరు'' కార్యక్రమం ద్వారా కేకవలం రు. 1 కోటి 20 లక్షలు ఖర్చు చేయడం ద్వారా దాదాపు 4 వేల ఎకరాల భూమి యిరిగేషన్‌లోకి వచ్చింది. రు. 140 కోట్లు ఖర్చు చేయగా 8 వేల ఎకరాల భూమి యిరిగేషన్ లోకి రాగా, నీరు మీరు కార్యక్రమం ద్వారా కేవలం రు. 1 కోటి 20 లక్షలు

ఖర్చు చేయగా 4000 ఎకరాలభూమి యిరిగేషన్‌లోకి వచ్చింది. మనం ఇంతవరకు లక్షల కోట్ల రూపాయలు అభివృద్ధి కొరకు ఖర్చు చేస్తున్నప్పటికీ సరియగు అభివృద్ధిపట్ల తగు అవగాహన లేదని నేను అనుకుంటున్నాను. పట్నం రంగనాయుని చెరువు గురించి అనేక మంది ఇంజనీర్లు కూడా సరిగా చెప్పలేకపోయారు. 80 సంవత్సరాల వ్యక్తి ఆ గ్రామాన్ని సందర్శించినప్పుడు , సప్లయ్ ఛానల్‌లో పూడిక తీయవలసిందిగా సలహా యిచ్చారు. అటువంటి అనుభవం వున్న పెద్ద వారిని కూడా భాగస్వాములను చేసి , రైట్ డైరెక్షన్‌లో '' నీరు-మీరు'' కార్యక్రమం తీసుకువెళ్లవలసిందిగా కోరుతున్నాను. అన్ని డెవలప్‌మెంట్స్ కన్నా యిది చక్కటి డెవలప్‌మెంట్ అని విజ్ఞప్తి చేస్తూ, ఈ కార్యక్రమంతో ప్రగతిపథంలో ముందుకు వెళ్లవలసిందిగా కోరుతున్నాను.

మ.12.20

డాక్టర్ యం . పెదరత్తయ్య(ప్రత్తిపాడు): అధ్యక్షా, నీటిని గురించి మనం సాధారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా తీసుకోవడంలేదు. ఈ విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రిగారు భవిష్యత్తులో నీటి కొరత మూలంగా మనం ఫేస్ చేసే సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఎంతో ముందు చూపుతో '' నీరు-మీరు'' కార్యక్రమం చేపట్టడం, ఆశించిన రీతిలో ఫలితాలు రావడం జరుగుతోంది. నేచర్‌లో వాటర్ ఎక్కువగానే ఎవైలబుల్‌గా వున్నప్పటికీ, యుటిలైజేషన్‌లో ఎంత శాతం నీరు వున్నదనేది చూస్తే చాలా ఆశ్చర్యకరంగా వుంటుంది. భూమి మీద లభ్యమయ్యే వాటర్‌లో 97.2 శాతం సముద్రపు నీరుగా వుంటోంది. 2.8 శాతం నీరు గ్రౌండ్ వాటర్‌గా ఎవైలబుల్ ఆన్ ది సర్‌ఫేస్. సర్‌ఫేస్ వాటర్‌లో మరలా 1.6 శాతం నాట్ విథిన్ ది రీచ్ ఆఫ్ హ్యూమన్ యుటిలైజేషన్. అందులో కొంత మౌంటెన్స్, ఐసీ మౌంటెన్స్‌గా వుండి హూమన్ యుటిలైజేషన్‌కు పనికిరావడం లేదు. 0.6 శాతం నీటిలో 90 శాతం గ్రౌండ్ వాటర్, 10 శాతం సర్‌ఫేస్ వాటర్ రివర్స్, లేక్స్ మొదలైన రూపంలో వుంటోంది. 90 శాతం గ్రౌండ్ వాటర్‌లో కూడా కొంత భాగం మౌంటెన్స్ మొదలైన ప్రాంతాలలో వుండడం వల్ల హ్యూమన్ యుటిలైజేషన్‌లోకి రావడం లేదు. అందువల్ల మనకు నికరంగా వచ్చే నీరు ఎంత? అందులో ఎంత యుటిలైజ్ చేస్తున్నాము? సర్‌ఫేస్ వాటర్‌లో 78 శాతం యిరిగేషన్ కొరకు, 20 శాతం యిండస్ట్రీస్ కొరకు, రిమెయినింగ్ పర్సెంటేజ్ డొమెస్టిక్ పర్పస్ కొరకు యుటిలైజ్ చేస్తున్నాము. ఎక్కడికక్కడ నీరు, నీరు అంటున్నాము. ప్రభుత్వ లెవెల్‌లో అయినా ముందు చూపుతో చేయకపోతే, నీటికొరకు ఇంటర్‌నేషనల్ వార్, ఇంటర్ స్టేట్ వార్, జిల్లాలమధ్య, ప్రాంతాల మధ్య వార్ వచ్చే ప్రమాదం వుంది. కాబట్టి ప్రతి ఒక్కరు పొలిటికల్ బేస్, బయాస్ వొదిలివేసి ఫ్యూచర్ జనరేషన్స్ కోసం , మానవుల మనగడ కోసం కృషి చేయవలసిన అవసరం వుంది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు డిటెయిల్డ్ నోట్ యిచ్చారు. అందువల్ల నేను లోతుకి పోదలచుకోలేదు. ప్రభుత్వం 9,10 డిపార్ట్‌మెంట్స్ ద్వారా ఫండ్స్‌ను కేటాయించి ఈ యొక్క వర్క్స్‌ను చేయించడం వల్ల గ్రౌండ్ వాటర్ టేబుల్ 2 మీటర్స్ నుండి 3 మీటర్స్ వరకు పెరిగిందని అంటున్నారు. ఇప్పుడు 9 శాతం వరకు గ్రౌండ్ వాటర్ వుంది. ఈ లెవెల్ 13 నుండి 14 శాతం వరకు వుంటేగాని మనం ఆశించిన ఫలితాలు రావు. దీన్ని దృ ష్టిలో పెట్టుకొని చెక్‌డ్యామ్స్, పెర్కొలేషన్ ట్యాంక్స్, కాంటూర్ ఛానల్స్, ట్యాంక్స్, వీటన్నింటిని ఎక్కడ వీలవుతే అక్కడ యింప్లిమెంట్ చేసినట్లయితే గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరగడానికి వీలవుతుంది. ఈ దిశలో ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తున్నాను. అంతే కాకుండా అనుకోని పరిస్థితులు వచ్చినప్పుడు నేచర్‌ను కంట్రోల్ చేయలేము. మన పరిధిలో వున్నంతవరకు మనం చేస్తున్నాము. ఒక్కొక్కసారి వాటర్ స్కేర్‌సిటీ రావచ్చు. దీనికి సంబంధించి ప్రభుత్వం నేషనల్, యింటర్‌నేషనల్ లెవెల్‌లో కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. నేను వాటర్ గురించి ఇంతకుమునుపే చెప్పాను. మనకు 97. 2 శాతం సీ వాటర్‌గా వుంది. ఈ సీవాటర్‌ను హ్యూమన్ యుటిలైజేషన్ కొరకు ఏవిధంగా కన్వర్ట్ చేయాలనేది ఆలోచించవలసిన అవసరం వుంది. రామాయణంలో రావణాసురుడు డెత్ బెడ్ మీద వున్నప్పుడు , రాముడు లక్ష్మణుడిని రావణాసురుడి దగ్గరకు పంపుతాడు.

Dr. M.V. MYSOORA REDDY: Sir, ´పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇర్రిలవెంట్ చెబుతున్నారు.

Dr. M. PEDA RATTAIAH: I am not yielding.

Dr. M.V. MYSOORA REDDY: Point of Order.

Dr. M. PEDA RATTAIAH: Let me complete first.రావణాసురుడు మంచి అడ్మినిస్ట్రేటర్ అయినందున, అతని నుండి చాలా నేర్చుకోవలసి వున్నందున, లక్ష్మణుడిని వెళ్లి రమ్మంటాడు శ్రీరాముడు. అప్పుడు రావణాసురుడు 'Do not postpone anything in life"అని సలహా యిస్తాడు. " దీనికి ఉదాహరణ నా జీవితమే. సముద్రపు నీటిని ఉప్పు లేకుండా చేద్దామనుకున్నాను. అలా చేయడం నాకు పెద్ద సమస్య కాదు. కానీ చేద్దాంలే, చేద్దాంలే అని బద్ధకించి చివరికి ఈ స్టేజ్‌లో వున్నాను" అని అంటాడు. నేను అనవసరంగా ఏదీ చెప్పను. వారికి ప్రతి దానికి అరవడం అలవాటయింది. అధ్యక్షా, రీసెర్చ్‌ని ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుంది. సీవాటర్‌ను ఛీపర్ రేట్‌కు మంచినీటిగా మార్చే విషయంలో రీసెర్చ్ ఎంతో అవసరం . ఈనాడు ఆర్టిఫిషియల్ రెయిన్స్ చాలా కాస్ట్లీ ఎఫైయిర్‌గా వుంది. రిజల్ట్స్ కూడా ఎంకరేజింగ్‌గా వుండడంలేదు. అందువల్ల తగు ఫండ్స్‌ను కేటాయించి రీసెర్చ్‌ని ఎంకరేజ్ చేస్తే ఛీపర్ రేట్స్‌కు ఆర్టిఫిషియల్ రెయిన్స్ కానీయండి, సీవాటర్ కన్వర్షన్ యింటూ ఫ్రెష్ వాటర్ కానీయండి, వీటన్నింటికి స్కోప్ వుంటుంది. వీటన్నింటిని మూడు ఫేజ్‌ల మ్యానర్‌లో చేస్తున్నందుకు సంతోషం . ప్రణాళిక లేకుండా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడంవల్ల ప్రయోజనం వుండదు. 4 వ ఫేజ్‌లో ఎంత ఎమవుంట్ కేటాయించిందీ సియం చెప్పారు. దీన్ని యింకా స్పీడప్ చేయవలసిన అవసరం వుంది. దీనికి కూడా రైస్ పెట్టారు. మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. చెరువుల తవ్వకానికి కూడా రైస్ పెట్టి లేబర్‌తో చేయించాలంటే ఆశించిన ఫలితాలు రావు. చెరువుల తవ్వకానికి సంబంధించి ప్రొక్లయిన్స్ ఎలా చేయాలి. ఇవన్నీ పేపర్‌లో రావడం, విజిలెన్స్ వారు రావడం, పనిష్మెంట్ చేయడం, యివన్నీ లేకుండా చెరువుల వరకు ప్రొక్లయిన్స్ ఎలా చేయవలసిందిగా కోరుతున్నాను. వారం పది రోజుల్లో లేబర్‌తో చెరువులు తవ్వించాలంటే ఫలితాలు సరిగా వుండవు. దీన్ని దృష్టిలో వుంచుకోవాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. వెంకట రమణారెడ్డి(మెట్‌పల్లి): అధ్యక్షా, " నీరు– మీరు చాలా మంచి కార్యక్రమం . ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు అభినందిస్తున్నాను. ముఖ్యంగా చంద్రశేఖరరావుగారు చాలా మంచి సూచనలు యిచ్చారు. బ్రీచ్ ట్యాంక్స్ విషయంలో అధికారులు కొంచెం అలక్ష్యం చేసి, సరియగు టైమ్‌లో వీటిని చేయడం లేదు.

మ 12.30

ఉదాహరణకు – నా నియోజక వర్గంలో ఇబ్రహీం పట్నం హెడ్ క్వార్టర్సులో పెద్దచెరువు కట్ట తెగిపోయిందని నేను సంవత్సరం క్రితం ప్రతిపాదన పంపితే కూడా అశ్రద్ధకు గురయింది. ఎందుకంటే ఈ బ్రీచ్ ఆఫ్ ట్యాంక్స్ విషయంలో ఇమీడియట్‌గా దీని పైన యాక్షన్ తీసుకునే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నా ను. కొత్తగా చెరువులు ఏర్పాటు చేయడం కోసం ఈగ్రామంలో ఉన్న రైతులు, ప్రజలు ముందుకు వస్తున్నారు. ఈ విషయంలో ప్రత్యేకించి శ్రద్ధ వహించి అక్కడ అందరితో సమావేశం ఏర్పాటు చేయాలి. మా దగ్గర రాగోజిపేట విలేజ్‌లో రైతులందరూ చెరువు కట్ట కట్టడానికి ముందుకు వచ్చారు. ఇది కూడా 6 నెలల క్రితం జన్మభూమి లో ఇచ్చినా కూడా దానిని గురించి రెస్పాన్సిబిలిటీ లేదు. పూడికల విషయంలో, చెరువుల విషయంలో పంచాయతీరాజ్ వారు, ఐడి వారు ఇద్దరి మధ్య తగాదాలు ఏర్పడుతున్నాయి. ఈ మండలాల్లో ఉన్న ట్యాంక్స్ కూడా డిపార్ట్‌మెంట్‌వైజ్ కాకుండా మండలాల్లో ఉన్న ట్యాంక్స్ కాకుండా ఒక చైన్ ఆఫ్ ట్యాంక్స్‌ను ఒక యూనిట్‌గా తీసుకుని చేసినట్లయితే నీరు మీరు కార్యక్రమం విజయవంతం అవుతుంది. మండల్ అని కాకుండా, పి.ఆర్ అని కాకుండా, ఐడి అని కాకుండా chain of tanks ను ఒక యూనిట్‌గా తీసుకుంటే మనకు సరయిన ఫలితం వస్తుంది. దీనిలో ఫీడర్ ఛానల్స్ కూడా అభివృద్ధి చేసుకోవచ్చు.

అదే విధంగా ఈ నీరు మీరు కార్యక్రమం లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, శాసన సభ్యులు అందరూ ముందుకు వస్తే దాని మీద రిప్లయ్ రావాలి. దాని మీద ఏమి చర్య తీసుకుంటారో తక్షణమే మీటింగ్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటే బాగుంటుంది. రాబోయే రోజులలో నీటిని గురించి ప్రత్యేక శ్రద్ధ వహించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా బిజెపి మొదటి నుంచి ప్రతి నీటి బిందువును బంధించే విధంగా మనం కార్యక్రమం చేపట్టాలని ఎప్పటి నుంచో చెబుతున్నది. ముఖ్యమంత్రిగారు స్పందించినందుకు సంతోషం. ప్రత్యేకంగా కాంగ్రెస్ శాసన సభ్యులు ప్రతి దానికి చేతులు ఎత్తేవారు. ఇప్పుడు వారు మాట్లాడడం లేదు. వారు తమ అమూల్యమైన సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హశ్చంద్రాపురం):- అధ్యక్షా, నీటి గురించి మనం అందరమూ మాట్లాడుకోవలసిన అవసరం వస్తుందని చెప్పి గతంలో ఎవరమూ కూడా ఊహించలేదు. ఈ రోజు ఈ అవసరం మనకు తెలిసింది. అయితే మేము అందరమూ భయపడ్డాము. ఆంధ్ర రాష్ట్రంలో తాగడానికి కూడా నీళ్ల దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అనుకున్నాము. అయితే గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమం పైన శ్రద్ధ పెట్టడం వల్ల ఈ రోజు కొంతవరకైనా సరే ఈ గ్రౌండ్ వాటర్ లెవల్ పెంచుకుని కొంతవరకు వాటర్ ఆదా చేయడం వల్ల ఉపయోగకరమైన పరిస్థితిలో ఉన్నాము.

అయితే రెండు విషయాలు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో కలక్టరు గారు మేము కలసి కొత్త ఎక్స్‌పెరిమెంట్ చేశాము. గతంలో ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చాము. ఆ రకంగా చేస్తే రాష్ట్రంలో తక్కువ డబ్బుతో ఎక్కువగా మనం ఈ వాటర్‌ని ఆదా చేసే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పడం జరిగింది. మా జిల్లాలో ఎక్కువగా హిల్స్ ఉన్నాయి. ఈ రోజు హిల్ క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి ఆ క్రింద ఉన్న చైన్ ఆఫ్ ట్యాంక్స్ తీసుకోవడం జరిగింది. ఒక్కో హిల్ దగ్గర నుంచి సుమారు 10, 15 ట్యాంక్స్ చైన్ క్రింద తీసుకుని సక్సెస్‌ఫుల్‌గా చేశాము. కలక్టర్ గారిని అడిగితే తెలుస్తుంది. చాలా సక్సెస్‌ఫుల్‌గా తక్కువ డబ్బుతో ఈ కార్యక్రమం విజయవంతం చేశాము. దానిని ముఖ్యమంత్రి గారు పరిగణనలోకి తీసుకుని రాష్ట్రం అంతటా ఉపయోగిస్తే తక్కువ డబ్బుతో ఈ కార్యక్రమం చేయడానికి ఒక ఆలోచన ఉంటుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రెండవది – ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో ఉత్తర ఆంధ్ర జిల్లాలో ఉన్న ఈ పంచాయతీ రాజ్ ట్యాంక్స్ ఎక్కడా కూడా లేవు. శ్రీకాకుళం కాని, విజయనగరం కాని, విశాఖపట్నం కాని ఈ మూడు జిల్లాల్లో గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీరాజ్ ట్యాంక్స్ పైన ఎటువంటి మరమత్తులు లేకపోవడం వల్ల చెరువులు అన్నీ కూడా రైతులు ఆక్యుపై చేసుకోవడం వల్ల పూర్తిగా చెరువులు లేని పరిస్థితి ఏర్పడుతున్నది కాబట్టి ఈ రోజు రైతులు కూడా అవగాహనకు వచ్చి ఎన్‌క్రోచ్‌మెంట్స్ అన్నీ కూడా వారంతట వారు తొలగించడానికి రైతులే ముందుకు వస్తున్నారు. కాబట్టి అలాటి వాటికి ప్రత్యేకమైన నిధులు కేటాయించి ఆ కార్యమ్రం చేపడితే మన అందరికీ కూడా మంచి జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రమణారెడ్డి గారు చెప్పారు. ప్రతి దానికి కూడా కాంగ్రెస్ శాసన సభ్యులు లేచి ముందు ఉండేవారు. ఈ రోజు రాష్ట్రంలో ఇంత మంచి కార్యక్రమం జరుగుతోంది. రాజకీయాలతో సంబంధం లేని కార్యక్రమం. అందరమూ కలసి ఉద్యమం చేపట్టాలని అందరమూ కలసి కట్టుగా రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేపట్టకపోతే రేపు భావి తరాలవారికి అనేకమందికి ఇబ్బందులు వచ్చే పరిస్థితి ఉంటుంది. కాబట్టి దయ ఉంచి ఈ సభ ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న వారికి, ఈ సభలో ఉన్న వారికి తెలియజేస్తున్నాను. ఇది మంచి కార్యక్రమం. రాజకీయాలకు ముడిపెట్టకుండా అందరూ కూడా భాగస్వామ్యం కావాలి అని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఏ ప్రాంతంలో అయితే ఈ కార్యక్రమాన్ని చేపడతారో వారికి జలమిత్ర అవార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు. జలమిత్ర అవార్డుకే పరిమితం కాకుండా ఏ ప్రాంతంలోఅయితే ప్రజా ప్రతినిధులు బాగా చేస్తారో అక్కడ ఈ అవార్డుతోబాటు అదనపు నిధులు ఇచ్చి ఆ ప్రాంతానికి ఇంకా ఎక్కువగా ఈ కార్యక్రమం జరగడానికి ఆలోచన చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఇది మంచి కార్యక్రమం. భావి తరాలకు ఉపయోగపడే కార్యక్రమం. మన రాష్ట్రం

బాగుపడాలంటే ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యత ఇంకో కార్యక్రమానికి లేదు కాబట్టి రాజకీయాలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎర్రా నారాయణ స్వామి(తాడేపల్లిగూడెం):- అధ్యక్షా, ఈ రోజున వరల్డ్ వాటర్ డే సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు నీరు మీరు కార్యక్రమం పైన స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. నీరు మీరు క్రింద గతంలొ నిర్లక్ష్యం చేయబడిన ఇరిగేషన్ ట్యాంక్స్ అన్నీ కూడా గత రెండు సంవత్సరాల నుంచి నీరు మీరు క్రింద చెరువులు అభివృద్ధి చేసుకోవడం జరిగింది. అభివృద్ధి చేసిన తరువాత పరిసర ప్రాంతాలలో గ్రౌండ్ వాటర్ లెవల్ పెరిగింది. మన రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా పర్యావరణంలో మార్పు రావడం వల్ల, అటవీ ఏరియా తగ్గడం వల్ల ఆ సంవత్సరానికి, ఆ సంవత్సరానికి వర్షాలు తగ్గిపోతున్నాయి కాబట్టి కురిసిన వర్షాలను ఈ చెరువులలో నిలువబెట్టడానికి, ఈ నీరు మీరు కార్యమ్రం చాలా మంచి కార్యక్రమం అవుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేది ఈ నీరు మీరు కార్యక్రమంలో చెరువు గట్లను పెంచి పటిష్టం చేయవలసిన అవసరం ఉంది. బండ్స్‌కు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి బండ్స్‌ను పటిష్టం గేసి డీపెన్ చేసినట్లయితే ఆ కురిసిన వర్షం నిలువబెట్టడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా నీరు మీరు క్రింద ఇరిగేషన్ కాని, పంచాయతీ రాజ్ కాని ఏ చెరువులైతే మరమత్తు చేస్తున్నామొ ఆ చెరువులు అన్నిటికి కూడా సరిపడా నిధులు సమకూర్చి పూర్తిగా చెరువులో ఉన్న పూడికను తీసినట్లయితే మరింత ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. పెదరత్తయ్య గారు చెప్పినట్లు ఈ నీరు మీరు కార్యక్రమం పనికి ఆహార పథకం క్రింద చేపడుతూ ఈ బియ్యం మెషినరీతో బాటు ఉపయోగించవలసిన అవసరం ఉంది. మెషినరీని, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడాకి బియ్యం ఈ రెండూ మిళితం చేసి ఈ చెరువులు పెద్ద ఎత్తున నిర్మాణం చేసే కార్యక్రమం చేయాలని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.
మ.12.40

శ్రీ గుమ్మడి నర్సియ్య :- అధ్యక్షా, ఈ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం. పోయినసారి ''ఈనాడు '' పత్రిక పిలుపు నివ్వడంతో కొంత జరిగింది. ఆ ఇన్‌ఫ్లుయెన్సుతో గవర్నమెంటు గాని, సహకరించినట్లయితే ఇంకా మెరుగ్గా ఉంటుందని అనుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, ప్రతి దానికీ ( కాంగ్రెసు పక్షాన్ని ఉద్దేశించి) ప్రతిపక్షం వారు మాకు ముందు అవకాశం కావాలని అడ్డుపడుతూ ఉండేవారు. మరి ఇంత మంచి సబ్జెక్టు మీద మాట్లాడుతూ వుంటే వారు మాట్లాడటం లేదు. నాకనుమానంగా ఉంది, వారికి నీరు-మీరు అక్కర్లేదేమో వేరే ఏదైనా కావాలేమో ననిపిస్తోంది. అందుకోసమే మాట్లాడటం లేదేమో. కనీసం ప్రతిపక్షనాయకులు లేరు. అందరికన్నా ముందు మాట్లాడవలసిన వారు. అంటే నీరుకి బదులుగా వేరే ఏదైనా కావాలేమో, అందుకోసమే మాట్లాడటం లేదేమోనని అనుమానంగా ఉంది.

శ్రీ గుమ్మడి నర్సయ్య :- ఈసారి చెప్పుకునేదానికి కాకుండా చర్యలు కూడా ఉండేలా ఈ కార్యక్రమం చేయాలి. మనకు చాలా పురాతన చెరువులున్నాయి. వాటిలో పూడికల వల్ల నీరు తక్కువ ఉంటున్నాయి. నీళ్లు సరిపోవడం లేదు. అటువంటి చెరువులలో పూడికలు తీయాలంటే నీరు-మీరు కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. అంటే ఆ పనులు చేయడానికి పోయినసారి పెద్దరైతులు బాగా చేస్తున్నారు. కాని పాపం చిన్న రైతులు చేసుకోలేకపోయారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి గవర్నమెంటు చేయూత నిస్తే అవుతుంది. పెదరత్తయ్య గారు చెప్పినట్లు మెషినరీతో చేయడానికి అవకాశం కల్పించాలని మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో ఇప్పుడు వ్యవసాయానికి నీళ్లు కాకుండా త్రాగడానికి కూడా నీళ్ల ఇబ్బంది ఉంది. కారణం ఏమిటంటే, మా వద్ద సింగరేణి కాలరీస్ వారు నా నియోజకవర్గంలో సగంపైగా ఓపెన్ కాస్ట్ క్వారీ చేస్తున్నారు. దాని వల్ల మొత్తం తవ్వడం వల్ల ఆ ప్రభావం వల్ల గ్రౌండు వాటర్ పూర్తిగా డౌన్ అయింది. ఎక్కడ బోరు వేసినా, బావి తవ్వినా నీరు దొరకని పరిస్థితి. చెరువులు కూడా డ్రై అవుతున్నాయి. ఆ నీరంతా క్వారీ లోకి పోయి చెరువులు ఎండిపోతున్నాయి. అందుకోసం ఆ ప్రాంతంలో ఉన్న చెరువులన్నింటినీ పూడికలు తీయడానికి చర్యలు తీసుకోవాలి.

అలాగే కొన్ని మంచి వనరులు వృధాగా పోతున్నాయి. ముర్రేడు, కిన్నెరసాని, పాకాల, అలిగేరు, ముత్యాలమ్మ వాగు వంటివి చెరువులకు సంబంధం లేకుండా గోదావరిలో కలిసి వృధాగా పోతున్నాయి. వాటికి ఆనకట్టలు కట్టి, చెరువులకు కాలవలు తవ్వే ఏర్పాటు చేసే ఆలోచన గవర్నమెంటుకు ఉందా? ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

అలాగే మనకున్న వనరులకు ఇంతకు ముందు 3 సంవత్సరాలకు, 5 సంవత్సరాలకు రిపేర్లు చేసేవారు. ఇప్పుడదేం లేదు. మాట్లాడితే నిధులు లేవనే సాకు చెబుతున్నారు అధికారులు. పాత చెరువులకు రిపేర్లు అంటే, పూడికలు తీయడం అవుతుంది. కట్టలను బలోపేతం చేయడం అవుతుంది. నిధులు లేవని 15 –20 సంవత్సరాల నుంచి రిపేర్లు చేయడం లేదు. మరమ్మతులు చేయడం లేదు. ఈ పథకంలో ఆ అవకాశం కల్పిస్తారా లేదా చెప్పాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి (దొమ్మాట):- అధ్యక్షా,'' వరల్డ్ వాటర్ డే '' జరుపుతున్న సందర్భంగా ఈ నీరు–మీరు గాని, వాటర్‌షెడ్ గాని, గౌరవ ముఖ్యమంత్రి గారు రెండు మూడు సంవత్సరాల నుంచి ఎంతో ప్రాధాన్యత నిచ్చి జరుపుతున్నారు.

తమరు (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) అక్కడ కూర్చున్న సభ్యులకే కాక మాట్లాడే వారందరికీ కొంచెం టైము ఇవ్వాలి. ఈ సభలో అందరం సభ్యులమే, అందరికీ సమాన హక్కు ఉంటుంది. ఇది సీటులో కూర్చున్న అందరూ ఆలోచించాలి.

ఒక్కళ్లు వచ్చినవాళ్లు ఆ ఒక్కరూ లీడరై, ఇద్దరు వచ్చి ఒక్కరు లీడరై, వాళ్లే మాట్లాడుతూ, వాళ్లే మేధావులనుకోవడం పొరబాటు. వాళ్లకే అన్నీ వస్తాయని అనుకోవడం పొరబాటు. బైట ఏమి చెప్పినా ఇక్కడ మాట్లాడితే రోజూ టీవీలో కనపడటమే గాని నియోజకవర్గంలో చేసిందేమీ లేదు. ఆ సీటులో ఉన్నందు వల్ల అందరకూ మాట్లాడే హక్కు రావాలి. ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వాలి. మీరు కూడా ఇక్కడ నుంచి వెళ్లినవారే. అదే దృష్టితో ఇటువైపు చూడాల్సివస్తుంది.

వాటర్ షెడ్ ప్రోగ్రాము గురించి ఏ ముఖ్యమంత్రి పట్టించుకోకపోయినా చంద్రబాబు నాయుడు గారు వచ్చేక, ఈ రాష్ట్రంలో అప్ ల్యాండు ఏరియాలకు సాగునీరు, త్రాగునీరు ఇవ్వడం, ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఎట్లా ఆదా చేయాలి, ప్రొడక్షను కాస్టు ఎట్లా తక్కువ చేయాలి అనేది, రైతులకు 40 శాతం కరెంటు ఇవ్వడం గాని అన్నీ చేస్తున్నారు. మేము కమిటీలతో వెళ్లినపుడు ఎలక్ట్రిసిటీ బోర్డు సర్వనాశనం చేసిందని అక్కడి వాళ్లు చెప్పడం, గవర్నమెంటు సబ్సిడీతో వేరే రాష్ట్రాల నుంచి పర్చేజ్ చేసి రైతులకు ఇవ్వడం అనే సమస్య – ఇవన్నీ కూడా నీరు– మీరు మీద ఆధారపడి ఉంటాయి.

ఈ నీరు–మీరు కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు దయచేసి, నాబార్డు గురించి చెప్పకండి. అయ్యేదైతే ఈ రెండున్నరేళ్లల్లో అయ్యేది. వాళ్ల లోనుతో కొన్ని సమస్యలున్నాయి. దానికి నీరుమీరు కార్యక్రమంలో మీరిచ్చిన 20 శాతం, పబ్లిక్ కాంట్రిబ్యూషను 40 శాతం డబ్బులు ఇవ్వండి. 40 శాతం రైస్ ఇస్తే రెండు నెలల్లో ఈ ప్రోగ్రాము చేస్తాము. నెక్స్ట్ ఇయర్‌కు రిజల్టు చూపిస్తాము. ఫుడ్ ఫర్ వర్కు కింద సెంట్రల్ గవర్నమెంటు కింద గానీ, మార్కెట్ కమిటీ కింద గానీ నిధులు 40 శాతం సమకూర్చి, ప్రోగ్రాము చేస్తే రెండు మూడు నెలల్లో అవుతుంది. డిపార్టుమెంటు వాళ్లు సర్వే చేసి, నాబార్డు వాళ్లు సర్వే చేసి, ఇన్స్పెక్షను చేసేసరికి జూన్ అవుతుంది. ఆ

లోపల పని కాదు. దయచేసి ముఖ్యమంత్రి గారిని కోరేది, అప్ల్యాండు ఏరియాలో ఇన్ని సమస్యలు వచ్చాయి. మంచి నీటి సమస్య వస్తోంది. కాబట్టి రూ.2 కోట్లు జిల్లాకు అడుగుతున్నాము. ప్రతి సంవత్సరం కోటి, రెండు కోట్లు డబ్బు వేస్తు అవుతోంది, పవరు వేస్టవుతోంది.

ఈ వాటర్షెడ్ మంచి ప్రోగ్రాము. అందుకు ముఖ్యమంత్రి గారిని అభినందించవలసిందే. సందేహం లేదు. చెక్ డ్యాముల్లో ఒక చిన్న సమస్య ఉంది. వాటర్షెడ్ ప్రోగ్రాములో చెక్ డ్యామ్సు, పెర్కొలేషను ట్యాంక్సుకు ఋతు పవనాలలో వర్షాలు రావడం లేదు. కేవలం సైక్లోనులో వర్షాలు వస్తేనే వస్తాయి. ఫారెస్టు డిపార్టుమెంటులో చెక్ డ్యామ్సు, పెర్కొలేషను ట్యాంక్సు కట్టమంటే, ఫారెస్టు డిపార్టుమెంటులో ల్యాండు సబ్మెర్జి అవుతోంది. సెంట్రల్ గవర్నమెంటు పర్మిషను కావాలంటున్నారు. దానికి పర్మిషను అవసరం లేదు. పది ఎకరాల భూమి పోతే ఎటూ నాలుగు కిలోమీటర్లు రీచార్జి అయి ఫారెస్టు పెరగాలి. చెట్లు పెట్టిన దాని కంటే అది ఇంపార్టెంట్.

ముఖ్యమంత్రి గారిని ఒకటే కోరుతున్నాను. మనం ఎక్కువ చెట్లు పెట్టే బదులు ఉన్న చెట్లను బాగుండేలా చేసుకోవాలి. వర్షాకాలంలో ఈ 4 నెలల్లో ఒక్క మీటరు పెరుగుతాయి. వర్షాకాలం తర్వాత 8 నెలల్లో ఒక్క చెట్టూ పెరగదు. చెట్లు పెరగనపుడు ఉన్న ఫారెస్టులో ఉండే చిన్న చిన్న వర్రెలు, వాగులకు డబ్బు ఇస్తున్నారు. ఇప్పుడమే కాదు, ఈ ఫారెస్టు డెవలప్ చేస్తే ఇంకా ఒకటి రెండు సంవత్సరాలలో బాగాడెవలప్ అవుతుంది. ఋతుపవనాలతో వర్షాలు వస్తాయి. వస్తే వాటర్షెడ్ ప్రోగ్రాము సక్సెస్ అవుతుంది. ఫారెస్టు డిపార్టుమెంటులో సబ్మెర్జి అయితే, గౌరవ మంత్రి గారు చెబుతున్నారు, చెట్లు పెట్టవచ్చు. తెల్లమద్ది అనే చెట్లు పెడితే నష్టం రాదు. దానిలో ఉండే ఫారెస్టులో ఒక సంవత్సరం చేసి చూపించండి. మనం చెట్లు పెట్టే కార్యక్రమం కాకుండా ఉన్న ఫారెస్టును డెవలప్ చేస్తే, నీరు మీరు కార్యక్రమం ద్వారా చెక్ డ్యామ్సు, పెర్కొలేషను ట్యాంక్సుతో అక్కడ బాగా సమృద్ధిగా చేసి, నాబార్డుతో కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ నీరు–మీరులో 20 – 40 స్కీము ఇచ్చి చేయాలి.
మ . 12 . 50

దీనికి జూన్ 15 వరకు సుమారు రెండున్నర మాసాలు ఈ కార్యక్రమం పెడితే, వచ్చే సంవత్సరం కార్యక్రమం ముఖ్యమంత్రి గారికి బాగాతెలుసు . ఈ కార్యక్రమం ఇవ్వాలని కోరుకుంటూ, నీరు మీరు, వాటర్ షెడ్, అప్ ల్యాండ్స్ కార్యక్రమాలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ప్రజాస్వామిక సూత్రాలు, రాజ్యాంగ సూత్రాలు ఆలోచన లేకుండా ఏదిబడితే అది మాట్లాడేవారిని వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను . అరుచుడే ప్రధానం . అరుచుడే వృత్తి . వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను .

అధ్యక్షా, ఈ కార్యక్రమం మంచి కార్యక్రమం కాదని అనలేదు . ఇది మంచి కార్యక్రమమే . కానీ వరల్డ్ వాటర్ డే సందర్భంగా దీనిని చేస్తున్నారు . కొన్ని సూచనలు చేయదలచుకున్నాను . లోపాలు తమరిద్వారా ప్రభుత్వదృష్టికి తేదలచుకున్నాను . స్తుతించుకోవడం గొప్ప అనుకుంటే స్తుతించుకోండి . కాదని అనడంలేదు . నీరు మీరు ద్వారా చెరువు 40, 50 ఎకరాలు ఉంటే మధ్యలో ఒక అర ఎకరం చేస్తున్నారు . మళ్లీ వర్షాలు రాగానే పూడిపోతున్నది . ఆ రకంగా రెండు సంవత్సరాల నుండి జరుగుతున్నది . అందుచేత సభ్యులు కాన్షస్ పర్మిట్ చేస్తే ఆలోచించండి . అటువంటి వారికి ఇవ్వడం వలన ధనం కూడా దుర్వినియోగం అవుతున్నది . ఛానల్స్ కూడా చేయించినపుడు మొత్తం కట్ట అంతా చేయించండి . దీనివలన ప్రయోజనం ఉంటుంది . ఇంకొక విషయం నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తేదలుస్తున్నాను . నాకు తెలిసిన లెక్కల మేరకు, నాకున్న నోటీసు ప్రకారం 75 వేల చెరువులు ఉన్నాయి . దీంటో 30 వేలు మాత్రమే ఇప్పటివరకు రిపేర్ అయింది . మిగతావి రిపేర్ కాకుండా ఉన్నాయి . వాటి విషయం కూడా ఆలోచించండి . ఇంకొక విషయం ఈ చెరువులు, నీరు మీరు

కార్యక్రమం ఇప్పుడు వచ్చింది కాదు. పెద్దలు ఇందులో మీరు పూర్తిగా తెలిసి ఉండాలి మీరు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినవారు. ప్రతి వ్యవసాయ బావి దగ్గర కుంట ఉంది, అది ఎప్పుడో డిజైన్ చేసి పెట్టుకున్నారు. పరాయి వాడైనా మనలను ఏలిన నిజాం నవాబు కుంటలకు, చెరువులకు ఎక్కువ ప్రాధన్యం ఇచ్చాడు. కాని జనాభా పెరుగుతున్నప్పుడు, కొత్త వ్యవసాయం పెరుగుతున్నప్పుడు బావులు పెరిగి, గొట్టం బావులు పెరిగిన తరువాత ఇది లేకుండా పోయింది. దీనికి తగినవిధంగా కుంటలు డెవలప్ చేసుకోవలసిన అవసరం ఉందా లేదా ? అని ఆలోచిస్తే కట్టవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. నీరు వెళ్లకుండా నియంత్రించే దానికి సంబంధించి నిన్న మొన్న సెలక్ట్ కమిటీకి వచ్చిన బిల్లు చర్చ ప్రారంభమయింది. ఎక్కడ నియంత్రించాలో దాని దగ్గర ఖచ్చితంగా ట్యాంకుల కోసం, పెర్కొలేటర్ ట్యాంకుల కోసం ఏదో ఒక పద్ధతిని ఇమీడియట్‌గా సజెస్ట్ చేస్తే, వచ్చే నీరు నిల్వచేసుడానికి వీలుంటుంది. ఇంకొక విషయం ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు. నాగార్జున సాగర్ ద్వారా కృష్ణానీరు తగ్గుతూ వస్తున్నది. రావడంలేదు. ఇక ఆశ వదులుకునే పరిస్థితి వస్తుందేమో. గోదావరి పొంగి సముద్రంలోకి పోతున్నది. గోదావరి అథారిటీ ఛైర్మన్ ముఖ్యమంత్రి గారే. దీనికి తగినవిధంగా ఈ వాటర్ ఆపుదాము,నీరి మీరు పేరుతో సంరక్షిద్దాము గానీ ప్రభుత్వ బాధ్యత ప్రాజెక్టులకు సంబంధించి సముద్రంలో కలిసే నీళ్లకు ,పత్యేకించి గోదావరి వాటర్ కోసం కరువు ప్రాంతాలలో, తెలంగాణాప్రాంతంలో, మిగిలిన కొన్ని ప్రాంతాల్లో గోదావరి నీళ్లకు సంబంధించి దీనికోసం ప్రత్యేకమైన ఎఫర్ట్ పెట్టండి. వరల్డ్ వాటర్ డే కాబట్టి, గోదావరి వాటర్ అథారిటీకి ఛైర్మన్ కాబట్టి ఒక ప్రకటన చేసి దీనికి ఒక టైం బౌండ్ ప్రోగ్రాం ఏ రకంగా చేద్దామని ప్రయత్నించిచితే ఇంకా హర్షించేవాళ్లం. తమరిద్వారా కోరేది స్తుతించడంలో గొప్పదనం లేదు. మీరు చేస్తున్న గొప్ప మేము కాదని అనడంలేదు. నాబార్డుకు సంబంధించి కొన్ని విషయాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి తేవాలి. రు 20 లక్షలు ఇచ్చి 5, 6 చెక్ డ్యాంలు కట్టండి, ఎక్కువ గ్రామాలు కవర్ అయే విధంగా చూడండి అంటే ఇది సాధ్యపడడంలేదు. 100 నుండి 150 మీటర్లు వాగులో సిమెంటు కాంక్రీటు డిజయిన్‌లో మార్పు చేయించాలని ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. ఆ మార్పు వస్తే మనం ఇచ్చే డబ్బు ఉపయోగపడుతుంది. డబ్బు కూడా దుర్వినియోగం కాకుండా ఉంటుంది. ఇది ఆలోచించండి. నాబార్డు నిబంధనల మేరకు తక్కువ ఎమౌంట్‌తో ఎక్కువ గ్రామాలు కవర్ కావాలంటే దుర్వినియోగం జరుగుతున్నది. వాటర్ షెడ్ ఇచ్చి చూస్తున్నాము. ఈ రకంగా చేస్తున్నాము అవలత ఉన్న ప్రతిపక్షాలు కాదని అంటున్నాయి అని భావించవచ్చు. ఇప్పటికి ఎంత వాటర్ టేబుల్ మిగిలిందో చూచాము. ఇంకుడుగుంతలు చూచాము. ఇది ప్రచారానికి పనికివస్తుంది. అయినా దీనికి ఆందోళన పడవలసిన పనిలేదు. తమరిద్వారా మనవిచేస్తున్నాను. పెద్ద ప్రాజెక్టులకు తగువిధమైన ప్రాధాన్యత ఇవ్వాలి. పెద్ద ప్రాజెక్టులు కట్టకుండా ఈ నీరుమీరు కోసం మీ భాగస్వామ్యం ఇవ్వండి అంటే ఇస్తామనే ప్రజలు అంటున్నారు. ఒకవైపు నుండి ప్రధానమైన గోదావరి నీటి అథారిటి ఛైర్మన్‌గా ఒక కార్యక్రమానికి ప్రయత్నం చేయాలని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ జె రత్నాకర రావు (బుగ్గారం): అధ్యక్షా, ప్రపంచ నీరు దినోత్సవం సందర్భంగా ఈరోజు ప్రత్యేకంగా అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు చెబుతూ, ఈ కార్యక్రమం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఏరియాలో ఈ నీరు మీరు కార్యక్రమం తీసుకోవడంలేదు. మా దగ్గర నీరు వస్తుంది కాబట్టి అక్కడ అవసరంలేదనే మాట చెబుతున్నారు. మా దగ్గర ప్రతి గ్రామానికి 3, 4 చెరువులు, కుంటలు ఉన్నప్పటికీ అక్కడ నీరు నిల్వ ఉండే పరిస్థితి లేదు కాబట్టి ఈ నీరు మీరు కార్యక్రమం క్రింద ఆ పనులు తీసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అక్కడ ప్రాజెక్టు యశ్వంతరావు పేట ప్రాజెక్టు నిజాం పరిపాలనలో ఎన్ని కోట్లకు కట్టారో నాకు తెలియదు గానీ ఇప్పుడు రు 100 కోట్లు పెట్టినా అది పూర్తయ్యే అవకాశం లేదు. నీరు వృధాగా పోతుంది గానీ ఏ మాత్రం కూడా సాగునీరు రాని పరిస్థితి. ఈ విషయం పోచంపాడు ప్రాజెక్టు అధికారుల దృష్టికి చాలాసార్లు తీసుకుని వెళ్లడం జరిగింది. సుమారు రు 1 కోటి ఖర్చుచేస్తే, 50 వేల ఎకరాల వరకు సాగయ్యే పరిస్థితి ఉంది కాబట్టి ఇటువంటి కార్యక్రమాలు తీసుకోవాలి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు గోదావరిలోక వృధాగా పోతుంది. దీనిని ఆపడానికి మధ్య మధ్య చెక్‌డ్యాంలు కడితే అక్కడ 30, 40, 50 ఎకరాల వరకు సాగయ్యే పరిస్థితి ఉంది. చిన్నచిన్న రైతులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. కాబట్టి ఇటువంటి కార్యక్రమాలు తీసుకోవాలని కోరుతున్నాను.

చెరువు లోతు చేసే కార్యక్రమం కూడా లేబర్ ద్వారా పూర్తిగా సాధ్యపడదు . డబ్బును బట్టి మండలానికి 2, 3 చేయించుకోవాలి . ప్రత్యేకంగా ఒకచోట లోతుచేస్తే కూలే అవకాశం కూడా ఉంది . ముఖ్యమంత్రిగారిని కోరేది, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఏరియాలోని చెరువులు కుంటలు పూడిక తీయించేందుకు అనుమతించాల్సిందిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీమతి బి శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ)ః అధ్యక్షా, ఈ నీరు మీరు కార్యక్రమాన్ని ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధిస్తున్న నియోజకవర్గాల్లో ఆళ్లగడ్డ ముందుంటుందని మీద్వారా అందరికీ తెలియజెస్తున్నాను . ముఖ్యంగా మా కర్నూలు జిల్లాలో ఆళ్లగడ్డ, నందికొట్కూరు లలో ఈ కార్యక్రమం చాలా బాగా ఉపయోగించుకోవడం జరిగింది . ముఖ్యమంత్రిగారు ఈ సందర్భంగా నా నియోజకవర్గాన్ని సందర్శించినపుడు మెచ్చుకోవడం కూడా జరిగింది . అక్కడ దాదాపు 300 క్యూబిక్‌మీటర్ల మట్టిని డీసిల్ట్ చేయడం జరిగింది . ఇది చాలా మంచి కార్యక్రమం . దీనిని గురించి ఏ ఒక్కరూ వేరేవిధంగా మాట్లడే అవకాశం లేదని తెలియజేస్తు, ఉదాహరణకు ఈ కార్యక్రమానికి సంబంధించి నా నియోజకవర్గంలోని గోవిందపల్లిలో 6 వేల జనాభా వున్నారు . దాదాపు 40 బోర్లు వేయిస్తే ప్రతి సంవత్సరం వేసవికాలం లో 2 బోర్లు పనిచేస్తాయి .

మ.1.00

మిగతా బోర్లన్నీ కూడా ఎండిపోయేవి. దానిని పోయిన సంవత్సరం నీరు మీరు కార్యక్రమంలో అక్కడ వున్న ఒక కుంటను బాగు చేసుకోవడంవల్ల ఆ గ్రామంలో వుండే ప్రజలందరూ కూడా మీరు మా గ్రామంలో దాదాపుగా రు.30.00 లక్షలతో డవలప్‌మెంట్ చేసారు కాని, అదంతా ఒక ఎత్తు అయితే, మీరు చేసిన ఈ నీరు మీరు కార్యక్రమం ఒక్కటీ ఒక ఎత్తు అని ఐకమత్యంగా ఆ గ్రామస్తులు అందరూ చెప్పడం జరిగింది. దానితోపాటుగా ఈ రోజు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో డీ–సిల్టింగ్‌కు సంబంధించి ప్రజల భాగస్వామ్యం వుండాలని అంటున్నారు. పెద్ద రైతులు వున్న గ్రామాలలో ఇది బాగా జరుగుతోంది కాని చిన్న చిన్న రైతులు వుండి, ట్రాక్టర్లు కూడా లేని రైతులు వున్న చోట్ల ఆ కార్యక్రమం బాగా జరగడం లేదు కాబట్టి అటువంటి చోట్ల ప్రభుత్వం డీ–సిల్ట్ చేయడానికి సహాయం చేస్తుందా?

ప్రతి గ్రామానికీ ఒక కుంటను ఏర్పాటు చేయాలని, ఒకవేళ అక్కడ సైట్ లేకపోతే ఎండోమెంట్స్ ల్యాండ్ వుంటే అది కాని, లేకపోతే వేరే విధంగా కాని ఒక ఎకరం ల్యాండ్‌ను అక్వైర్ చేసి, ప్రతి గ్రామానికీ ఒక కుంటను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కూడా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే చెయిన్ ఆఫ్ ట్యాంక్స్ చాలా ముఖ్యం. పైన వున్న చెరువుల నుంచి క్రింద చెరువులలోకి నీరు నింపుకునేలా చైన్ ఆఫ్ టాంక్స్ ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యం. దీనిని కూడా ఈ ప్రోగ్రామ్‌లో కలపాలని ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. ఈ చెరువులు అన్నీ పూడుకుపోవడంవల్ల ఆ ల్యాండ్‌ను పట్టాలుగా ఇవ్వడం జరిగింది. అక్కడ వున్న పట్టాలను క్యాన్సిల్ చేసి వారిని ఖాళీ చేయించాలంటే చాలా సమస్యలు వస్తున్నాయి కాబట్టి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి, ప్రత్యామ్నాయంగా వారికి వేరే చోట పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మరొక్కసారి ఇంత మంచి ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.దుర్గా ప్రసాదరావు(గూడూరు) ః అధ్యక్షా, ఈ రోజు వరల్డ్ వాటర్ డే సందర్భంగా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం చాలా మహత్తరమైనది. ఈ కార్యక్రమంలో సోదరులు అందరూ మాట్లాడారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత నీటి సంఘాలను పెట్టిన తరువాత ప్రతి గ్రామంలో, ప్రతి చెరువుకూ ఎంతో కొంత మరమ్మతు

జరగడం అనేది ప్రారంభమైనది. అదే విధంగా ఎటువంటి ఆలనా పాలనకూ నోచుకోని పంచాయతీరాజ్ టాంకులకు కూడా మరమ్మతులను, నాబార్డ్ నుంచి కాని, ఇంకొక విధంగా కాని ఫండ్స్ ఇచ్చి చేపట్టడం జరిగింది.

అయితే చెరువులను నిర్మించిన తరువాత కొన్నిటికి గ్రావెల్ కోటింగ్ లేకుండా, గ్రావెల్ ప్యాకేజ్ తీసివేసి కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించిన చెరువులను అభివృద్ధి పరచడానికి ఇబ్బందికరమైన పరిస్థితి వుంది. ఎందుకంటే, చెరువులను ఫార్మేషన్ చేసి ఒదిలేస్తే లాభం లేదు. దానికి కన్‌సాలిడేషన్ వుండాలి, దాని మీద ఒక గ్రావెల్ ప్యాకేజ్ వున్నపుడే ఆ చెరువు కట్ట సక్రమంగా వుంటుంది. ప్రతి గ్రామంలో కూడా ఒక కోనేరు, దేవస్థానం వుండడం పరిపాటి. వాటికి ఎటువంటి ఆలనాపాలనా లేదు. ఎండోమెంట్స్‌కు సంబంధించిన స్టాటిస్టిక్స్ చూస్తే చాలా స్వల్పంగా వుంది. దానికి కారణం, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు, మిగతా స్టాఫ్ వుంటారు.

అదే ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌లో గుంటలకు కాని, కోనేర్లకు కాని, మరమ్మతులు చేయాలంటే అధికారులు వుండరు. పంచాయతీరాజ్‌లో వీటిని చేర్చినట్లయితే, ఆ డిపార్ట్‌మెంట్ అధికారులు రెగ్యులర్‌గా వచ్చి ఆ గ్రామంలో వుండే వాటిని చూస్తారు కాబట్టి కోనేర్లను కూడా ఈ కార్యక్రమంలో ఇన్‌క్లూడ్ చేయాలి. కొన్ని చోట్ల దేవస్థానానికి సంబంధించిన భూములు వున్నాయి. 20 ఎకరాలు, 30 ఎకరాలు మేరకు ఆ కుంటలను ఆక్రమించి చేసేస్తున్నారు. అక్కడ కల్టివేషన్ జరగడం లేదు. కుంటలను డీ సిల్టింగ్ చేసి, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ఆధీనంలోకి తీసుకురావాలని కోరుతున్నాను.

ఈ జన్మభూమి కార్యక్రమంలో వున్న చెరువులన్నీ మరమ్మతులు చేసాము. నీరు మీరు కార్యక్రమంలో సప్లయ్ ఛానల్స్ చేసాము. కొన్ని చోట్ల స్ట్రక్చర్స్ కట్టవలసిన అవసరం వుంది. అక్కడ కాంక్రీట్ వర్క్స్ చేయాలంటే, పాజిబులిటీ వుండదు, రూల్స్ ప్రకారం కుదరదని అంటున్నారు. దానిని కూడా ఎగ్జామిన్ చేసి కాంక్రీట్ వర్క్స్‌కు కూడా ఇంపార్టెన్స్ ఇచ్చి నీరు మీరు కార్యక్రమంలో ముఖ్యమైన వర్క్స్‌గా తీసుకోవాలి.

ముఖ్యంగా ఈ రోజు బ్రాంచ్ కెనాల్స్ వున్నాయి. వాటిని కూడా నీరు మీరు కార్యక్రమం క్రింద చేర్చి, ముత్యం రెడ్డిగారు చెప్పినట్లుగా ఒక టై అప్ చేసినట్లయితే, అనుకున్న ప్రయోజనం చేకూరుతుంది.

డా. జి. ఉమ (తెనాలి): అధ్యక్షా, వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఈనాడు నీరు మీరు కార్యక్రమం గురించి చర్చించుకుంటున్నాము. మా ప్రాంతంలో నీటి ఎద్దడి లేకపోయినా, కొన్ని వాస్తవాలను మనమందరమూ తెలుసుకోవలసిన అవసరం వుంది. కొన్ని ప్రాంతాలలోని ప్రజలు వారు ఆర్జించిన ధనాన్ని నీటికి కేటాయించిన పరిస్థితిని ఈనాడు కూడా మనం చూస్తున్నాము. అయితే, ఈనాడు మనం త్రాగునీటికి ఎంత ప్రాధాన్యతనిస్తున్నామో, దానితో సమానంగా సాగునీటికి కూడా ప్రాధాన్యతనిస్తూ మనం ముందుకు వెళుతున్నాము. సాగునీటి వ్యవస్థలోఎంత నీటిని వృధా చేసుకుంటున్నాము అన్న ఆలోచన కూడా ఈనాడు ఈ సభ ముందు వుంచాలి. స్ప్రింక్లర్ విధానంవల్ల కాని, డ్రిప్ ఇరిగేషన్ వల్ల కాని, వాటర్ వేస్టేజ్‌ను అరికట్టవలసిన అవసరం వుంది.

నీరు మీరు కార్యక్రమం ద్వారా ప్రతి ప్రాంతంలో సామాజిక, సాంఘికాభివృద్ధి ఎంతో జరిగింది. కుల మతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా చాలా ప్రాంతాలలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. వీటన్నిటి కంటె ముఖ్యంగా వాటర్ కన్‌జర్వేషన్‌కు కూడా మనం ప్రాధాన్యతనిస్తే, వాటర్ సోర్స్ నుంచి వస్తున్న నీటిని వేస్టేజ్ ఎక్కడైతే జరుగుతోందో, దానిని కూడా అరికడితే, మనం పడే ప్రతి నీటి బొట్టును ఇంకింపచేయడమే కాకుండా దానిని సరిగ్గా ఉపయోగంలోకి తీసుకురావచ్చును.

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడ్గుల): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి కార్యక్రమాన్ని ఈవాళ ప్రవేశపెట్టినందుకు వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ముఖ్యంగా చెరువుల గురించిన నాకున్న అనుభవంతో చెబుతున్నాను, అనేక చెరువులు బ్రీచ్ అవుతూ వుంటాయి. దానికి కారణం ఏమిటంటే సర్‌ప్లస్ వాటర్ ప్రిజెర్వ్ చేసే ప్రొవిజన్స్ లేకపోవడంవల్ల చెరువులు బ్రీచ్ అవుతున్నాయి. ఆ రకమైన ప్రొవిజన్స్ పెట్టడంవల్ల బ్రీచెస్‌ను అరికట్టడం సాధ్యమవుతుంది. రిజర్వాయర్ విషయానికి వస్తే, చాలా రిజర్వాయర్స్‌లో సిల్ట్ వచ్చి అవి కొన్నాళ్లకు నిరుపయోగంగా అవుతున్నాయి. సిల్ట్ రాకుండా ఎలా చేయాలి అనేది కూడా ఒక కార్యక్రమం. ప్రతి రిజర్వాయర్‌కు అవసరమైన చోట్ల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను కట్టడానికి ఆలోచన చేయాలి.

అదే విధంగా ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ వారు బ్రిడ్జిలను కడుతున్నారు. వాటికి బ్యారేజెస్‌ను తక్కువ ఖర్చుతో కట్టవచ్చు. ఆల్‌రెడీ పిల్లర్లు వుంటాయి కనుక గేట్లను నిర్మాణం చేసినట్లయితే అక్కడ నీటిని ఎక్కువగా ఉపయోగించుకునే అవకాశం వుంటుంది. ఆర్ అండ్ బి బ్రిడ్జెస్‌ను కట్టిన చోట్ల బ్యారేజెస్‌ను తక్కువ ఖర్చుతో నిర్మించినట్లయితే నీరు నిల్వ వుంటుంది. ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. దీనిని ఎవరూ వ్యతిరేకించరు. ఎవరైనా బుద్ధి లేని వాళ్లు వ్యతిరేకించాలి కాని, బుద్ధి వున్న వాళ్లు వ్యతిరేకించరు.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి (నల్లమడ): అధ్యక్షా, మానవ జీవితానికి, మనుగడకు, అతి ముఖ్యమైనది నీరు. ఏ రాష్ట్రమైనా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే నీటి వనరులు అతి ముఖ్యమని మీకు సభ ద్వారా మనవి చేస్తున్నాను. ముందు మీకు ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

పూర్వపు చరిత్రను జాగ్రత్తగా పరిశీలిస్తే, బొబ్బిలి యుద్ధం కాని, పల్నాడు యుద్ధం కాని, రాజ్యాల కోసమో, రాణుల కోసమో, లేక వారి ఆధిపత్యం కోసమో జరగలేదు. బాగా జాగ్రత్తగా పరిశీలిస్తే, నీటి కొరతవల్ల వచ్చిందని సభా ముఖంగా మీ అందరికీ గుర్తు చేస్తూ, మును ముందు రాష్ట్రాల మధ్య కాని, ప్రాంతాల మధ్య కాని, గ్రామాల మధ్య కాని, నీటివల్లే యుద్ధం వస్తుంది, మూడవ ప్రపంచ యుద్ధం వస్తే, నీటివల్లే వస్తుంది. కాబట్టి, నీటికి అత్యంత ప్రాముఖ్యతను ఇవ్వాలని గుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం దాదాపు 40 కోట్ల మంది ప్రజల పేదరికం తొలగించడానికి, వారి జీవన ప్రమాణాలను పెంపొందించడానికి ఎన్నో అసాధారణ కార్యక్రమాలను చేపట్టింది. వాటిలో నీరు మీరు కార్యక్రమం అతి ముఖ్యమైనది. మా జిల్లాలో చూస్తే, మొత్తం భారత దేశంలో జైసల్మేర్ తరువాత అత్యంత అల్పమైన వర్షపాతం మా జిల్లాలోనే వుంటుంది.
ము.1.10

ఈ జిల్లాలో 2300 ఎమ్.ఐ. పి.ఆర్. ట్యాం కులు, ఆరువేల ప్రయివేటు ట్యాంకులు ఉన్నాయి. ఇంతకు ముందు ఎన్నో చెరువులు, సప్లయి ఛానల్స్ పూడుకుపోయినా, కట్టలు బలహీనముగా ఉన్న గత పాలకులు పట్టించుకోలేదు. చంద్రబాబు నాయడు గారు "నీరు – మీరు" కార్యక్రమాన్ని చేపట్టి జిల్లాకి తోడ్పడ్డారు. అనంతపూర్ జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చెప్పాలి. నాబార్డు వారు రు.11కోట్లని కేటాయించారు. దాదాపు 188 ఫీడర్ ఛానల్స్, చెరువుల మరమ్మత్తులు, 794 చెక్ డ్యామ్స్, 68 ఫామ్ పాండ్స్ చేశారు. ఈ నీరు– మీరు కార్యక్రమం రాకముందు, అనంతపూర్ జిల్లాలో 2లక్షల 12వేల ఎకరాలు సాగులో ఉండేది. ఈ నీరు మీరు కార్యక్రమం వచ్చిన తరువాత, ఎమ్.ఐ. లో దాదాపు 90వేల ఎకరాలు, పి.ఆర్.లో 47వేల ఎకరాలు, ఒక లక్షా ముప్పై ఏడు వేల ఎకరాలను ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఏదేమైన, అనంతపురం ప్రజలు, ముఖ్యమంత్రి గార్కి కృతజ్ఞతతో ఉంటారని తెలియజేస్తున్నాను. వేదవతి రివర్ బి.టి. ప్రాజక్టు నిండిన తరువాత ఆ నీరు వృధాగా కర్నాటకకి వెళ్లేది. 15 లక్షల ఖర్చుతో కన్నేకల ట్యాంక్ ఛానల్ ద్వారా, పి.ఎ.బి.ఆర్.కు మూడు టి.ఎమ్.సి.లు అదనంగా వస్తుంది. 28 చెరువులు నింపుకొన్నారు. దాదాపు 6500 ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చింది. నేడు 70 కోట్లు అదనంగా పంట పండిస్తున్నారు. నీరు–మీరు కార్యక్రమం ప్రజలకు ఎంతగా

ఉపయోగపడిందో మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. నా నియోజకవర్గంలో, వం దమనేరు ప్రాజక్టు విషయంలో స్వయంగా ముఖ్యమంత్రి గారు హామి ఇచ్చారు. దానికి గాను రూ.18 కోట్ల పెట్టుబడి అవసరమౌతుంది. ఇది వస్తే వంద గ్రామాలకు మూడు మండలాలకు 50 వేల మంది ప్రజలకు త్రాగు సాగునీరు అదనంగా వస్తుంది. దాదాపు పది వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. ఈ ప్రాజక్టుని తొందరగా చేపట్టాలని కోరుతున్నాను. భూగర్భ జలాలు అతి తక్కువగా ఉండి, సముద్ర మట్టానికి 1800 అడుగుల ఎత్తు ఉన్న అనంతపూర్ జిల్లాను గుర్తించి చెక్ డ్యామ్‌లు, పాండ్స్, వాటర్ షెడ్ పథకాలను అదనముగా మంజూరు చేసి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రయత్నం చేయాల్సినదిగా కోరుతున్నాను. ప్రియతమ ముఖ్యమంత్రి గార్కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారు కనీ, విని ఎరుగని విధంగా అనంతపూర్ జిల్లాలో రూ.383 కోట్లతో ఒక ప్రత్యేకమైన ప్యాకేజీని ప్రకటించినందుకు జిల్లా ప్రజలు జీవితాంతము వరకు గుర్తుంచుకొంటారని తెలియజేస్తున్నాను. ప్రయివేటు ట్యాంకులు జిల్లాలో ఎక్కువగా ఉన్నాయి. నీరు–మీరు కార్యక్రమం గురించి విస్తృత ప్రచారం చేశారు. ఈనాడు పేపర్ చేపట్టిన 'జల యజ్ఞం' ప్రచారము ద్వారా మా జిల్లాలో ఒక లక్ష 30వేల ఎకరాలు వచ్చాయి. పత్రికా సంపాదకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పాఠశాలల్లో, ఆఫీసుల్లో ఇంకుడు గుంటలను ఎక్కువగా ఏర్పాటు చేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. జయపాల్ యాదవ్ (కల్వకుర్తి):– అధ్యక్షా, పూర్వ కాలంలో అభ్యుదయవాదులైన అశోక చక్రవర్తి, శాలీవాహన రాజులు, శ్రీకృష్ణదేవరాయలు, నైజాం సర్కారు కి సంబంధించిన రాజులు, చక్రవర్తులు కట్టించిన అనేక మైన చెరువులు రాష్ట్రం లో ఉన్నాయి. ప్రస్తుతం మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అటువంటి అభ్యుదయ భావంతో 'నీరు–మీరు' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర వ్యాప్తముగా పడ్డ ప్రతి వర్షపు చినుకు భూమిలోకి ఇంకే విధంగా కార్యక్రమాన్ని చేపట్టినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ చెరువులు గత నాలుగైదు వందల సంవత్సరాల క్రితంవి. వీటిలో పూడిక ఏర్పడి ఒండ్రు మట్టితో నిండిపోయింది. నూటికి నూరు శాతం నిలువ ఉండే చెరువుల్లో ఇప్పుడు 25 శాతం నిండుతున్నాయి. రైతులు వ్యవసాయం చేసుకొందామంటే నీరు అందడం లేదు. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ''నీరు–మీరు'' కార్యక్రమం చేపట్టినందువల్లచెరువులు పూడికి తీసి ఒండ్రు మట్టి ని తీసి పొలాల్లో వేసినందువల్ల పంటలు పడించుకోడానికి అవకాశం ఏర్పడింది. అందుకు నీటిని నిలువ చేసుకోడానికి అవకాశం ఏర్పడింది. రైతులకు ఉపయెగపడింది. నీరు–మీరులో సి.సి.టి వర్క్స్ చేపట్టడం జరిగింది. సి.సి.టి. వర్క్స్ వల్ల అడవిలో పందుల బారినుండి రైతులు వేసుకొన్న పంటలను కాపాడడానికి అవకాశం ఏర్పడింది. పసువులు, మేకలు అడవుల్లో వేసుకొన్న చెట్లని మేయకుండా అడ్డుకట్టగా కూడా ఈ సి.సి.టి. వర్క్స్ పనిచేస్తున్నాయి. గుట్టలపై నుండి జాలువారే నీరు ఆ సిసిటి కందకాల్లోకి చేరి పెర్కొలేటై బోర్లు బావుల్లో నీరు పెరిగింది. మెహబూబ్‌నగర్ జిల్లాలో మిడ్జిల్ మండలం, రాష్ట్రములో డార్క్ మండలం. వెలుదండ, కోయలకుంట, కొత్తూరు మండలాలు గ్రే మండలాలుగా ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో ప్రభుత్వ ప్రవేశపెట్టిన 'జన్మభూమి' 'నీరు –మీరు ' కార్యక్రమాల వల్ల ప్రథమ, ద్వితీయ స్థానంలోకి వచ్చిన సందర్భాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఎక్కువ బడ్జెటు కేటాయింపులు పెట్టి ఈ ప్రోగ్రామ్‌ని చేసినందువల్ల మా జిల్లాలో ఉన్న డార్క్ మండలాల్లో నీరు వచ్చి, రైతులు వ్యవసాయం చేసుకోడానికి అవకాశం ఏర్పడింది. మా జిల్లాలో జరిగిన సి.సి.టి.వర్క్స్ యొక్క బిల్స్ ఇంకా చెల్లించాల్సి ఉంది. ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని పరిశీలించాల్సినదిగా కోరుతున్నాను. వర్షాభావం తక్కువగా ఉన్న మా జిల్లాలో ఎక్కువ గా పనులుచేసి రైతాంగాన్ని అదుకోాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం నీరు–మీరు కార్యక్రమానికి అధికంగా నిధులు ఇచ్చి, మంచినీటి సమస్యను తీర్చడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. అప్పలనాయుడు(ఉత్తరాపల్లి) :– అధ్యక్షా, ఈ రోజు చాలా పవిత్రమైన రోజు. ఈ రోజు ప్రపంచ వ్యాప్తముగా ''జలమిత్ర'' కార్యక్రమాన్ని ప్రారంభించినటువంటి సందర్భంలో ముఖ్యంగా ఈ జలమిత్ర కార్యక్రమం వస్తుందా, రాదా అన్నది తెలియకపోయినప్పటికి, మన ముఖ్యమంత్రిగారు రెండున్నర సంవత్సరాల నుంచి ఈ నీరు–మీరు కార్యక్రమాన్ని ప్రారంభించడమే దీనికి నాందీ వాచకమని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, మన ముఖ్యమంత్రి గారి విశాలమైన ఆలోచనా సరళితో ఈ దేశానికి, ప్రజలకు కావాల్సిన కార్యక్రమాల్ని మననం చసుకోని, ఈ కార్యక్రమాన్ని ముందుగానే ప్రారంభించిన ఘనత మన ఆంధ్ర రాష్ట్రానికి, మన

ముఖ్యముఖ్యమంత్రి గార్కి దక్కుతుందని తెలియజేస్తున్నాను. ''నీరు–మీరు'' కార్యక్రమం ప్రారంభించాము. దేశంలో ఒక రకమైన మహత్తరమైన ప్రచారం దీనికి రావడం వల్ల, ఈ ప్రచారాన్ని అనుసరించి, నీరు – మీరు కార్యక్రమాన్ని అనుసరించే ఈ 'జల మిత్ర' కార్యక్రమం వచ్చిందని తెలియజేస్తున్నాను. ఈనాడు దేశంలో ఉన్నటువంటి అనేక ప్రాంతాల్లో దిక్కు మొక్కు లేని అనేక చెరువుల్లో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నీరు అందిస్తున్నారంటే, ఈ ఘనత మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గార్కే దక్కుతుందని తెలియజేస్తున్నాను. దేశానికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా, ప్రభుత్వ పక్షం వారు, ప్రతిపక్షం వారు పాటుపడాలి. అందరూ కలిసి సిమిష్టి కృషి చేయాలి. అలా చేసినప్పుడు రాష్ట్రానికి సరైన ఉపాధి కల్గుతుందని తెలియజేస్తున్నాను. ప్రతిపక్షం వారు కూడా తమ తమ అభిప్రాయాలు చెప్పవచ్చు. వారు కూడా సూచనలు చేయాల్సిన అవసరం ఉంది. అవసరం వచ్చినప్పుడు ప్రతిపక్షం ప్రతిపక్షంలాగా, స్వపక్షం స్వపక్షంలాగా ఉండి ఏదైనా విచారణ చేయాల్సివచ్చినప్పుడు, విమర్శలు చేయాల్సిన అవసరం ఉంది.

మ.1.20

ఉన్నటువంటి సద్విమర్శలు చేస్తూ, సరైన సలహాలు ఇవ్వడం కూడా ఆనవాయితీగా వుంది. మన రాష్ట్ర అసెంబ్లీ లో రావలసిన కార్యక్రమాలు చేస్తూ, అవసరం వచ్చినపుడు కార్యక్రమాలను అందరూ కలసి ఏక కంఠంతో చర్చించి, అనుసరించి ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించాలని మనవి చేస్తున్నాను. చిన్న చిన్న చెరువులు, పంచాయత్ చెరువులు , లింక్ ఛానెల్స్ ఉన్నాయి. ఒక చెరువు నుంచి ఒక చెరువుకు వచ్చిన నీటిని, పర్వతాల నుంచి వచ్చిన నీటిని వాడుకోవడం అన్న ఆనవాయితీ కూడా వుంది. దానికి కళింగ రాళ్లు ఎప్పుడో కట్టినవి అన్నీ ఇప్పుడు పోయాయి. ఫుడ్ ఫర్ వర్క్ వచ్చినపుడు, నీరు మీరు కార్యక్రమం వచ్చినపుడు ఈ కళింగ రాళ్లతో రాతి పనులు ఎక్కడా శాంక్షన్ కావడం లేదు. కేవలం మట్టి తో చేసిన కార్యక్రమాలే చేస్తున్నారు. కళింగ రాతి కట్టడాలు పోయిన చోట వా టిని కట్టవలసిన కార్యక్రమాన్ని చేయవలసిన అవసరం వుంది. ఈ ఛానల్స్ ద్వారా పర్వతాల నుండి వచ్చిన నీటిని పొలాలకు కాల్వల ద్వారా నీరు ఇచ్చే కార్యక్రమాలను పూర్తి చేయవలసిన అవసరం వుంది. ఏది ఏమైనప్పటికీ ఈ కార్యక్రమాలను గౌరవ ముఖ్య మంత్రి గారు భవిష్యత్తులో ఈ కార్యక్రమాలు కావాలని ముందుగా ఆలోచించి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :– అధ్యక్షా, ఈ నెల 8 వ తేదీన ప్రపంచ మహిళా దినం కూడా జరిగింది. ఆ రోజు కూడా మహిళలకు సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను చాలా పెద్ద ఎత్తున చేస్తున్నామని, మహిళా లోకాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకు రావడానికి వాళ్ల ఎంపవర్ మెంట్ విషయంలో అయితేనేమి, వారి స్వయం ఉపాధి కల్పన విషయంలో అయితేనేమి చాలా రకాల కార్యక్రమాలు చేస్తున్నామని ఈ ప్రభుత్వం చెబుతుందేమోనని ఆశించాము. ఆ రోజు మేము కూడా మాట్లాడదామని అనుకున్నాము. కానీ మమ్మలను సస్పెండ్ చేసి, ఈ హౌస్‌లో లేకుండా చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. సీనియర్ సభ్యులు కోళ్ల అప్పల నాయుడు గారు మాట్లాడుతూ, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఇటువంటి మంచి కార్యక్ర మాలు జరుగుతున్నప్పుడు మంచి విమర్శలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇంకా చక్కగా పని చేయడానికి అవకాశం కల్పించాలన్నారు. వారి అనుభవాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది. మా అనుభవాల సంగతేమిటో నాకు తెలియదుగానీ, ఇంతకు ముందు పెద రత్తయ్య గారు మాట్లాడుతూ '' రావణుడు సరిగా చేయలేని పనిని చంద్రబాబు నాయుడు గారు చేస్తున్నారు '' అని అన్నారు. సరే మంచిదే , ఏదో ఒకటి చేయనీయండి.

అధ్యక్షా, ఈ రోజు చాలా మంది మహిళలు వారి భర్తలు రైతులుగా వుండి ఆత్మహత్యలు చేసుకుంటే, తమ కుటుంబాలకు జరిగిన దీన గాధను అసెంబ్లీకి వచ్చి వినిపించాలని వస్తూ వుంటే, అదీ రైతు సంఘం తరపున , తమకు వున్న ఇబ్బందులను , సమస్యలను విన్నవించుకోవాలని వస్తూ వుంటే ఇక్కడికు వస్తున్న మహిళలు, భర్తలను కోల్పోయినప్పటికీ తమకేదో మంచి జరుగుతుందని, తమ గోడును ఇక్కడ వినిపించుకుందామని వచ్చారు. వారి గోడును విని కనీసం రూ. 50 వేలో లక్షో ఎక్స్‌గ్రేషియా

ఇవ్వమని ప్రభుత్వాన్ని కోరడం కోసం ఇక్కడికి వస్తూ వుంటే, అలాంటి మహిళలపై ప్రభుత్వం అతి దారుణంగా లాఠీ చార్జ్ చేసింది. వారిని అరెస్ట్ చేసింది. పోలీసు స్టేషన్స్‌లో వేయించడం చేసింది.

ఈ రోజు ప్రపంచ వాటర్ డే. వరల్డ్ వాటర్ డే జరుగుతున్న సందర్భంలో వారి కన్నీళ్లు తుడిచే కార్యక్రమాన్ని చేయమని , అలా వారి కన్నీళ్లు తుడిస్తే దేశం, రాష్ట్రం సుభిక్షంగా వుంటుంది. అటువంటి దీనురాళ్ల కన్నీటిని తుడిచే కార్యక్రమాన్ని చేయడం కోసం వారందరికీ ఎక్స్‌గ్రేషియా ఇచ్చే కార్యక్రమాన్ని గురించి మరొక సారి ఆలోచన చేయమని కోరుతున్నాము.

వరల్డ్ వాటర్ డే సందర్భంలో ఈ ప్రభుత్వం చేసే అన్ని మంచి కార్యక్రమాలకూ మాకు ఎటువంటి అభ్యంతరం లేదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఇరిగేషన్‌కు సంబంధించి ప్రాధాన్యం ఇవ్వమని రైతు సంఘం అడుగు తున్నది. ఇరిగేషన్‌కు సంబంధించి కృష్ణానదీ జలాలు, గోదావరీ నదీ జలాలు, వంశధార, పెన్నా నదీ జలాలు వాడుకోవడం విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఈ రాష్ట్రానికి ఉంది . అందుకు గాను టైమ్ బౌండ్ ఏర్పాటు చేసుకుని, ఖచ్చితంగా మూడు నాలుగేళ్లలో రాష్ట్రానికి సంబంధించిన సేద్యపు నీటి వనరులను ఉపయోగించుకు నేందుకు గాను చాలా గట్టి కృషి చేయాలని మనవి చేస్తూ వాటితోబాటు ఇతర కార్యక్రమాలను కూడా చేయాలని కోరుతున్నాను.

కాంటూర్ డ్రెంచెస్ గానీ మరో దానికి గానీ టిడిపి కార్యకర్తల దోపిడీకి ఆనకట్ట, అడ్డుకట్ట వేసి అన్ని రకాలుగా ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలను చేస్తే వారికి మా సంపూర్ణ సహకారం ఉంటుందని మరొకసారి సవినయంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, చాలా మంది చాలా మంచి సజెషన్స్ యిచ్చారు. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ బ్రీచెస్ గురించి చెప్పారు. వాటిని ఎప్పటికప్పుడు రిపేర్ చేయాలని చెప్పారు. ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ లో 390 ట్యాంక్స్ బ్రీచ్ అయ్యాయి. వాటిని బాగు చేయడానికి రూ. 58 కోట్లు ఖర్చు అవుతుంది. సెంట్రల్ కెలామిటీ ఫండ్ రిలీఫ్ నుంచి రూ. 25 కోట్లు గ్రాంట్ కింద ఇచ్చారు. రూ. 33 కోట్లు వాళ్లకు వున్న ప్లాన్ లో లేదా ఫుడ్ ఫర్ వర్క్ లో ఇచ్చి, రాబోయే జూన్ 30 లోపు దీనిని రిస్టోర్ చేస్తున్నాయి. ఆ విధంగా అన్ని ట్యాంక్ లను రిస్టోర్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఆ విధంగా ఈ డబ్బులు ఖర్చు పెడుతున్నాము. అదే విధంగా పంచాయత్ రాజ్ , మైనర్ ఇరిగేషన్ గురించి చాలా మంది మిత్రులు చెప్పారు. అవి 71 వేల చెరువులు వున్నాయి. మైనర్ ఇరిగేషన్‌లో వున్నాయి. దీనికి పోయిన సంవత్సరం రూ. 100 కోట్లు మనం ఖర్చు పెట్టాలని నిర్ణయించాము. అందులో రూ. 54 కోట్లు ఇప్పటికే ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరం మిగిలిన దానిని ఖర్చు పెట్టవలసి వుంది. ఎంత వీలైతే అంతా ఖర్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాము. పోయిన సంవత్సరం 4,600 చెరువులను ఈ కార్యక్రమం కింద తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఈ కార్యక్రమాలను చేయాలనివుంది. ఒక్కోసారి చాలా బాగా జరుగుతున్నాయి. కొన్ని చోట్ల నేను పర్సనల్‌గా చూశాను. నా పర్సనల్ ఎక్స్పీరియన్స్‌తో చెబుతున్నాను. కొంత మందికి అవన్నీ కనపడవు . ఏమేమో మాట్లాడతారు. వారు పట్టిన పట్టు తప్ప ఇంకోటి వారికి కనపడే పరిస్థితి లేదు. రాష్ట్రం మొత్తంలో గత ఒక్క సంవత్సరంలో రైన్ ఫాల్ చూసినట్లయితే నాలుగు శాతం తక్కువగా పడింది. సామాన్య వర్షపాతం నాలుగు శాతం అంటే చాలా తక్కువగా పడింది. అయితే మామూలుగా 2001 జనవరి చివరి నాటికి గ్రౌండ్ వాటర్ లెవెల్ 10.31 మీటర్స్ వుంటే, అదే 2002 జనవరి నాటికి 9.03 మీటర్స్‌కు వచ్చింది. అంటే గ్రౌండ్ వాటర్ టేబుల్ పెరిగింది. ఇంతకు ముందు ఎంత వున్నది అన్నది మనం అందరం ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. మనం ఒక రైట్ డైరెక్షన్‌లో పోతున్నాం అని తెలియజేస్తున్నా ను. మొన్న నేను ఖమ్మం జిల్లాకు వెళ్లాను. అక్కడ లోయెస్ట్ రైన్ ఫాల్ వుండే మండలం తిరుమలాయపాడు మండలం తిప్పారెడ్డి గూడెం లో నాలుగు చెక్‌డ్యామ్స్ కట్టారు. ఆకేరు రివర్‌కు అడ్డంగా నాలుగు చెక్ డ్యామ్స్ కడితే ఒక్క సంవత్సరంలో, 4,500 ఎకరాలకు నీళ్లు రావడం జరిగింది.

మ. 130

చాలామంది హైదర్‌సాహెబ్‌పేట, హజీమీరాతండా, తిప్పారెడ్డిగూడెం, ఎడ్లిచెరువు, ఖాజాగుడ, గ్రామాలలో ఉండే ప్రజలు ఆనందపడుతూ బ్రహ్మాండంగా ఉపయోగించుకున్నామని వారు చెప్పడం జరిగింది. రాజకీయ పార్టీలు అంటే ఎదో క్రిటిసిజమ్ చేయడమే కాదు మంచిని కూడా ప్రజలలో ప్రోత్సహించవలసిన అవసరం వుంది. ప్రజలలో చైతన్యం తేవడం కోసం మన బాధ్యతలను మనం నిర్వర్తించాలి. ప్రజలను ఒక ఆదర్శంగా తీసుకోవాలి కాని రెచ్చగొట్టే కార్యక్రమాలు పెట్టుకొంటే దానివల్ల రాజకీయ లబ్ది వస్తుందని అనుకొంటున్నారు, రాజకీయ లబ్ది రాదు కదా? ఇప్పటికైనసరే ఇంకా నష్టం ఆ పార్టీకి, ఆ వ్యక్తులకు వుండి తీరుతుందని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. మీరు చూడండి కావాలంటే ప్రజలే మీకు నిర్ణయిస్తారు. ఈ రోజు నరసింహయ్యగారు మాట్లాడారు, చంద్రశేఖరరావుగారు మాట్లాడారు, బిజెపి సభ్యులు మాట్లాడారు, అక్కడ నుంచి డైరక్షన్ లేదు కాని రత్నాకరరావు బాగానే మాట్లాడారు. ఆయన లేచినప్పుడు రెండు నిముషాలు ఆలోచించాడు మాట్లాడాలా వద్దా అని ఆలోచించి చెడుగా మాట్లాడితే చెడ్డపేరు వస్తుందని పెద్దరికంతో కరెక్టుగా మాట్లాడగలిగాడు, కాని ఆయనకు ఉండే ఆలోచన కూడా మీకు లేకుండా పోవడం చాలా బాధాకరం . రాజకీయ నాయకులు ప్రజలను ఏ విధంగా ముందుకు తీసుకొనిపోవాలి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. చిన్న, చిన్న పనులు చేసి అక్కడ మంచి ఫలితాలు తీసుకు వచ్చారు. మహారాష్ట్రలో ఈ రోజు అన్నాహజారె గ్రామంలో వాటర్‌షెడ్ డెవలప్‌మెంటు చేశారు. 5,6 అడుగులో నీళ్లు ఉన్నాయి . 15, 20 సంవత్సరాల నుంచి 400 మిల్లీ మీటర్ల కంటే అక్కడ వర్షపాతం పడడం లేదు. కాని ఆ ప్రాంతాన్ని చూస్తే ఏ మాత్రం ఇబ్బంది లేకుండా వచ్చే వర్షాన్ని మొత్తం భూగర్భ జలాలుగా మారుస్తున్నారు. వాటర్ వాడడం కూడా చాలా సమర్ధ వంతంగా వాడి ఒక పంట, రెండవ పంట రబీ క్రింద మెట్ట పంటవేసి సమర్ధవంతగా నీటి ఎద్దడి లేకుండా చేసుకున్నారు. ఎంత మొరాల్టీ బిల్టిఅప్ చేశారు అంటే ఆయన ఆ ఊర్లో కూర్చొని హంగర్ స్ట్రైక్ చేస్తే మహారాష్ట్ర గవర్నమెంటు తప్పు చేశారు అంటే వాళ్లు రాజినామా చేసే పరిస్థితికి వచ్చారు. అంత మోరల్‌గా ముందుకుపోయి ఆ విధంగా ఆ గ్రామాన్ని తయారు చేశారు. మనం ఆలోచించుకోవలసిన అవసరం వుంది. సింకింగ్ పిట్సు దీనికి పెద్ద టెక్నాలజీ అవసరం లేదు. మెదక్‌లో సింకింగ్ పిట్సు త్రవ్వి బ్రహ్మాండంగా వాటర్ డైవర్టు చేశారు. భూగర్భ జలాలు బ్రహ్మాండంగా పెరిగాయి. చిన్నారెడ్డిగారు పెద్ద ఉపన్యాసాలు ఇస్తారు మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన అబివృద్ధిని గురించి చెప్పలేకపోతున్నారు. ప్రక్కన పోతున్న నీటిని అక్కడ నుంచి నీటిని బావులలోకి,పూడుకుపోయిన బావులలోకి, ఉపయోగంలేని భావులలోకి పైపుతో నీటిని తీసుకొనివచ్చి వదిలిపెట్టారు. అక్కడ నుంచి పూడిక రావడం లేదు, సిల్టు రావడం లేదు. ఆ నీళ్లు అన్నీ కూడా బావులోకి వచ్చాయి,పర్క్యులేషన్ బ్రహ్మాండంగా జరిగింది. పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం ఆ జిల్లాలో సక్సెస్ అయినదని మీకు తెలియచేసుకుంటున్నాను. శ్రీకాకుళం జిల్లాలో చాలా బ్రహ్మాండమైన ఎక్స్‌పరమెంటు చేశారు, చైన్ ఆఫ్ ట్యాంక్సు ద్వారా వాటర్ తీసుకొనివచ్చి , ఒక చెరువు నుంచి ఇంకొక చెరువుకు ఆ విధంగా నీటిని తీసుకొనివచ్చి కనక్షన్ ఇచ్చారు. దాని వల్ల తక్కువ ఖర్చుతో అన్నీ చెరువులు నిండిపోతున్నాయి. నా నియోజకవర్గంలో అయితే 54 చెరువులు చైన్ చేశారు. 21.73 స్క్వేర్ కిలోమీటర్ల క్యాచ్‌మెంటు ఏరియాలో, 31 కిలో మీటర్లు చైన్ ఆఫ్ ట్యాంక్స్ తీసుకొచ్చి కనక్టు చేస్తే ఈ రోజు అన్నీ చెరువులు నిండిపోయాయి. బ్రహ్మాండంగా నీరు ఉండే అవకాశం వచ్చింది. ఆ విధంగా వాళ్లు చేయగలిగారు. మన అందరం ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. ఈ రోజు రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో 45 లోకల్ రివర్సును రివైవ్ చేశారు, శాశ్వతంగా రివర్సు అన్నీ ఎండిపోయాయి, అక్కడ చెక్‌డ్యామ్స్ కట్టారు, బ్రహ్మాండంగా ట్రీట్‌మెంటు ఇచ్చారు. మొన్న సమ్మర్‌లో వాటర్ వచ్చే పరిస్థితి వచ్చింది. ఉదాహరణగా రాజస్థాన్‌లోని బోర్కిహిడ్, బన్సవాడాలో నీరు వస్తే అక్కడికి వెళ్లి పూజలు చేసే పరిస్థితి వచ్చింది. ఇటీవల నల్గొండ జిల్లాలో ఎస్ఎల్‌బిసిలో నీళ్లు వస్తే జనం ఎదురుగా పోయి మా జీవితాలు బాగుపడ్డాయని పూజ చేసే పరిస్థితికి వచ్చారు అంటే నీటి విలువ ఎంత వుందో మనం అర్ధం చేసుకోవలసిన అవసరం వుంది. కొన్ని కొన్ని చెక్‌డ్యామ్స్ చూస్తే వుంటే చెక్ డ్యామ్స్ కట్టడమే కాకుండా వీటికి కొన్ని స్లూయస్ కూడా పెట్టారు. చాలా బ్రహ్మాండంగా అవి అన్నీ చేసుకొనే పరిస్థితికి వచ్చారు. అందుకని మనం చూస్తే ఇప్పటికే 1313 లక్షల క్యూబిక్ మీటర్సు చేశాము. ఇంకా కొన్ని జిల్లాలు సరిగా చేయడం లేదు. అన్నీ జిల్లాలో పిక్అప్ కావలసిన అవసరం వుంది. ఇప్పటికి చేసిన జిల్లాలు , చిత్తూరు జిల్లాలో 305 లక్షల క్యూబిక్ మీటర్సు, 115 లక్షల క్యూబిక్ మీటర్సు మహబూబ్‌నగర్

జిల్లాలో చేశారు. నల్గొండ జిల్లాలో 111.97 లక్షల క్యూబిక్ మీటర్సు చేశారు, మెదక్ జిల్లాలో 85 లక్షల క్యూబిక్ మీటర్సు, కర్నూలు జిల్లాలో72 లక్షల క్యూబిక్ మీటర్సు,ప్రకాశం జిల్లాలో 71 లక్షల క్యూబిక్ మీటర్సు, కరీంనగర్ జిల్లాలో 66 లక్షల క్యూబిక్ మీటర్సు చేశారు మిగతావి వీటి తరువాత ఉన్నాయి ఆ విధంగా ముందుకు పోతున్నాయి. ఇప్పుడు మెంబర్సు చెప్పిన దాని ప్రకారం ఎక్కువ ప్రొక్లైమ్స్ కావాలని అడిగారు. ఏ జిల్లాలో ఎన్ని కావాలన్నా అన్నీ ప్రొక్లైమ్స్ ఇస్తున్నాము. ఈ సంవత్సరం పనికి ఆహారం పథకంలో బియ్యం ఇస్తున్నాము, అందరికి పని కల్పిస్తాము. వాటర్ కన్జర్వేషన్ పెద్దఎత్తున చేయాలి సమయం 2 1/2 నెలలే వుంది. మనం ఇచ్చే డబ్బులు పూడికలు తీయడం కాని, పెద్ద ఎత్తున పనులు చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరం వుంది. ఇప్పటికే ప్రొక్లైన్స్ మొబలైజ్ చేశారు. రాష్ట్రం మొత్తంలో ఇప్పుడు 367 ప్రొక్లైన్స్ పనిచేస్తున్నాయి , ఇంకా దీనిని పెంచుకోవలసిన అవసరం వుంది. మీ నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేసినప్పుడు దీనిని పూర్తిగా సమర్ధించడం కోసం ప్రభుత్వం సిద్దంగా వుంది అని మీ కు తెలియచేసుకుంటున్నాను. 1,2,3 అప్రోచెస్ మీరు తీసుకోవలసిన అవసరం వుంది.చైన్ ఆఫ్ ట్యాంక్స్ ఉన్నాయి, ఒక ట్యాంక్ నుంచి ఇంకోక ట్యాంక్‌కు నీరు రావడానికి అవి అన్నీ మనం చేయగల్గితే శాశ్వతంగా చెరువులు అన్నీటికి నీళ్లు వస్తాయి. నీరు రావడమే కాకుండా పూడిక వచ్చేఅవకాశం వుంది. దీనిని ఎక్కడికక్కడ కంట్రోల్ చేయకపోతే పూడిక తీస్తు న్నాము, మళ్లీ పూడికవస్తావుంది, మొత్తం దెబ్బతినే పరిస్థితి వుంది. రాష్ట్రంలో ఈ సంవత్సరం పంచాయితీరాజ్ చెరువులు,మైనర్ ఇరిగేషన్ చెరువులు ఎన్‌క్రోచ్‌మెంటులు మొత్తం తీసివేయాలని, ఒకసారి మీరు ఆలోచిస్తే రోడ్లు అన్నీ వెడల్పు చేశాము. ఆ రోజు ప్రతిపక్షనాయకుడు జనార్ధనరెడ్డిగారు రోడ్లు వెడల్పు చేయవద్దు, ఎన్‌క్రోచ్‌మెంటు తీయవద్దు అని పెద్ద గొడవ చేశారు. నేను ఒకటే చెప్పాను, ఎవరు చెప్పినా నేను వినను ప్రజల కోసం చేసి తీరాలనుకొన్నాను, చేసి తీరాము, ఈ రోజు రాష్ట్రం మొత్తంలో రోడ్లు వెడల్సు అయ్యాయి, ఆ రోజు ధైర్యంగా ఒక నిర్ణయం తీసుకొన్నానని మీకు తెలియచేసుకుంటున్నాను. మళ్లీ ఒకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మీ, మీ నియోజక వర్గాలలో మీరు ప్రభుత్వానికి సహకరించాలి. రాష్ట్రంలో చెరువులు ఎవరు ఎన్‌క్రోచ్ చేశారో ఎవరైనాసరే నిర్ధాక్షణ్యంగా ఎన్‌క్రోచ్‌మెంటు తీసివేస్తున్నాము . ఆ విధంగా పూర్తిగా ఎన్‌క్రోచ్‌మెంటు తీసివేసి ఎవరైనా పేద వాళ్లు వుంటే బయట ఎక్కడైనా ఇస్తాము కాని చెరువులో మాత్రం ఇవ్వమని మీకు తెలియ చేసుకుంటున్నాను. ఆ విధంగా ఈ కార్యక్రమాన్ని చేయమన్నాను. రాష్ట్రంలో పెద్ద, పెద్ద రివర్సు, చిన్న, చిన్న, స్ట్రీమ్స్ ఉన్నాయి ఈ రోజు చాలా మంది చెప్పారు. గోదావరి జలాలు 800 టిఎంసి నీరు సముద్రంలోకి పోతున్నాయి. గోదావరి జలాలు పోతున్నాయి కాని నీరు లిప్టు చేస్తే తప్పా మళ్లీ మెట్ట ప్రాంతాలలోకి నీరు వచ్చే అవకాశం లేదు. ముత్యం రెడ్డిగారు ఆవేశంగా చెప్పారు., ఆయన చాలా మంచి పనులు చేశారు, నేను పోయి చూశాను, చెక్‌డ్యామ్స్ కట్టిన తరువాత ఆ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అయినది . ప్రజలు అంతా ఆనందంగా ఉన్నారని మీకు తెలియచేసుకుంటున్నాను. అందుకే నేను మిమ్ములను కోరుతున్నాను , వాగులు వంకలు మీద చెక్‌డ్యామ్‌లు కడదాము

మ.1.40

కొంతమంది మాట్లాడుతూ చిన్నచిన్న ట్యాంక్స్ కడితే ఏమవుతుందని, పెద్దపెద్దవి కట్టాలని అన్నారు. కొన్ని ప్రాంతాలు మాత్రమే కాకుండా ఒక పద్దతి ప్రకారం చెక్‌డ్యామ్స్ కడదాము. చెక్‌డ్యామ్స్ రెండు కిలోమీటర్లకు ఒకటిపెట్టి మధ్యలో రాక్‌ఫిల్ డ్యామ్స్ , గేజ్ బీమ్ స్ట్రక్చర్స్ కడదాము. దీనివల్ల ఎప్పటికప్పుడు నీరు నిల్వ ఉంటుంది. ఆ ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయి. రాజస్థాన్, గుజరాత్‌లలో పూర్తిగా ఎండిపోయిన కొన్ని వాగులు, వంకలను రివైవ్ చేశారు. పెరినియల్ రివర్స్ కూడా తయారయ్యాయి. వారు బ్రహ్మాండంగా ముందుకుపోతున్నారు. తిరుపతి విషయం మీరూ చూశారు. గ్రీనరీ పెరిగింది, టెంపరేచర్ తగ్గింది. రామగుండంలో ఒకప్పుడు ఎంతో ఎండ ఉండేది. రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత అక్కడ నమోదయ్యేది. ఎన్.టి.పి.సి. వారు చెట్లు నాటారు, టెంపరేచర్ తగ్గింది. ఒక ఛాలెంజ్‌గా తీసుకుని రాష్ట్రంలోని అన్ని చెరువులను రివైవ్ చేద్దాము, రివర్స్‌ను రివైవ్ చేద్దాం. ఆవిధంగా చేయడం కోసం మీరందరూ ముందుకురావాలి. కొన్నికొన్ని చోట్ల మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ అన్నీ ఎన్యూమరేషన్‌లో ఉన్నాయి. కొన్ని పంచాయితీరాజ్ చెరువులు, మరికొన్ని ప్రైవేటు చెరువులు ఉన్నాయి. ఇవి కూడా రివైవ్ చేసుకోవాలి. దీనికి ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుంటున్నాము. ఆవిధంగా మనం ముందుకుపోతున్నాము. హైదరాబాద్, తెలంగాణా ప్రాంతాల్లోని చెరువులన్నీ సికం ల్యాండ్‌గా

ఉన్నాయి. అక్కడ భయంకరమైన పరిస్థితి ఉన్నది. ఎప్పుడో పర్మిషన్ ఇచ్చారు. ఆ పేరుతో చెరువులలో ఇళ్లు కట్టుకుంటున్నారు, చెరువులను పూడ్చివేస్తున్నారు. వీటిని తీసుకోవాలని అనుకుంటున్నాము, ఫైనలైజ్ చేస్తాము.

చంద్రశేఖరరావుగారు సెన్సెస్ చేయమని చెప్పారు. చెక్‌డ్యామ్స్‌కు, ఆల్ స్ట్రక్చర్స్‌కు కోడ్ నెంబర్ ఒకటి ఇవ్వమని చెప్పాము. బోర్‌వెల్స్‌కు ఏవిధంగానైతే కోడ్ నెంబర్స్ ఉన్నాయో ఆవిధంగా కోడ్ నెంబర్ ఇవ్వమని చెప్పాము. వీటి మెయింటెనెన్స్ కూడా ప్రతి సంవత్సరం చక్కగా చేయాలనుకుంటున్నాము. ఆవిధంగా ముందుకుపోతున్నాము. ఈనాడు స్ట్రక్చర్స్ నిర్మించడమే కాకుండా నిర్మించిన స్ట్రక్చర్స్ మెయింటైన్ చేయాలి. లక్ష రూపాయలు ఖర్చుచేసి ఒక చెక్‌డ్యామ్ కడుతున్నారు. ఒక్కొక్కసారి చిన్న బ్రీచ్ వచ్చి అది పనిచేయకుండా పోతోంది. కేవలం ఒక రూ.5000 పెట్టి రిపెయిర్‌చేస్తే సరిపోతుంది. కాని అది పట్టించుకోవటంలేదు. వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్‌తోపాటు చెక్‌డ్యామ్స్ మరియు మిగిలిన అన్ని స్ట్రక్చర్స్ ఎప్పటికప్పుడు రిపెయిర్ చేపిస్తాము. రవీందర్‌రెడ్డిగారు మాట్లాడుతూక కమాండ్ ఏరియా కవర్ చేయాలని చెప్పారు. ఎక్కడైతే 10 మీటర్లకంటే ఎక్కువ నీరు ఉంటే అక్కడ మెషర్‌మెంట్స్ తీసుకోమన్నాము. మిగిలిన ప్రాంతాల్లో కూడా చేస్తున్నాము. పార్థసారథిగారు మాట్లాడుతూ హౌసెస్, రూఫ్, వాటర్ విషయమై చాలా చక్కగా చట్టం తీసుకురమ్మన్నారు. చట్టం గురించి మాత్రమే మనందరం ఆలోచిస్తాము. ముందు ప్రతిఒక్క ఎమ్.ఎల్.ఎ. ప్రజలలో ఎవేర్‌నెస్ తీసుకురావాలి. ఏదైనా చేస్తే ఎక్కువ పనిష్‌మెంట్ పెట్టినప్పుడు భయపడుతున్నారు. కనుక ముందు ఎవేర్‌నెస్ తీసుకురావాలి. నీటి నిల్వ, వాటర్ కన్జర్వేషన్ విషయంలో నాకు ఎంతో ఇది ఉందంటూ దివాకరరెడ్డిగారు అనంతపురం జిల్లాకు అన్ని ఫెసిలిటీస్ కావాలని ఇక్కడ కొట్లాడతారు. నీరు–మీరు కార్యక్రమం గురించి, అనంతపురం జిల్లా గురించి ఇక్కడ డిస్కషన్ వస్తే మాత్రం ఆయనకు అవసరంలేదు. రేపు మరలా కరువు వస్తే రాయితీలు ఇవ్వమని అడుగుతారు. మంచి కార్యక్రమాన్ని సపోర్ట్ చేయటానికి ముందుకు వచ్చే పరిస్థితిలో లేరు.

ఫామ్ పాండ్స్ మరియు పెర్క్యులేషన్ టాంక్స్ పెట్టాలని అనుకుంటున్నాము. పెద్దయెత్తున్న కార్యక్రమాలు చేపట్టబోతున్నాము. ఒక ఎకరం లో చిన్న చెరువు ఏదైనా ఏర్పాటుచేసుకుంటామని ముందుకువచ్చిన రైతులకు పర్మిషన్ ఇవ్వటమేకాకుండా ఆర్థిక సహాయం కూడా చేస్తున్నాము. ఇది కూడా పెద్దయెత్తున చేస్తాము. పెదరత్తయ్యగారు మాట్లాడుతూ సీ వాటర్‌ను ఫ్రెష్‌వాటర్‌గా మార్చే రీసెర్చ్ జరగాలన్నారు. ఈ విషయంలో రీసెర్చ్‌లు జరుగుతున్నాయి. తక్కువ కాస్ట్‌లో ఆవిధంగా రావాలి. దానిని కూడా మనం ఆలోచించుకోవాలి. వెంకట రమణారెడ్డిగారు చెప్పినట్లు రివర్ బేసిన్ బ్రిడ్జ్ తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఎక్కడెక్కడ వాటర్ వస్తుందో అక్కడ అడ్డు వేసి ఏవిధంగా ఉపయోగించుకోవాలో ఆవిధంగా ఉపయోగించుకోవాలి. అడిషనల్ ఫండ్స్ అడిగారు. ఏయే కాన్‌స్టిట్యుయెన్సీలలో బాగా పనిచేస్తారో అక్కడ అడిషనల్ ఫండ్స్ కావాలన్నారు, చాలా సంతోషం. అడిషనల్ ఫండ్స్ ఇచ్చి రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో ఏవైతే కరువు మండలాలు ఉన్నాయో ఆ కరువు మండలాల్లో పనులు ఎక్కువ చేద్దాం. ఆవిధంగా చేసినప్పటికీ విపరీతంగా నీటిమట్టం పడిపోతుంటే అక్కడ రెగ్యులేట్ చేయవలసిన అవసరం ఉన్నది. వాటర్ కన్జర్వేషన్‌తోపాటు వాటర్ రెగ్యులేషన్, వాటర్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యం. రైతులలో బాధ్యత పెంచాలి. బ్యాంక్‌లో డబ్బులు ఉంటే డబ్బును విపరీతంగా వాడుకుంటే బ్యాంక్ బ్యాలన్స్ అయిపోయి ఒ.డి.కి వచ్చే పరిస్థితి వస్తుంది. భూమిలో నీరు తీసుకోవటానికి 10, 20, 30 మీటర్ల లోతుకు పోతున్నాము. కరెంట్ ఇంకా ఎక్కువ ఇవ్వమంటున్నాము. ఇవ్వకపోతే యాజిటేషన్ చేస్తున్నాము. ఆ ప్రాంతాల్లో నీటి మట్టం పెంచుకోవటం, సమర్థవంతంగా నీరు ఉపయోగించుకోవటం అనే ఆలోచనే లేదు. రైతుల బాధ్యత పెరగాలి. భూమిలో నీరు ఉంటే బ్యాంక్‌లో బ్యాలెన్స్ ఉన్నట్లే. భూమిలో నీరు ఉంటే ఈ సంవత్సరం కాకపోతే రాబోయే సంవత్సరంలోనైనా ఉపయోగించుకోవచ్చు.

లక్ష్మయ్యగారికి, రాజశేఖరరెడ్డిగారికి నేను చెప్పే మాటలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. వారికి ఆశ్చర్యం కలిగే పరిస్థితి వచ్చింది కాబట్టే వారి నియోజకవర్గాలు అట్లా ఉన్నాయి, అభివృద్ధికి నోచుకోలేదు. పులివెందుల శాశ్వత కరువు ప్రాంతం, జనగాం కూడా శాశ్వత కరువు ప్రాంతం. ఈ ప్రాంతాల్లో శాశ్వత కరువు నెలకొన్నదంటే అక్కడ ప్రాతినిధ్యం వహించే మనం కూడా ఆలోచించుకోవాలి. మనం

కాన్స్టిట్యుయెన్సీకి ఎంత సేవ చేశామో, ప్రజలను ఏవిధంగా ఆదుకుంటున్నామో ఆలోచించాలి. నారాయణస్వామిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. అవి వాస్తవం. ఎన్విరాన్మెంట్ మారిపోతోంది. ఎన్విరాన్మెంట్లో ఛేంజెస్ వస్తున్నాయి, వర్షాలు పడటంలేదు. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. ఛేంజెస్ ఒక సైకిల్గా వస్తున్నాయి. ఈ పరిస్థితి మారాలంటే భూగర్భ జలాలు పెరగాలి, చెట్లు పెంచాలి. అప్పుడు వాతావరణం మారుతుంది. ముత్యంరెడ్డిగారు చెప్పినట్లు వేరియస్ ఏరియాస్లో నీటిమట్టం పెంచగలగాలి, చెట్లు పెంచాలి. ఆంధ్రదేశంలో గ్రీనరీ పెరుగుతోంది. గడచిన 5, 6 సంవత్సరాలుగా మనం తీసుకున్న నిర్ణయాలవల్ల ఆంధ్రదేశంలో గ్రీన్ కవరేజ్ పెరుగుతోంది. ఆల్ ఇండియా లెవెల్లో ఎక్కువగా ఫారెస్ట్ పెంచిన ఘనత ఆంధ్రరాష్ట్రానికే దక్కింది. ముత్యంరెడ్డిగారు ఒక మాట చెప్పారు. 40% గవర్నమెంట్ ఇస్తే, 20% పబ్లిక్ కంట్రిబ్యూషన్, 40% రైతులు ఇచ్చే పద్ధతి చేపట్టాలన్నారు. ముందుకు వెళ్లండి, గౌరవసభ్యులు వారివారి నియోజకవర్గాలలో ఏవిధంగా చేస్తారోచేయండి. స్పెసిఫిక్గా ప్రపోజల్ తీసుకువస్తే తప్పకుండా పరిశీలిస్తాము. నరసింహయ్యగారు మాట్లాడుతూ ప్రాజెక్ట్లు అన్నీ కంప్లీట్ చేయాలన్నారు. ఈ ప్రాజెక్ట్లు పూర్తయ్యేవరకు వేరే పనులు చేయవద్దనే ధోరణి వదలిపెట్టాలి. నెగెటివ్ థింకింగ్ వదిలిపెట్టి పాజిటివ్గా ఆలోచిస్తే కొన్ని సమస్యలైనా పరిష్కారమవుతాయి. ఏమైనా కాంగ్రెస్ పార్టీకంటే మీరు మెరుగని అనిపించుకున్నారు. కొంతైనా మీకు రేషనాలిటీ ఉంది. మనం అన్ని ప్రాజెక్ట్లు పూర్తిచేసినా రాష్ట్రం అంతా సస్యశ్యామలం కాదు. మెట్టప్రాంతాల్లో వాటర్ కన్జర్వేషన్ తప్ప వేరే మార్గం లేదు. మెదక్లో నీరు వచ్చే పరిస్థితి లేదు. రంగారెడ్డి జిల్లాలో వాటర్ వచ్చే పరిస్థితి లేదు. చాలా జిల్లాల్లో నీరు రాకుండా ఉండే పరిస్థితులు ఉన్నాయి. అటువంటి చోట్ల వాటర్ కన్జర్వేషన్ చేసుకోవాలి.

శోభానాగిరెడ్డిగారు మట్లాడుతూ ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క ట్యాంక్ కావాలన్నారు. స్మాల్ ఫార్మర్స్కు సహాయం చేయాలన్నారు. ఇది వాస్తవం. ఒక్కొక్క గ్రామానికి కనీసం ఒకటి, రెండు ఇరిగేషన్ ట్యాంక్స్ ఉంటే భూగర్భ జలాలు పెరుగుతాయి. ఇది కూడా ఆలోచించాలి. ఉమాగారు మాట్లాడుతూ గ్రూపులు, కులాలు, ప్రాంతాలు అనే అడ్డంకులను అధిగమించి నీటిని ఏవిధంగా ఉపయోగించుకోవాలో ఆలోచించాలన్నారు. చాలా సంతోషం. సత్యనారాయణగారు మాట్లాడుతూ ఆర్ అండ్ బి బ్రిడ్జస్ను చెక్డ్యాంలుగా కన్వర్ట్ చేయాలన్నారు. కాస్ట్ మొదలగునవి వర్కవుట్ చేసుకుని బ్రిడ్జ్ కట్టేప్పుడు ఒక చెక్డ్యాం పెడితే రెండు పనులు అయినట్లవుతుంది. అది కూడా ఆలోచిస్తాము. రఘునాధరెడ్డిగారు, జైపాల్ యాదవ్గారు, అప్పలనాయుడుగారు సజషన్స్ ఇచ్చారు. రాజశేఖరరెడ్డిగారు మాత్రం మరలా మొదటకే వచ్చారు. ఈ హౌస్లో రాజశేఖరరెడ్డిగారు తప్ప ఈ సబ్జక్ట్పైన నెగెటివ్గా మాట్లాడిన వారెవరూ లేరు.

మ.1.50

ఆవిధంగా దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు రాజశేఖర రెడ్డి గారి మైండ్ ఎంత కండిషనల్ అయిందో, ఎంత కరడు గట్టిపోయిందో. మళ్లీ రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడుతారు. వారికి మనోధైర్యాన్నిచ్చి బ్రతకాలన్న ఆశ కల్పించే ప్రయత్నాలు చేయకుండా వారి ఆత్మహత్యలకు డబ్బు చెల్లించమని చెప్పడం వారిలో మనోధైర్యాన్ని దెబ్బతీసేవిధంగా 24 గంటలు ఇదే విషయాన్ని పదే పదే చెప్పడం ద్వారా ఏం ప్రయోజనం కలుగుతుందో ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను. నిన్న మీపార్టీకి చెందిన కర్నాటక ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు, 'No compensation for suicides of farmers'. అని. కాబట్టి రాజశేఖర రెడ్డి గారూ..... మీ పార్టీ ముఖ్యమంత్రి గారే ఆవిధంగా మాట్లాడారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు డబ్బులు ఇవ్వడం ద్వారా వారిలో మనోధైర్యం తగ్గుతుంది. మీరు వారికి డబ్బులు చెల్లించమని నా మీద ఎంత ఒత్తిడి తెచ్చినా అది వారి మనోధైర్యాన్ని దెబ్బ తీస్తుందే తప్ప వారికి ఎటువంటి ప్రయోజనం ఉండదని అలా డబ్బు చెల్లించినందువల్ల వారిలో ఆత్మవిశ్వాసం, మనోధైర్యం దెబ్బతీసినవారమవుతాము... కాబట్టి వారిలో ఆత్మవిశ్వాసం, మనోధైర్యం దెబ్బతీయడానికి దోహదం చేయనని చెప్పడం జరిగింది. అదేవిధంగా పంజాబ్లో కూడా ఆ ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. ఇక్కడ మీరేమో 24 గంటలూ అదే విషయాన్ని లేవనెత్తుతుంటారు. ఎక్కడికి పోయినా, ఎక్కడ తిరిగినా ఎక్కడ ఏమి మాట్లాడినా బండి తిరిగి అక్కడికే వస్తుంది. ఈ విషయం గురించి ఇదే శాసనసభలో ఎన్ని గంటల సమయం వేస్ట్ చేశారు? మీ కాంగ్రెస్ నాయకులు ఒక్కరికైనా సరే మంచి విషయాల గురించి మాట్లాడాలన్న ఆలోచనే రాకపోతే అది

ఎంతబాధాకరమో....రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. మీరు అనుకుంటున్నారు. మామీద ప్రతి దానికి పోటీ పడాలని, ప్రతి దానిని రాజకీయం చేసి రాజకీయ లబ్ది పొందాలని, మా మీద బురద చల్లాలని, మీరు మా మీద పోటీ పడాలనుకుంటే మాకంటే మంచి పనులు చేస్తే తప్ప మా మీద పోటీ పడలేరు. కాని ఆ ఆలోచనే మీకు లేదు, మీకు రాదు, ఆ ఆలోచన రానందువల్లే మీరు అక్కడే ఉన్నారు, అక్కడే ఉంటారు, ఇంకా తక్కువ సంఖ్యతో అక్కడే ఉంటారు.. అది కూడా మీరు చూస్తారు . ఈ రోజు ప్రపంచమంతా "వరల్డ్ వాటర్ డే" జరుపుకుంటున్న సందర్భలో మనమంతా రాజకీయాలకు అతీతంగా, కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా, ఆలోచనా విధానాలకు అతీతంగా ఒకటవుదాము, కలిసి పని చేద్దాము, ఈ రోజు ప్రపంచంలో నీటి ఎద్దడి రాబోతుంది. దానిని ముందుగానే గుర్తించి కాపాడుకోవలసిన బాధ్యత మనందరి మీదా ఉంది. కాబట్టి ప్రతిఒకరు వారి కర్తవ్యాన్ని గుర్తించి నీటిఎద్దడిని నివారించడానికి తమ వంతు సహకారాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 8.30 A.M. tomorrow, ie., on 23rd March,2002.

(The House then adjourned at 1.53 P.M. to meet again at 8.30 AM on Saturday, the 23rd March, 2002)